నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
ఆదివారం ఫిబ్రవరి 02, 2025 www.navatelangana.com

ఉపాధి సిబ్బంది పెన్‌డౌన్

నవతెలంగాణ - నాంపల్లి



ఉపాధి హామీ సిబ్బంది మూడు నెలలుగా వేతనాలు రాకపోవడంతో రాష్ట్ర ఉపాధి హామీ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ కార్యాచరణలో భాగంగా శనివారం మండల కేంద్రంలో పెన్ డౌన్ నిర్వహించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ గుంటుక వెంకటేశం, టెక్నీకల్ అసిస్టెంట్స్ ఈశ్వరయ్య, భాస్కర్, కంప్యూటర్ ఆపరేటర్స్ ప్రశాంత్, విజయకుమారి పాల్గొన్నారు.

దశరథ మృతి ప్రజా ఉద్యమాలకు తీరని లోటు

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి

నవ తెలంగాణ -క్లాక్ టవర్



దండెంపల్లి దశరథ మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటు అని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి అన్నారు. శనివారం పానగల్లులో ఇటీవల అనారోగ్యంతో మరణించిన పానగల్లు రెండో వార్డు శాఖ ఆ పార్టీ కార్యదర్శి దండెంపల్లి దశరథ స్మారక స్థూపాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ పరడ గ్రామంలో పుట్టి పానగల్లులో పార్టీ శాఖ కార్యదర్శిగా అనేక ప్రజా సమస్యలపై పోరాటాల్లో పాల్గొనేవారిని గుర్తు చేశారు. గీత కార్మికుల హక్కుల కోసం వ్యవసాయ కార్మికుల కోసం జరిగే పోరాటాల్లో నిత్యం పాల్గొనేవారన్నారు. వృత్తిరీత్యా కల్లుగీత పని చేసుకుంటూనే ప్రజా పోరాటాల్లో పనిచేస్తూ పార్టీ పానగల్లు శాఖ కార్యదర్శిగా పనిచేశారన్నారు. పేదవాడికి పట్టెడన్నం దొరికే వ్యవస్థ రావాలని ఈ దోపిడీ వ్యవస్థ అంతరించాలని కోరుకునే వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. వారి కుటుంబం మొత్తం పార్టీలోనే కొనసాగే విధంగా దశరథ కృషి చేశారన్నారు. ఆ పార్టీ పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య అధ్యక్షతన జరిగిన సభలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హాశం, పాలడుగు నాగార్జున, ప్రభావతి, జిల్లా కమిటీ సభ్యులు గంజి మురళీధర్, ఎండి సలీం ,పుచ్చకాయల నర్సిరెడ్డి, కొండా అనురాధ, పట్టణ కమిటీ సభ్యులు తుమ్మల పద్మ ,కుంభం కృష్ణారెడ్డి, దండంపల్లి సరోజ, మైల యాదయ్య,అకిటి లింగమ్మ, రుద్రాక్ష యాదయ్య,శేఖర్, అద్దంకి నరసింహ ఊట్కూరి మధుసూదన్ రెడ్డి ,అవుట రవీందర్ ,గుండాల నరేష్, భూతం అరుణ ,మండల కమిటీ సభ్యులు భీమగాని గణేష్ ,పోలే సత్యనారాయణ ,బొల్లు రవీంద్ర కుమార్ ,లక్ష్మమ్మ సైదులు, దశరథ భార్య అనసూర్య, కూతురు, అల్లుడు రాణి, భాను ప్రసాద్ తమ్ముళ్లు నరసింహ సత్తయ్య సైదులు, అనీలు, తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాలకు వేళాయే..

- నేటి నుంచి9వ తేదీవరకు బ్రహ్మోత్సవాలు
- 4న తెల్లవారుజామున స్వామి వారి కళ్యాణం
- 6న స్వామి వారి అగ్నిగుండాలు

నవతెలంగాణ- నార్కట్‌పల్లి

మండల పరిధిలో ని చెరువుగట్టు గ్రామంలో గల శ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానం వార్షిక బ్రహ్మోత్సవాలు నేటి నుంచి ప్రారంభం కానున్నాయి. రెండవ తేదీన నల్లగొండ పట్టణంలోని టీటీడీ కల్యాణ మండపం నుంచి నగరోత్సవంతో ప్రారంభమవుతాయి.

బ్రహ్మోత్సవాలు ఇలా...

నేడు ఉదయం గం.10.00 లకు వేదమంత్రోచ్చారణ, యాగశాల ప్రదక్షిణ, గణపతి పూజ, మహాన్యాస పూర్వక ఏకాదశి రుద్రాభిషేకం, పుణ్యాహవాచనం, పంచగవ్యప్రాశన , ప్రోక్షణ, ప్రాశన, రుత్విక వరణ, దీక్షాధారణ, అఖండ స్థాపన, త్రిశూల పూజ, నీరాజన మంత్రపుష్పం, తీర్థ ప్రసాద వినియోగం. సాయంత్రం: 4.00 గంటలకు నల్లగొండ, రామగిరి రామాలయం నుండి నగరోత్సవం. ఈ నెల4 సాయంత్రం గం 5.00 లకు మృత్యం గ్రహణ, అంకురార్పణ, ప్రధాన కలశారాధన మధ నాగ్నిచే అగ్ని ప్రతిష్టాపన, ఆవరణ హెూమం, మూల మంత్ర హెూమములు, ధ్వజారోహణ, శాలా బలిహరణ, నీరాజన మంత్రపుష్పము, తీర్థ ప్రసాద వినియోగం రాత్రి శ్రీ స్వామివారి కల్యాణ మహోత్సవం , బుధవారం ఉ.4-00గంలకు నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం ప్రభుత్వం తరపున తలంబ్రాలు బియ్యం, పట్టు వస్త్రాలు సమర్పణ ఈ నెల5 ఉదయం: 10 గంటలకు గవ్యాంత పూజలు, మార్జనలు, పుణ్యావాచనం పంచగవ్యం, మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, అన్నాభిషేకం, మహా నివేదన, నీరాజన మంత్రపుష్పం, తీర్థ ప్రసాద వినియోగములు. సాయంత్రం: 5 గంటల నుండి గవ్యాంత పూజలు బలిహరణ దీక్షా హోమాలు, నీరాజనం మంత్రపుష్పములు. ఈ నెల6 ఉదయం: తెల్లవారుజామున శేష వాహనంపై శ్రీ స్వామివారి సేవా కార్యక్రమం , 10:00 నుండి గవ్యాంత మార్జనులు, సూర్య నమస్కారాలు, దీక్ష హోమాలు, రుద్ర హోమం బలిహరణ, సదస్యం వేద స్వస్తి, సరస్వతీ పూజ, మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, మహా నివేదన, నీరాజన మంత్రపుష్పం, ఆంజనేయ స్వామికి లక్ష తమలపాకుల పూజ, తీర్థ ప్రసాద వినియోగం. స్వామి వారి అగ్నిగుండాలు,



తెల్లవారుజామున పర్వత వాహన సేవ7 ఉదయం: గణపతి పూజ, కుంకుమార్చనలు, శ్రీ ఎల్లమ్మ బోనాలు, త్రిచవిధానేన సౌర పారాయణం, దీక్ష హోమాలు, బలిహరణ, మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు, బిల్వార్చన , నీరాజన మంత్రపుష్పం, తీర్థ ప్రసాద వినియోగం రాత్రిబీ దోపోత్సవం-అశ్వవాహన సేవ , ఈ నెల 8న ఉదయం 6:30 కుమ్భగయాత్రా వినోదం ప్రవచనం డాక్టర్: పి రామలింగేశ్వర శర్మ చే : శ్రీ స్వామివారికి అష్టోత్తర శతకలషములచే అభిషేకం సూర్య నమస్కారాలు, దీక్ష హోమాలు, బలిహరణ జయాది హోమం, మహా పూర్ణాహుతి, ధ్వజారోహణం, త్రిశూల స్నానం, వసంతోత్సవం, మహా నివేదన, నీరాజన మంత్రపుష్పం, సుహాసిని పూజ, క్షేత్రపాలక శ్రీ కాలభైరవ స్వామివారికి విశేష అభిషేకములు. సాయంత్రం త్రిశూల స్నానం, వసంతోత్సవం, అవభృదం, పండిత సన్మానములు, మహదాశివచనములు. రాత్రి 7.00 గంటలకు. పుష్పోత్సవము, ఈ నె9 గ్రామోత్సవం, సాయంత్రం 4 గంటల నుండి శ్రీ అమ్మవారి దేవాలయం, చెరువుగట్టు ,ఎల్లారెడ్డిగూడెం గ్రామాల్లో గజవాహనము సేవపై స్వామివారు అమ్మ వారి ఊరేగింపు.

ముస్తాబైన చెరువుగట్టు

తెలుగు రాష్ట్రాన్ని ఇచ్చే కాకుండా ఇతర రాష్ట్రం నుంచి లక్షలాదిగా తరలివచ్చే భక్తుల కోసం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సారధ్యంలో భక్తులకు సకల సౌకర్యాలు కల్పిస్తూ చెరువుగట్టు దేవస్థాన ప్రాంగణం ముస్తాబైంది. ఇప్పటికే జిల్లా యంత్రాంగం దేవాదాయ శాఖ అధికారులు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి సౌకర్యాలను మెరుగుపరుస్తున్నారు. దేవస్థానం ప్రాంగణంలో ఇప్పటికి రంగులతో, విద్యుత్ దీపాలతో అలంకరించారు. ప్రత్యేక ప్రచార రథాలను ఏర్పాటు చేసి తెలుగు రాష్ట్రాల్లో బ్రహ్మోత్సవాల ప్రచారం నిర్వహించారు. ప్రత్యేకంగా నల్లగొండ నార్కట్ పల్లి పట్టణాలలో కూడలిల వద్ద ప్రత్యేక ఆర్చీ లను పోస్టర్లను ఏర్పాటు చేశారు.

చెరువుగట్టు బ్రహ్మోత్సవాల ఏర్పాట్లలో లోపం ఉండొద్దు

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

రేపటినుండి నుండి ప్రారంభం కానున్న చెరువుగట్టు పార్వతి జడల రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా మరోసారి ఏర్పాట్లలో ఎలాంటి లోపం లేకుండా చూసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. శనివారం ఆమె జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్,సంబంధిత అధికారులతో కలిసి చెరువుగట్టును సందర్శించారు . ఇదివరకే చెరువుగట్టు బ్రహ్మోత్సవాల



ఏర్పాట్లపై ఆయా శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేసిన జిల్లా కలెక్టర్ గతంలో జారీచేసిన ఆదేశాల ప్రకారం విధులు నిర్వహించాలని, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాలన్నారు.. ముఖ్యంగా బ్రహ్మోత్సవాల సందర్భంగా ముఖ్యమైన రోజుల్లో రద్దీని దృష్టిలో ఉంచుకొని భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. క్యూలైన్లు, టికెట్ కౌంటర్లు, తాగునీరు, వేచి ఉండేందుకు టెంట్లు, అన్ని ఏర్పాట్లు మరోసారి సమీక్షించుకొని ఎవరికి ఎలాంటి ఇబ్బంది రాకుండా ఉత్సవాలను నిర్వహించాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్, డిప్యూటీ డిఎంహెచ్ఓ వేణుగోపాల్ రెడ్డి, ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి, నార్కట్ పల్లి తహసిల్దార్ ఎల్ వెంకటేశ్వర్లు ఆర్ ఐ తరుణ్ ఎస్సై క్రాంతి,తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపునకు సిద్ధం చేయండి

- కలెక్టర్ ఇలా త్రిపాఠి

నవ తెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి



ఆర్జాలబావి వద్ద ఉన్న వేర్ హౌసింగ్ గోదాంలో వరంగల్- ఖమ్మం- నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపు చేపట్టేందుకు ప్రతిపాదనలు పంపించేందుకు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. కలెక్టర్ జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, వ్యవసాయ అధికారి శ్రవణ్ తదితరులతో కలిసి శనివారం ప్రభుత్వాస్పత్రిలోని సమావేశ మందిరంలో గ్రామపంచాయతీ ఎన్నికల బ్యాలెట్ పేపర్‌ను పరిశీలించారు. అనంతరం ఆమె ఎస్పీ శరత్ చంద్ర పవార్ ,సర్వే ల్యాండ్ రికార్డ్స్, ఇతర సంబంధించిన అధికారులతో కలిసి అర్జల భావి వద్ద ఉన్న వేర్ హౌసింగ్ గోదాంను పరిశీలించారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ఈనెల 28 న జరగనుండగా, మార్చి 3న ఓట్ల లెక్కింపు జరగనుంది. ఇందులో భాగంగా ఆర్జాల బావి వద్ద ఉన్న వేర్ హెూసింగ్ గోదాంను ప్రతిపాదించేందుకు ఆమె పరిశీలించి ప్రతిపాదనలు సమర్పించాలని చెప్పారు. ఈ సందర్భంగా గోదాంలో ఓట్ల లెక్కింపుకు అవసరమైన ఏర్పాట్లు, అందుబాటులో ఉన్న స్థలం, తదితరాలన్నింటిని జిల్లా ఎస్పీ అధికారులతో భేరీజు వేసుకున్న అనంతరం ఆమె ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఏ డి శ్రీనివాస్, ఆర్డిఓ వై అశోక్ రెడ్డి, నల్గొండ తహసిల్దార్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

లిటిల్ ఫ్లవర్ లో ముగిసిన క్రీడా సంబరాలు

నవతెలంగాణ-మిర్యాలగూడ



పట్టణంలోని హౌజింగ్ బోర్డు లోని లిటిల్ ఫ్లవర్ స్కూల్ లో గత మూడు రోజుల నుండి క్రీడా సంబరాలు శనివారం ముగిశాయి. ఈ క్రీడలలో నర్సరీ నుండి పదవ తరగతి చదువుతున్న బాల బాలికలు పాల్గొని తమ ప్రతిభను చాటారు. స్కూల్ ఆవరణలో జరిగిన ముగింపు అభినందన సభలో మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ ఎల్. , షీ టీం ఇన్స్పెక్టర్ కె. నరేష్ మాట్లాడుతూ క్రీడల వల్ల పిల్లల్లో ఆత్మ విశ్వాసాన్ని నింపడమే కాకుండా, మానసికంగా ఉత్సాహవంతులు అవుతారని, శారీరకంగా దృఢంగా తయారవుతారనీ చెప్పారు. అనంతరం బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కెకె. జయరాజన్ పాఠశాల డైరెక్టర్ జిన్సి జయరాజన్ , హెడ్ మాస్టర్ సుజయ్ కుమార్, టిఎంల్ ఐఐటి ఇన్చార్జి వై.ప్రసాద్, ప్రైమరీ ఇన్చార్జి రాధిక, పిఈటిలు శివ శంకర్, నీలం రమేష్ పాల్గొన్నారు.

ఎన్నికల ప్రవర్తన మియమావళి పకడ్బందీగా అమలు చేయాలి

- సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ మాలెంపాటి



నవతెలంగాణ-మిర్యాలగూడ

వరంగల్ ఖమ్మం నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్ కమిషన్ ప్రకటించినందున ఎన్నికల ప్రవర్తన మియమావళి పకడ్బందీగా అమలు చేయాలని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ మాలెంపాటి అన్నారు. శనివారం సబ్ కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన ఎంసిసి ఎఫ్ఎస్‌టి, ఎస్‌విటి టీం అధికారులతో నిర్వహించిన సమావేశంలో సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ఆదేశానుసారం సబ్ కలెక్టర్ మిర్యాలగూడ డివిజన్ పరిధిలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ పటిష్టంగా అమలు చేయాలన్నారు. ఎన్నికల విధుల పట్ల అలసత్వంగా జాగ్రత్తగా ఉండరాదన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు, ప్రత్యేక వీడియో టీములు నిత్యం పర్యవేక్షణ జరపాలని కోరారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ఎం డి యూసుఫ్ తహసిల్దార్లు హరిబాబు, జవహర్ లాల్, ఎంపీడీవో శేషగిరి శర్మ,, తదితర అధికారులు పాల్గొన్నారు.

ఎన్నికల వరకు డివిజన్ స్థాయి ప్రజావాణి రద్దు

వరంగల్-ఖమ్మం-నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్ ను ఎన్నికల కమిషన్ ప్రకటించినందున, మిర్యాలగూడ సబ్-కలెక్టర్ కార్యాలయం లో ప్రతి సోమవారం నిర్వహిస్తున్న డివిజన్ స్థాయి ప్రజావాణి కార్యక్రమాన్ని ఎమ్మెల్సీ ఎన్నికలు పూర్తయ్యే వరకు రద్దు చేయడం జరిగిందని సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ పేర్కొన్నారు. మిర్యాలగూడ డివిజన్ పరిధిలోని ఫిర్యాదుదారులు గమనించగలన్నారు.

స్టడీ హాల్ ను సద్వినియోగం చేసుకోండి


నవ తెలంగాణ- నకిరేకల్



నకిరేకల్ కు చెందిన లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్, వాసవి సేవ సమితి ఆధ్వర్యంలో ఉద్యోగాలను సిద్ధమయ్యే వారిని దృష్టిలో ఉంచుకొని ఉచిత స్టడీ హాల్ ఏర్పాటు చేసి నేటితో 2సం.లు పూర్తి చేసుకుందని నిర్వాహకులు బ్రహ్మదేవర నరేష్, కందగట్ల సందీప్ తెలిపారు. శనివారం వారు విలేకరులతో మాట్లాడుతూ నేటికీ స్టడీ హాల్ ద్వారా 30 కి పైగా ఉద్యోగాలు సాధించారన్నారు..ముస్ముందు ఇతర మండలాల్లో కూడా ఉచిత స్టడీ హాల్ ఏర్పాటు దిశగా ప్రయత్నాలు చేస్తున్నామని నిర్వాహకులు తెలిపారు.

పదోన్నతిపై కృష్ణమాచారి బదిలీ

నవ తెలంగాణ -నకిరేకల్



నకిరేకల్ లో ఏఎస్సైగా పనిచేస్తూ ఎస్సైగా పదోన్నతి పొంది జిల్లా ఎస్పీ కార్యాలయానికి బదిలీపై వెళ్తున్న గడగోజు కృష్ణమాచారిని సీఐ రాజశేఖర్ అభినందించారు. వీడ్కోలు సన్మాన కార్యక్రమంలో ఎస్సైలు లచ్చిరెడ్డి, సురేశ్, సిబ్బంది పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్ అందజేత

నవతెలంగాణ- చిట్యాల



మండలంలోని వట్టిమర్తి జిల్లా పరిషత్ హై స్కూల్లో శనివారం వట్టిమర్తి మాజీ సర్పంచ్ రాచమల్ల రామచంద్రం స్మారకార్థం విద్యార్థులకు ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో పెన్నులు ప్యాడ్లు అట్లాస్‌లను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లం మహేష్, ఎస్ఎఫ్ఐ నాయకులు జిట్ట సురేష్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర బడ్జెట్లో విద్యారంగానికి మొండిచెయ్యి

- నల్లగొండ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్

నవతెలంగాణ-క్లాక్‌టవర్



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో విద్యారంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసి విద్యారంగానికి మొండిచేయి చూపిందని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్ అన్నారు. ఆ సంఘం డివిజన్ కమిటీ సమావేశం డివిజన్ ఉపాధ్యక్షుడు కిరణ్ అధ్యక్షతన దొడ్డి కొమురయ్య భవనంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన జిల్లా అధ్యక్షులు ఆకారపు నరేష్ కలిసి మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం మూడోసారి అధికరణ లోకి వచ్చిన తర్వాత విద్యారంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేయడం కోసం కంకణం కట్టుకుందన్నారు. నరేంద్ర మోడి ప్రభుత్వానికి నూతన జాతీయ విద్యా విధానం పై ఉన్న శ్రద్ధ విద్యారంగానికి అధిక బడ్జెట్ కేటాయించాలని లేదా అని ప్రశ్నించారు.బీజేపీ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో విద్యారంగానికి ఏమాత్రం సరిపోవని అన్నారు. తక్షణమే పున పరిశీలించి విద్యారంగానికి కొఠారి కమిషన్ చెప్పిన విధంగా కేంద్ర బడ్జెట్లో 10 శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో భారత విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ఆందోళనలకు పూనుకుంటామని హెచ్చరిం చారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర గర్ల్స్ కో కన్వీనర్ కుంచం కావ్య స్పందన,సిరి, పావని, నల్లగొండ డివిజన్ నాయకులు సాయి , నవదీప్,బన్ని రెహమాన్, రేహనుష్, తదితరులు పాల్గొన్నారు.

ఎంపీటీసీ స్థానాల విభజన పూర్తి

- ఎంపీడీఓ రాంరెడ్డి

నవతెలంగాణ -చండూరు



ఎంపీటీసీ స్థానాల విభజన పూర్తి చేసినట్టు ఎంపీడీఓ రాంరెడ్డి తెలిపారు. శనివారం వివిధ పార్టీల నాయకులతో అఖిక పక్ష మీటింగ్ ఏర్పాటు చేశారు. చండూరు మండలంలో 2011జనాభా లెక్కల ప్రకారం 11ఎంపీటీసీ స్థానాలు ఉండగా, మండలం నుండి గట్టుప్పల్ ను విభజించి నూతనంగా ఏర్పాటు చేయడంతో గట్టుప్పల మండలానికి గట్టుప్పల్లో-02,తెరట్పల్లి,కమ్మగూడెం, శేరిగూడెం కలుపుకొని 01 మొత్తం 3 ఎంపీటీసీ స్థానాలు గట్టుప్పల్ మండలానికి విభజన సందర్భంగా కేటాయించగా,ప్రస్తుతం చండూరు మండలంలో 1. బంగారిగడ్డ ,2,బోడంగిపర్తి3. దోనిపాముల,4. గుండ్రపల్లి 5. కస్తాల 6.కొండాపురం 7. పుల్లెంల 8.ఉడతలపల్లి ఉన్నాయి. వీటిపై నిర్వహించిన సమావేశంలో నాయకులు పలు సూచనలు చేశారు. వారి నుండి పుల్లెంల ఎంపీటీసీ స్థానంలో ఉన్న ఇడికూడ, బోడంగిపర్తిలో ఉన్న తాస్కానిగూడెం, బంగారిగడ్డలో ఉన్న గొల్లగూడెం గ్రామాలను కలిపి నూతనంగా ఎంపీటీసీ స్థానం ఏర్పాటు చేయవల్సిందిగా కోరారని వాటిని ఉన్నతాధికారులకు నివేదించిన అనంతరం తదుపరి చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో రాంరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

ముందుచూపు లేకుండా...
రోడ్డు పక్కనే కరెంటు స్తంభాలు

నవతెలంగాణ - నాంపల్లి





ప్రభుత్వం మంజూరు చేసిన పనులు అధికారులు ముందుచూపుతో ఆలోచించి చేస్తే భవిష్యత్ తరాలకు ఉపయోగకరంగాను, ప్రజాధనం దుర్వినియోగం కాకుండా, పర్యావరణానికి ఎలాంటి నష్టం కలుగకుండా ఉంటుంది. కానీ నాంపల్లి మండలంలో ఎలక్ట్రిసిటీ, ఆర్అండ్‌బి అధికారుల పనితీరు చూస్తూ ఉంటే ఇప్పుడు పని చేసుకుంటూ పోదాం భవిష్యత్తు గురించి మనకెందుకులే అన్నట్లుగా కనపడుతుంది. నాంపల్లి మండల కేంద్రం నుండి చండూరు వెళ్లే రహదారిలో రాందాస్ తండ - నరసింహుల గూడెం గ్రామాల మధ్యన ఈదుల ఒంపు దగ్గర ప్రభుత్వం నూతనంగా మంజూరు చూసిన 33/11 కెవి ఎలక్ట్రిసిటీ సబ్ స్టేషన్ నిర్మిస్తున్నారు. అయితే ప్రస్తుతం నాంపల్లి మండల కేంద్రం నుండి చండూరు మండలం ఇడికూడా గ్రామం వరకు డబుల్ రోడ్డు నిర్మాణ పనులు కూడా కొనసాగుతున్నాయి. ఇదే సమయంలో నూతనంగా నిర్మిస్తున్న సబ్ స్టేషన్ కు నాంపల్లి నుండి 33 కెవి మెయిన్ లైన్ తీసుకువెళ్లే ఉద్దేశంతో ప్రధాన రహదారి పక్కనే కనీసం రెండు మీటర్ల దూరం కూడా వదలకుండా కరెంటు స్తంభాలు నాటుతున్నారు. ఇలా కరెంటు స్తంభాలు నాటడం వలన భవిష్యత్తులో ఆర్ అండ్ బి అధికారులు రోడ్డు పక్కన నాటే మొక్కలు పెరిగిన తర్వాత ఎలక్ట్రిసిటీ అధికారులు చెట్లను తప్పనిసరి పరిస్థితులలో నరికి వేయవలసి వస్తుంది. ఇప్పటికే పలు రహదారుల వెంట అవగాహన లేకుండా నాటిన కరెంటు స్తంభాల క్రింద ఏపుగా పెరిగిన పెద్ద పెద్ద చెట్లను కూడా ఎలక్ట్రిసిటీ సిబ్బంది నరికి వేయడం చూస్తున్నాం. అంతేకాకుండా భవిష్యత్తులో రోడ్డు విస్తరణ పనులు జరిగినా మళ్లీ కరెంటు స్తంభాలు తొలగించవలసి వస్తుంది దాని వల్ల ప్రజాధనం వృథా అయ్యే అవకాశాలు ఉన్నాయి. రోడ్డుకు దూరంగా కరెంటు స్తంభాలు నాటే అవకాశం ఉన్న అదేమీ పట్టించుకోకుండా ఎలక్ట్రిసిటీ కాంట్రాక్టర్ తక్కువ ఖర్చుతో తక్కువ సమయంలో ఎక్కువ లాభాలు పొందే ఉద్దేశంతో పనులు చేస్తూ రోడ్డు పక్కనే కరెంటు స్తంభాలను నాటి పెరిగిన చెట్లను నరికివేసే పరిస్థితులను తీసుకువస్తు న్నారని, కాంట్రాక్టర్ లాభాపేక్షతో నిర్లక్ష్యంగా చేస్తున్న పనుల వలన ప్రజాధనం వృధా కావడంతో పాటు, చెట్లు నరికి వేయడం వలన పర్యావరణాన్ని కూడా నష్టపరిచిన వారవుతున్నారని, ముందుచూపు లేకుండా కాంట్రాక్టర్ పనులు చేపడుతూ ఉంటే ఎలక్ట్రిసిటీ అధికారులు ఎందుకు ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారని, ఆర్ అండ్ బి అధికారులు సహితం ఎందుకు పట్టించుకోవడంలేదని, అధికారులకు కనీస అవగాహన ఉండదా అని ప్రజలు ప్రశ్నిస్తూ... వెంటనే నాటిన కరెంటు స్తంభాలను తొలగించి రోడ్డుకు దూరంగా నాటే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

తొలగించి దూరంగా నాటే విధంగా చర్యలు తీసుకుంటాం

బాల్ రెడ్డి, ఎలక్ట్రిసిటీ ఏఈ కన్స్ట్రక్షన్స్

నాటిన కరెంటు స్తంభాలను పరిశీలించి రోడ్డుకు దగ్గరగా ఉన్నట్లయితే వాటిని తొలగించి దూరంగా నాటే విధంగా చర్యలు తీసుకుంటాం

రోడ్డుకు దూరంగా నాటాలని గతంలో చెప్పాము:

శ్రీనివాస్ రెడ్డి, ఆర్ అండ్‌బి ఏ ఈ

రోడ్డు మధ్యభాగం నుండి 33 ఫీట్ల అవతల కరెంటు స్తంభాలు నాటాలని ఇదివరకే కాంట్రాక్టర్‌కు చెప్పాం. మేము చెప్పిన కొలతలకు విరుద్ధంగా ఏమైనా రోడ్డుకు దగ్గరగా స్తంభాలు నాటి ఉంటే తొలగించేలా చర్యలు తీసుకుంటాం.

ఎత్తి పోసేదెలా..

- ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతుకు నోచని ఎల్ -16
- సాగునీరు అందక రైతుల ఇక్కట్లు
- పట్టించుకోని అధికారులు, పాలకులు

నవ తెలంగాణ- వేములపల్లి

వాగ్దానాలు చేసి దశాబ్దాలు దాటినా ఎత్తిపోతల పథకాల సమస్యలు తీరడం లేదు. పాలకులు మారినా పాలన మారడం లేదు. ప్రభుత్వాల నిర్లక్ష్యంతో ఎత్తిపోతల సమస్యలు నిరంతరం రైతులను వేధిస్తూనే ఉన్నాయి. సొంత జిల్లాలో సంబంధిత శాఖ మంత్రి ఉన్నప్పటికీ ఇరిగేషన్ సమస్యలు పరిష్కరించడంలో విఫలమవుతున్నారు. మండలంలోని ఎల్-16 ఎత్తిపోతల పథకం గత ఐదు నెలలుగా నడకపోవడంతో నీరందే పరిస్థితి లేదు. ఎల్-16 ఎత్తిపోతల పథకం ద్వారా మండలంలోని తిమ్మారెడ్డి గూడెం, మొల్కపట్నం, వచ్చారుగడ్డ, శెట్టిపాలెం, గ్రామాల పరిధిలో సుమారు 1100 ఎకరాల కు పైగా సాగునీరు అందిస్తుంది. ఐదు నెలల క్రితం ఎత్తిపోతల పథకానికి విద్యుత్ సరఫరా చేసే ట్రాన్స్ఫార్మర్ కాలిపోవడంతో లిప్టు వృథాగా పడి ఉంది. సాగర్ కాలువ నిండా సమృద్ధిగా నీరు ప్రవహిస్తున్నప్పటికీ నీరందని పరిస్థితి నెలకొంది. ఎత్తిపోతల పథకం నడవకపోవడం వల్ల తిమ్మారెడ్డి గూడెం చెరువు ఎండిపోయిందని, భూగర్భ జలమట్టం తగ్గి బోర్ల ద్వారా నీరు పంటలకు అందే పరిస్థితి లేదని రైతులు వాపోతున్నారు. అధికారుల పాలకుల దృష్టికి తెచ్చినప్పటికీ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, స్థానిక రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే అధికారులు పాలకులు దృష్టి సారించి ట్రాన్స్ఫార్మర్ మరమ్మత్తులు చేసి ఎత్తిపోతల పథకం ద్వారా నిరందించేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.





ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మత్తు చేసి సాగునీరందించాలి

పుట్టల శ్రీను, తిమ్మారెడ్డి గూడెం

లిఫ్ట్ ట్రాన్స్ఫార్మర్ చెడిపోవడంతో ఐదు నెలలుగా పనిచేయడం లేదు. లిఫ్ట్ నడవకపోవడం వల్ల చెరువు ఎండిపోయి బోర్లు పోయడం లేదు. లిఫ్ట్ నడవకపోతే పంటలు ఎండిపోయే ప్రమాదం పొంచి ఉంది. అధికారులు ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటుచేసి ఎత్తిపోతల పథకం ద్వారా నీరు అందించాలి.

టెండర్ అయిపోగానే మరమ్మతులు చేపడతాం:

పాండు నాయక్, ఏఈ, ఇరిగేషన్

విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోవడంతో లిఫ్ట్ నడవడం లేదు. టెండర్లు పిలిచాము. త్వరలో కొత్త ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుచేసి లిఫ్టును పునరుద్ధరిస్తాం.

నవతెలంగాణ
నవ్య తెలుగు దినపత్రిక
సూర్యాపేట
ఆదివారం | ఫిబ్రవరి 02, 2025 | www.navatelangana.com

విద్యార్థులు అన్ని రంగాల్లోనూ ముందుండాలి



నవతెలంగాణ-చిలుకూరు

విద్యార్థులు అన్ని రంగాలలో ముందుండాలని మిట్స్ కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ ప్రీతి రెడ్డి వైస్ చైర్మెన్ గౌతమ్ రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని మీట్స్ కాలేజీలో జరిగిన మెగా ప్లేస్మెంట్ డ్రైవ్ వివిధ రకాల కంపెనీలలో ఉద్యోగాలకు అర్హత సాధించిన సందర్భంగా వారిని అభినందించిన అనంతరం వారు మాట్లాడారు. 7 మల్టీ నేషనల్ కంపెనీల హెచ్ఆర్ టీం సభ్యులు ఇంటర్వ్యూల ద్వారా విద్యార్థులను ఎంపిక చేసినారు. ఈ ఇంటర్వ్యూలకు తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుండి వివిధ ఇంజనీరింగ్ కాలేజీల నుండి సుమారుగా 800 మంది విద్యార్థులు పాల్గొనగా 7 కంపెనీలకు 327 మంది విద్యార్థులను ఎంపిక చేయడం అర్వించదగ్గ విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ రకాల కంపెనీ హెచ్ఆర్ డిపార్ట్మెంట్ వారు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చిర్ర కేశవరెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ ఎస్ నర్సిరెడ్డి, లైబ్రరీ ఇన్చార్జి రామారావు పాల్గొన్నారు.

కుల దురహంకారంతో హత్య దుర్మార్గం

నవతెలంగాణ-సూర్యాపేట



వడ్లకొండ కృష్ణని కుల దురహంకారంతో హత్య చేయడం దుర్మార్గమని, హత్యకు పాల్పడిన హంతకులను కఠినంగా శిక్షించాలని జాతీయ మానవ హక్కుల సంఘం కమిటీ సభ్యులుడా.దుర్గం ప్రభాకర్, డా ముల్లంగి జాకబ్ రాజు ప్రభుత్వాన్ని కోరారు. శనివారం స్థానిక నివాసంలో కృష్ణ భార్య భార్గవిని పరామర్శించారు. అనంతరం వారు మాట్లాడుతూ నేటి సమాజంలో మానవత్వపు విలువలు దిగజారిపోయి విపరీత ధోరణులు అలంకరించుకోవడం వలన ఇలాంటి దురాగతాలు సంభవిస్తున్నాయన్నారు. చార్లెట్ హెూం ఆనాథాఆశ్రమం వ్యవస్థాపకులు అధ్యక్షులు బ్రదర్ జాటోత్ డేవిడ్ రాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలన్నారు. భార్గవి కి రక్షణ కల్పించి ఆదుకోవాలని కోరారు.ఈ కార్యక్రమం లో పంది మార్క్, ఏర్పుల క్రిస్టోఫర్, దారావత్ నాగు నాయక్, మయ్యా నరేష్, మయ్యా శ్వేత, పెరమళ్ళ లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

నేడు పెద్దగట్టు లింగన్న దిష్టి పూజ

- మహబూబాబాద్ జిల్లా చీకటాయపాలెం నుంచి కేసారం చేరిన దేరవపెట్టె
- ఆదివారం అర్ధరాత్రి దిష్టి పోయడంతో జాతర పనులు ప్రారంభం
- 150 మందితో పోలీసుల ప్రతిష్ట బందోబస్తు
- అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిన దేవదాయ శాఖ, ఆలయ కమిటీ



నవతెలంగాణ-చివ్వెంల

తెలంగాణ రాష్ట్రంలోనే రెండో అతిపెద్ద జాతరగా పేరుగాంచిన సూర్యాపేట పట్టణ పరిధిలోని దురాజ్ పల్లి పెద్దగట్టు లింగమంతుల స్వామి జాతరకు నేడు (ఆదివారం) అంకురార్పణ జరగనుంది. ఈనెల 16 నుంచి 20 వరకు 5 రోజుల పాటు అత్యంత వైభవంగా జాతరకు 15 రోజుల ముందు మాఘమాసం అమావాస్య అర్ధరాత్రి పెద్దగట్టు వద్ద దిష్టి పోయడం ఆనవాయితీ. దీంతో జాతర పనులు ప్రారంభమైనట్లు భావించి ఏర్పాట్లు చేస్తారు.

దిష్టిపూజ కార్యక్రమం ఇలా..

పురాణాల ప్రకారం సూర్యాపేట మండలంలోని కేసారం గ్రామానికి చెందిన మెంతబోయిన వంశస్తులు, యాదవ కులానికి చెందిన వారు, చివ్వెంల మండలంలోని తిరుమలగిరి, గుంపుల, చివ్వెంల, వట్టి ఖమ్మం పహాడ్ గ్రామాలకు చెందిన మున్నా వంశస్తులు, సూర్యాపేట మండలంలోని కేసారం గ్రామ కాపు కులస్తులు, యాదవ కులస్తులు కలిసి ఆశ్రీత కులస్తులైన మహబూబాబాద్ జిల్లాలోని చీకటాయపాలెం, వెంపటి, మిర్యాల గ్రామాలకు చెందిన బైకాని గొల్లలైన తండు, మట్ట వంశస్తులైన వారు అందరు కలిసి అత్యంత ఘనంగా దిష్టిపూజ నిర్వహిస్తారు.

చీకటాయపాలెం నుంచి కేసారం దేవరపెట్టె తరలింపు..

దిష్టి పూజకు ముందురోజు శనివారం సగనపు గొల్లలు, బైకాని వాళ్లతో కలిసి మహబూబాబాద్ జిల్లాలోని తొర్రూర్ మండలంలోని చీకటాయపాలెం గ్రామంలోని ఉన్న అందనపు సౌడమ్మ దేవరపెట్టెను భేరిల చప్పుడుతో వాయిద్యాలతో సూర్యాపేట మండలంలోని కేసారం గ్రామానికి మెంతబోయిన వంశస్తుల ఇండ్లలో దేవరపెట్టెను ఉంచుతారు. పసుపు కుంకుమలతో దేవరపెట్టెను అలంకరణ చేసి దీపారాధన చేసి కొబ్బరికాయలు కొట్టి పూజలు చేస్తారు. బంతిపూలతో అలంకరిస్తారు. మెంతబోయిన వంశస్తులు మూతికి రుమాలు చుట్టుకొని చౌడమ్మ తల్లి గర్భ గుడిని, అందులో ఉన్న విగ్రహాలను నిండు బిందె నీళ్లతో శుభ్రంగా కడుగుతారు. ఆ తర్వాత దీపారాధన చేస్తారు. రెండు సంవత్సరాలకోసారి కాకుండా వంతుల వారీగా నిత్యం గుడిని శుభ్రం చేసి పూజలు చేస్తారు. మున్న వంశస్తులు లింగమంతుల స్వామికి పూజారులుగా, మెంతబోయిన వారు చౌడమ్మ తల్లికి పూజారులుగా వ్యవహరిస్తారు. ఈ వంశస్తులు బ్రాహ్మణుల మాదిరి ఎలాంటి మంత్రాలు చదవరు. కేవలం పసుపు కుంకుమతో బొట్టు పెట్టి ఆశీస్సులు తీసుకుంటారు. భక్తులను కట్నాలు ఇవ్వాలని డిమాండ్ చేయరు. భక్తులతో సోదర భావంగా మెలుగుతారు.

దిష్టిపూజ కార్యక్రమాలు..

కేసారం గ్రామంలో ఆదివారం సాయంత్రం మున్నా, మెంతబోయిన, గొర్ల, బైకాని వంశస్తులు దేవరపెట్టెలోని దేవతామూర్తులైన లింగమంతుల స్వామి, యలమంచమ్మ, గంగమ్మ, ఆకుమంచమ్మ, చౌడమ్మ విగ్రహాలను తెల్లటి వస్త్రంతో తుడుస్తారు. పసుపు కుంకుమలతో బొట్టు పెట్టి, బంతి పులతో అలంకరణ చేస్తారు. కుల పెద్దలు ఆచారం ప్రకారం పూజలు చేసి కొబ్బరికాయలు కొట్టి పరమాన్నం వండి నైవేద్యంగా పెట్టి దేవరపెట్టెను ఓ లింగా.. ఓ లింగా అంటూ కదిలిస్తారు.

కేసారంలో ప్రత్యేక పూజలు..

కేసారం గ్రామంలోని మెంతబోయిన వారి ఇంటినుండి అందనపు చౌడమ్మ దేవరపెట్టెను భేరీల చప్పుడుతో ఊరేగింపుగా దురాజ్ పల్లిలోని పాల సెర్లయ్య గుట్టపై వెలసిన లింగమంతుల స్వామి అర్ధరాత్రి చేరుకుంటుంది. మెంతబోయిన, మున్నా, గొర్ల వంశానికి చెందిన వారు పాలు, పెరుగు, బియ్యం, నెయ్యి పసుపు కుంకుమ కొబ్బరికాయలు నిమ్మకాయలు గుగ్గిలం మైశాచి, పిల్ల తల్లి గొర్రెను పట్టుకొని చౌడమ్మ దేవరపెట్టతో ఊరేగింపుగా ఓ లింగా.. ఓ లింగా అంటూ బయలుదేరుతారు. ఊరేగింపులో బైకాను వాళ్ల బేరీలు వాయిదాలతో చప్పుడు చేస్తూ ముందు వరుసలో ఉంటూ పాటలు పాడుతూ ఊరేగింపు చేస్తారు. ఎర్రటి గజ్జల లాగులు ధరించి వందలాదిమంది యాదవ సోదరులు దేవరపెట్టే వెంబడి నడుస్తుంటారు. కేసారం గ్రామంలోని ఇంటింటికి దేవరపెట్టని మంగళహారతులతో కొబ్బరికాయలు కొట్టి దీవించమని పూజలు చేస్తారు.

దేవరపెట్టెకు ఎదుర్కోలు పూజలు..

దేవరపెట్టె పెద్దగట్టు లింగమతుల స్వామి వద్దకు చేరుకోగానే వేల మంది భక్తులు దేవరపెట్టకు ఎదురుగా వచ్చి ఓ లింగా ఓ లింగా అంటూ కేసారం గ్రామస్తులతో కలిసి దేవరపెట్టెను భుజాలపై మోసుకుంటూ పశ్చిమాన ఉన్న మర్రిచెట్టు దగ్గర ఉన్న మెట్ల పైనుండి గుట్ట పైకి తీసుకెళ్తారు. గుట్టపైకి వెళ్లాక మూడుసార్లు ప్రదక్షణలు చేసి లింగమంతుల స్వామి చౌడమ్మ తల్లి ఎదురుగా ఉన్న మండపంలో దేవర పెట్టెను పెడతారు.

దేవరపెట్టెకు పెద్దగట్టుపై పూజలు..

ఆలయ ఆచారాల ప్రకారం మెంతబోయిన మున్నా గోర్ల వంశస్తులు దిష్టి పూజకు అవసరమైన పిల్ల తల్లి గొర్రె పాలు, బియ్యం, పెరుగు, నెయ్యి, కుడకలు, కొబ్బరికాయలు, నిమ్మకాయలు, జీడిగింజలు, పసుపు కుంకుమ, గుగ్గిలం, మశాచి, పోకలు, దారం, ఒత్తులు, రుణాలు, రవికే, చీరతో మొదలైన పూజా సామాగ్రి సమకూర్చుకుంటారు. ముందుగా గంగమ్మ తల్లి ప్రార్ధన చేస్తారు. దిష్టి పూజకు అవసరమైన మెంతబోయిన, మున్నా వంశస్థులు కుమ్మరి వాళ్ల వద్ద నుండి తెచ్చిన రెండు బోనం కుండలో తమ ఇండ్ల నుండి తెచ్చిన బియ్యం కు పసుపు కుంకుమ కలుపుతారు. ఉన్నవారు పసుపు పసుపు కుంకుమ బంతిపూల దండతో అలంకరించిన బోనాన్ని లింగమంతుల స్వామికి సమర్పించడం జరుగుతుంది. ఈ ఘట్టాలన్నీ తంతు పూజలను బైక్ అని ప్రధాన పూజారి ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా జరుగుతుంది.

పోలీసుల భారీ బందోబస్త్..

దిష్టిపూజ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పగడ్బందీగా ఏర్పాట్లు చేసామని చివ్వెంల ఎస్సై మహేశ్వర్ వెల్లడించారు. బందోబస్తులో 150 మంది సిబ్బంది పాల్గొంటారని, ఇద్దరు డీఎస్పీలు, ఇద్దరు సీఐలు, 11 మంది ఎస్సైలు, 10 మంది మహిళా కానిస్టేబుల్‌లు, కానిస్టేబుల్, హెూంగార్డ్‌లు విధులు నిర్వహిస్తారని చెప్పారు.

మైనార్టీ సీనియర్ నాయకుడు మృతి

- నివాళులర్పించిన సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శులు మల్లు నాగార్జునరెడ్డి, జహంగీర్



నవతెలంగాణ-సూర్యాపేట రూరల్

సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డు రాయని గూడెం గ్రామానికి చెందిన సీనియర్ మైనార్టీ నాయకుడు షేక్ కోడూరు హుస్సేన్ 90 సంవత్సరాలు అనారోగ్యంతో బాధపడుతూ శనివారం మృతి చెందారు. వారి భౌతిక గాయంపై సీపీఐ(ఎం) భువనగిరి జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్, సూర్యాపేట జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి నివాళులర్పించారు. వారి కుటుంబానికి మనోధైర్యాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మేకనబోయిన శేఖర్ ,జిల్లా కమిటీ సభ్యురాలు కొప్పుల రజిత ఐద్వా జిల్లా కోశాధికారి మేకన బోయిన సైదమ్మ, సిపిఎం గ్రామ కార్యదర్శి నల్ల మేకల అంజయ్య ,కామల్ల లింగయ్య, నంద్యాల కేశవరెడ్డి, గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏలూరి వెంకటేశం, ఏలుగురి వీరయ్య గౌడ్, బీఆర్ఎస్ నాయకులు చిత్తలూరు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతలకు అనుగుణంగా సేవలందించాలి

- జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్



నవతెలంగాణ-సూర్యాపేట

ప్రమోషన్‌తో పాటు బాధ్యతలు పెరుగుతాయని బాధ్యతలకు అనుగుణంగా పనిచేస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్ అన్నారు. శనివారం స్థానిక జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 6 గురు హెడ్ కానిస్టేబుల్‌లకు ఏఎస్ఐగా ప్రమోషన్ పొందిన సందర్భంగా వారికి ఆయన ఆర్డర్స్ అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్లలో నందు పనిచేస్తున్న ఆరుగురు హెడ్ కానిస్టేబుల్‌లకు ఏఎస్ఐలుగా ప్రమోషన్ లభించిందన్నారు. క్రమశిక్షణతో ఉంటూ పోలీస్ శాఖకు మంచి పేరు తేవాలని కోరారు. అనుభవాన్ని కొత్త గా వచ్చిన సిబ్బందికి నేర్పాలని పేర్కొన్నారు.ప్రమోషన్ పొందిన వారిలో పి.శ్రీనివాసులు (మెళ్ళచెరువు పీఎస్), పి. మల్లయ్య (మద్దిరాల పిఎస్), జే.శ్రీనివాసు (కోదాడ రూరల్ పియస్), ఖయ్యూమ్ (కోదాడ ట్రాఫిక్), నరేందర్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ సూర్యాపేట, సిహెచ్. వెంకన్న సీసీఎస్ సూర్యాపేటలు వున్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ నాగభూషణం, పోలీసు సంఘం జిల్లా అధ్యక్షులు రామచంద్ర గౌడ్, సెక్షన్ సూపరిండెంట్ శ్రీకాంత్ పాల్గొన్నారు.

క్రికెట్ పోటీలు ప్రారంభం

నవతెలంగాణ-కోదాడ టౌన్



కోదాడ క్రికెటర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గ స్థాయి కోదాడ ఇంటర్ స్కూల్ క్రికెట్ ఛాంపియన్షిప్ సీజన్-3 ను స్థానిక కేఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నేడు కోదాడ డీఎస్పీ మామిళ్ళ శ్రీధర్‌రెడ్డి ప్రారంభించారు. ఇటువంటి టోర్నమెంట్స్ వలన విద్యార్థులలో మానసిక బలం, శారీరక బలం పెరుగుతుందని తద్వారా మంచి సమాజం నెలకొల్పుతోందని తెలియజేశారు. కోదాడ క్రికెట్ అసోసియేషన్ చేస్తున్న టోర్నమెంట్స్ వలన ఎంతో మంది క్రీడాకారులు తయారవుతున్నారని ఈ సందర్భంగా అధ్యక్షులు డాక్టర్ కొత్తపల్లి సురేష్ ను, ప్రధాన కార్యదర్శి సిద్దిఖ్ ను అభినందించారు. ఈ టోర్నమెంట్ లో శ్రీ స్కూల్ గ్లోబల్ స్కూల్ చిలుకూరు గురుకుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల శ్రీ చైతన్య స్కూల్ పాల్గొన్నాయి. ఈ కార్యక్రమంలో కె ఆర్ ఆర్ డిగ్రీ కళాశాల ప్రధానాచార్యులు రాణి, డాక్టర్ కార్తీక్, డాక్టర్ నరసింహారెడ్డి, డాక్టర్ వినయ్, చందా అప్పారావు, ఫ్రాన్సిస్, బడుగుల సైదులు, ఖాజా మియా, తుమ్మల సురేష్, బుల్లయ్య, జబ్బర్, బాలరాజు , శ్రీకాంత్, పురుషోత్తమరావు పాల్గొన్నారు.

బడ్జెట్ పత్రాలు దహనం



నవతెలంగాణ-సూర్యాపేట

పార్లమెంట్‌లో ప్రవేశ ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్పొరేట్ శక్తులకు, బడా పారిశ్రామికవేత్తలకు అనుకూలంగా ఉందని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులులు ఆరోపించారు. శనివారం స్థానిక పాత వ్యవసాయ మార్కెట్‌లో కేంద్ర బడ్జెట్‌ను వ్యతిరేకిస్తూ బడ్జెట్ పత్రాలను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రం ప్రకటించిన బడ్జెట్‌లో దేశంలో ఉన్న 40 కోట్ల మంది కార్మికుల ప్రయోజనాలను దెబ్బతీసే విధంగా బడ్జెట్ రూపకల్పన చేశారని మండిపడ్డారు. గ్రామీణ పేదలకు ఎంతో ఉపయోగపడుతున్న ఉపాధి హామీ చట్టానికి బడ్జెట్ లో తగిన నిధులు కేటాయించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధానమంత్రి ఆవాజ్ యోజన కింద సంవత్సరానికి రెండు కోట్ల ఇండ్లను నిర్మిస్తామని చెప్పిన ప్రభుత్వం బడ్జెట్లో అందుకు తగిన విధంగా నిధులు కేటాయించలేదని పేర్కొన్నారు. నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ పూర్తిగా ప్రజా వ్యతిరేక బడ్జెట్ అని ఆయన ఆరోపించారు. ఈ కార్యక్రమంలో కల్లు గీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎలుగురి గోవింద్, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి వేల్పుల వెంకన్న, జి ఎం పి ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి వీరబోయిన రవి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పులుసు సత్యం, సిఐటియు జిల్లా నాయకులు వల్లపు దాసు సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

5న అరుణోదయ విలీన సభ

నవ తెలంగాణ-కోదాడ టౌన్



కోమరబండ గ్రామంలో అరుణోదయ సాంస్కృతిక సమైక్య ఆధ్వర్యంలో ఈ నెల 5న జరిగే రెండు అరుణోదయల విలీన సభ కరపత్రాలను శనివారం విడుదల చేశారు. ఈ సందర్భంగా అరుణోదయ జిల్లా అధ్యక్షుడు ఉదయగిరి పాల్గొని మాట్లాడుతూ కళ కళ కోసం కాదు కళ ప్రజల కోసమని, అణగారిన ప్రజల పక్షాన ప్రజా సమస్యల పరిష్కారంకై తన ఆటపాటలతో అరుణోదయ సంస్థ ప్రజలను చైతన్యం చేయడంలో అగ్రభాగాన నిలిచిందని అన్నారు. గత కొంతకాలం క్రితం పాయలుగా విడిపోయినటువంటి అరుణోదయ ప్రస్తుత పరిస్థితుల్లో ఐక్యత ముఖ్యమైన గుర్తించి తిరిగి ఒకటవుతున్న సందర్భంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరిగే విలీన సభకు కవులు, కళాకారులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కామళ్ల ప్రతాప్, వెంకన్న జాను శ్రీను నాగేష్ సైదులు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ మాజీ చైర్మెన్ నాగేశ్వరరావుకు సన్మానం



నవతెలంగాణ-హుజూర్‌నగర్

హుజూర్‌నగర్ పట్టణ మున్సిపల్ మాజీ చైర్మెన్ జక్కుల నాగేశ్వరరావు పదవీకాలం పూర్తి చేసుకున్న సందర్భంగా పార్టీ పట్టణ అధ్యక్షుడు బెల్లంకొండ అమర్ అధ్యక్షతన శనివారం సన్మానించారు. ఈ సందర్భంగా బెల్లంకొండ అమర్ ములకలపల్లి రాంబాబులు మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం పోగానే అవకాశవాద రాజకీయాలకు పాల్పడి కొంతమంది కౌన్సిలర్లు బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలోకి చేరారన్నారు. నాగేశ్వరరావు మాత్రం చివరి వరకు నిజాయితీగా పార్టీలోనే ఉండి సేవలందించారని ఆయన నిజాయితీని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు జడ అంజి, లక్క వెంకన్న, కష్టాల రామకృష్ణ, శీలం వెంకీ, చంద్రమౌళి, నరసింహారావు, రాజశేఖర్ చారి, రత్నశ్రీ, పుష్ప, రాము, శ్రీనివాస చారి, అమరబోయిన నాగరాజు పాల్గొన్నారు.

పెద్దగట్టు జాతరకు రూ.5 కోట్ల నిధులు

నవతెలంగాణ-చివ్వెంల

సూర్యాపేట జిల్లాలోని దురాజ్ పల్లి పెద్దగట్టు శ్రీ లింగమంతుల స్వామి జాతరకు తెలంగాణ ప్రభుత్వం రూ.5 కోట్ల నిధులు విడుదల చేసింది. ఈ నిధులను జాతర అభివృద్ధి పనులకు, 5రోజుల పాటు జరిగే ఏర్పాట్లకు వినియోగించాలని జీవోలో పేర్కొంది. సూర్యాపేట జిల్లాకు చెందిన రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి, జిల్లా కలెక్టర్ తేజస్ నందాలాల్ పవార్, దేవాదాయ ధర్మదాయ శాఖ అధికారులు పర్యవేక్షించి జాతరకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని హంగులతో ఏర్పాట్లు చేయాలని తెలిపింది. లింగమంతుల స్వామి జాతరకు ప్రభుత్వం రూ.5 కోట్లు కేటాయించడంపై యాదవ సోదరులు హర్షం వ్యక్తం చేశారు.

శత అధిక వృద్ధుడు కన్నుమూత

నవతెలంగాణ-మద్దిరాల



మండల పరిధిలోని రెడ్డిగూడెం గ్రామానికి చెందిన శత అధిక వృద్ధుడు (101) శనివారం హఠాత్తుగా గుండెపోటు తో మృతి చెందాడు. గ్రామానికి చెందిన గుండాల గురవయ్య ఎలాంటి అనారోగ్య సమస్యలు లేకుండా తిరుగుతూనే శనివారం హఠాత్తుగా గుండెపోటుతో మృతి చెందడంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరు అవుతున్నారు. ఇప్పటివరకు ఎలాంటి సమస్యలు లేకుండా వ్యవసాయ పనులు చేవాడని గ్రామస్తులు గ్రామస్తులు తెలిపారు.

ఏఎస్సైగా పదోన్నతి



నవతెలంగాణ-మద్దిరాల

మద్దిరాల పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న పొనుగోటి మల్లయ్య కు పదోన్నతి పొందారు. శనివారం జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్ చేతుల మీదుగా ఏ ఎస్ ఐ గా పదోన్నతి పొందారు. పదోన్నతి పొందిన ఆయనకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

ప్రధాని మోడీ దిష్టిబొమ్మ దహనం

నవతెలంగాణ-నూతనకల్



కేంద్ర బడ్జెట్‌ను నిరసిస్తూ శనివారం మండల కేంద్రంలో ప్రధాని మోడీ దిష్టిబొమ్మను సీపీఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో దహనం చేశారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి కందాల శంకర్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను తీవ్రంగా కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల నాయకులు బత్తుల జనార్దన్ గౌడ్ కూసు సైదులు, గజ్జల శ్రీనివాస్ రెడ్డి బాలగాని సోమయ్య, పోలేపాక శ్రీను, మహేష్. పాల్గొన్నారు.

పాఠశాలలో మాక్ పోలింగ్



నవతెలంగాణ-నూతనకల్

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం విద్యార్థులచే నమూనా(మాక్) ఎన్నికలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి రాములు నాయక్ మాట్లాడుతూ సాంఘిక శాస్త్ర పాఠ్య ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో పదవ తరగతి సాంఘిక శాస్త్ర పాఠ్యాంశంలో భాగంగా విద్యార్థులకు మాక్ పోలింగ్‌నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాములు, ముంతాజ్ భాను, వంగపెల్లి రమేష్, వసంతరాణి, ఇరుగు సోమయ్య, ముప్పాని కృష్ణారెడ్డి, యాస రాంకుమార్ రెడ్డి, ఉమేష్ రెడ్డి, మల్లయ్య, శ్రీనివాస్, శ్రీనివాస్, మోతిలాల్, శ్రావణ్కుమార్, నాగేందర్, మైబూబా, స్వాతి ,ఝాన్సీ, మాధవి రాణి, మంగమ్మ ఎల్లమ్మ, ఉమ, ఆశ, మౌలానా, వీరలింగం, రామలింగమ్మ పాల్గొన్నారు.

నరసింహుని నిత్య కళ్యాణం

మఠంపల్లి: శ్రీలక్ష్మీనరసింహస్వామి వారికి శనివారం నిత్యకళ్యాణం, గరుడసేవ దేవాలయ అర్చకులు అద్దేపల్లి లక్ష్మణాచార్యులు, ఫణిభూషణ మంగాచార్యులు, పద్మనాభా చార్యులు, లక్ష్మీనరసింహమూర్తిలచే శాస్త్రోతముగా నిర్వహించారు. ఈ కళ్యాణంలో దంపతులు సంపత్ కుమార్, శాంతి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లి రావు, విజయ్ కుమార్ పాల్గొన్నారు.

కేంద్ర బడ్జెట్ ప్రజా వ్యతిరేక బడ్జెట్

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ములకలపల్లి రాములు

నవతెలంగాణ-కోదాడ టౌన్



ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్పొరేట్ పెద్దలకు రాయితీలు కల్పించి పేదప్రజలపై పన్నుల భారం మోపినట్లు ఉందని ఇది ప్రజా వ్యతిరేక బడ్జెట్ అని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ములకలపల్లి రాములు విమర్శించారు. శనివారం కోదాడ పట్టణంలోని రంగా థియేటర్ సెంటర్లో మోడీ కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా రాములు మాట్లాడుతూ ఆర్థిక మంత్రి బడ్జెట్ ప్రవేశ పెడుతూ దేశమంటే మట్టి కాదు దేశమంటే మనసులో అని చెప్పి మనుషుల మధ్య అంతరాలు పెంచే బడ్జెట్ ప్రవేశపెట్టారని వారు విమర్శించారు కార్పొరేట్ సంస్థలకు పన్ను రాయితీలు కల్పించి పేద ప్రజల సంక్షేమాన్ని విస్మరించారని వారన్నారు వ్యవసాయ రంగానికి కంటిచూపు చర్యంగా బడ్జెట్లో కేటాయించాలని వారు విమర్శించారు ప్రతి సంవత్సరం బడ్జెట్ అంకెలు పెంచుతున్నప్పటికీ కేటాయింపుల్లో పేద ప్రజలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు వ్యవసాయ రంగానికి నామమాత్రంగానే కేటాయింపులు కంటి చూపు చర్యలు మాత్రమేనని వారు అన్నారు ఈ యొక్క కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు మేదరమట్ల వెంకటేశ్వరరావు పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బెల్లంకొండ వెంకటేశ్వర్లు సిపిఎం పట్టణ కార్యదర్శి ఎం ముత్యాలు దేవరం వెంకటరెడ్డి సిపిఎం పట్టణ నాయకులు అడ్వకేట్ వి. రంగారావు ఏనుగుల వీరాంజనేయులు పట్టణ నాయకులు దాసరి శ్రీను నాయకులు లక్ష్మీనారాయణ బాబు. జానీ మియా వీరబాబు నాగయ్య పాపాచారి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

మాతాశిశు సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించాలి

- డీఎంహెచ్ఓ కోటా చలం



నవతెలంగాణ-మునగాల

మాతాశిశుసంక్షేమ కార్యక్రమాలను చిత్తశుద్ధితో నిర్వహించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కోటచలం సూచించారు. శనివారం మునగాల రేపాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిబ్బంది ఎప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటూ సమయం పాలన పాటించాలన్నారు. రిజిష్టర్, రికార్డ్సులో ఎప్పటికప్పుడు అప్డేట్ చేసుకోవాలని సూచించారు. ఆన్లైన్ సర్వీస్ ఎప్పటికప్పుడు అప్డేట్ చేసి ఉన్నత అధికారులకు క్షేత్రస్థాయిలో అందించాలన్నారు. పనులు పెండింగ్ లేకుండా చూసుకోవాలని వైద్య సిబ్బంది అందుబాటులో వుంటూ ఎన్సీడీ నిర్వహణ మందుల పంపిణీ కార్యక్రమం హెచ్ఎంఐఎస్ పోర్టల్లో పెండింగ్ లేకుండా అప్లోడ్ చేయాలని ఇతర ఆరోగ్య సంక్షేమ కార్యక్రమాలను ఎప్పటికప్పుడు ఆన్లైన్ అయ్యేలా చూడాలని ఆదేశించారు. గర్భిణులను సాధారణ కాన్పుల కోసం ప్రోత్సహించాలని అందుబాటులో ఉండి సాధారణ కాన్పులు అయ్యే విధంగా చూడాలని సూ చించారు.అత్యవసర సమయం లో మాత్రమే ఫోన్ ద్వారా సెలవు మంజూరు చేయబడుతుందన్నారు. ఏమైనా సెలవులు అవసరం ఉంటే ముందుగా వైద్యాధికారి ద్వారా అనుమతి తీసుకోవాలని అన్నారు.జిల్లా వైద్యాధికారి వెంట మునగాల.రేపాల మెడికల్ ఆఫీస ర్ రవీందర్,వినయ్ కుమార్, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డా క్టర్ జయ మనోహరి వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

గొల్లగట్టు దేవరపెట్టె మహాయాత్రకు ఘనస్వాగతం

నవ తెలంగాణ-మద్దిరాల





యాదవ ఆరాధ్య దైవమైన పెద్ద గట్టు లింగ మంతుల స్వామి జాతర ప్రారంభం సందర్భంగా మహ బాద్ జిల్లా తొర్రూరు మండలం చికటాయ పాలెం నుండి బయలుదేరిన దేవర పెట్టే కు మండల కేంద్రం లో మండల యాదవ సోదరుల తో పాటు ఎస్సై వీరన్నలు ఘన స్వాగతం పలికారు. లింగమంతుల జాతర ఘనంగా జరగాలని ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో వల్లపు రమేష్ యాదవ్, వల్లపు మల్లయ్య ,పచ్చిపాల వెంకన్న, మట్టిపల్లి లింగయ్య భూత రవీందర్, ఒర్రె బాలు, భూతం బిక్షపతి, భూతం సమ్మయ్య, గజ్జి యాకయ్య, మేడుదుల మహేష్, మేడుదుల రవి వల్లపు శ్రీనివాస్ కొమ్ము లింగయ్య బత్తుల మల్లయ్య, బత్తుల అవిలయ్య, బత్తుల రమేష్, దేవుడు ఉప్పలయ్య ముద్ద లింగయ్య , భూతం మధు, ఆవుల సురేష్, చిలువేరు సతీషు, తదితరులు పాల్గొన్నారు.

నూతనకల్: జిల్లా కేంద్రంలో జరిగే రాష్ట్ర రెండవ జాతరగా పిలవబడే పెద్దగట్టు (గొల్ల) గట్టు జాతర సందర్భంగా దిష్టి పూజకు ఉపయోగించే దేవర పెట్టెను సాంప్రదాయ బద్ధంగా తోర్రుర్ మండలం చీకటయపాలెం నుండి యాదవ కులస్తులు ప్రత్యేక పూజలతో గొల్లగట్టుకు చేరుకునే మార్గమధ్యంలో మండల కేంద్రానికి చెందిన యాదవులు వేరేలా మూతలతో గజ్జల నృత్యాలతో శనివారం స్వాగతం పలికారు. స్వాగతం పలికిన వారిలో యాదవ సంఘం నాయకులు, జక్కుల ఉప్పలయ్య బయ్య సంపత్ మున్న అశోక్, మహేష్ దగ్గుల మల్లయ్య, బీసీ సంఘం నాయకులు దరిపల్లి వీరన్న, రఘు స్థానిక ఎస్సై మహేందర్ నాథ్ ఉన్నారు.

ఇసుక టిప్పర్ పట్టివేత

నవతెలంగాణ-చింతలపాలెం

అనుమతుల్లేకుండా ఇసుకను తరలిస్తున్న టిప్పర్‌ను పట్టుకున్నట్లు ఎస్సై అంతిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కృష్ణానది ఇసుకను కాసరబాద్ నుండి దొండపాడు వైపు అక్రమంగా ఇసుకను టిప్పర్ ద్వారా అక్రమంగా తరలిస్తుండగా నమ్మదగిన సమాచారం మేరకు చింతలపాలెం పోలీస్ వారు, దొండపాడు గ్రామ శివారు వద్ద దొంగతనంగా మేళ్లచెరువు వైపు అక్రమంగా ఇసుకను రవాణా చేస్తున్న టిప్పర్ ఏపి07 టిహెచ్ 4443ని పట్టుబడి చేసి పోలీస్ స్టేషన్‌కి తీసుకొచ్చి కేసు నమోదు చేసి, దర్యాప్తు ప్రారంభించడమైనదని అన్నారు. లారీ డ్రైవర్ ది వేదాద్రి గ్రామం పేరు మామిడాల నాగేశ్వరరావు అని అన్నారు. ఇంకేవరైనా చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

3

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

యాదాద్రి భువనగిరి

ఆదివారం | ఫిబ్రవరి 02, 2025 | www.navatelangana.com

వేసవి నీటిఎద్దడి నివారణపై అవగాహన

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



రానున్న వేసవి నీటిఎద్దడి నివారణపై గ్రామ పంచాయతీ సెక్రెటరీలకు ఎంపీడీవో కార్యాలయంలో శనివారం అవగాహన కల్పించారు. సమ్మర్ యాక్షన్‌ప్లాన్ , ఫిబ్రవరి 1 నుండి ఫిబ్రవరి 10వరకు గ్రామాలలో ఎన్ని బోర్లు పనిస్తున్నాయని, హ్యాండ్ పంపులు పని చేస్తున్నాయనారు. మిషన్ భగీరథ నీరు ఎంత మేరకు సరఫరా అవుతుందన్నారు.పైపు లైను లీకేజీ, గేట్‌వాల్ లీకేజీ, ట్యాంకుల క్లోరినేషన్ చేసే అంశాలపై ఈ 10 రోజులలో గుర్తించి సమస్యల్ని పరిష్కరించాల్సి ఉంటుందన్నారు. ఈ మీటింగ్ లో భువనగిరి మండల అన్ని గ్రామపంచాయతీ కార్యదర్శులు, ఎంపీడీవో శ్రీనివాస్ , ఎంపీవో దినకర్, మిషన్ భగీరథ ఏఈఈ గుండురావు పాల్గొన్నారు.

మున్సిపల్ మాజీ వైస్ చైర్మెన్ దంపతులకు సన్మానం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో రాష్ట్ర తాజా మాజీ మున్సిపల్ చైర్మెన్, వైస్‌చైర్మెన్ల సన్మానోత్సవంలో భాగంగా, ఆలేరు మాజీ మున్సిపల్ వైస్ చైర్మెన్ మొరిగాడి మాధవి వెంకటేష్‌ను బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు, సూర్యాపేట ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీశ్‌రెడ్డి, మాజీ ప్రభుత్వవిప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి శాలువతో ఘనంగా సన్మానించారు.కేసీఆర్ చిత్రపటాన్ని బహూకరించారు. ఐదు సంవత్సరాల పదవీకాలాన్ని విజయ వంతంగా పూర్తి చేసిన సందర్భంగా అభినందిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు.



'చలో ఢిల్లీ' కరపత్రం విడుదల

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్

భువనగిరి మండలం నందనం గ్రామంలో శనివారం వికలాంగుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ చేపట్టిన చలో ఢిల్లీ కార్యక్రమం కరపత్రాన్ని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి విడుదల చేశారు.ఈ సందర్భంగా ఎన్‌పీఆర్డీ జిల్లా అధ్యక్షులు సురుపంగప్రకాష్, ప్రధాన కార్యదర్శి వనంఉపేందర్ మాట్లాడారు.కేంద్ర ప్రభుత్వం వికలాంగుల కనీస పెన్షన్ రూ. 5వేలకు పెంచాలని కోరారు.అంత్యోదయ రేషన్‌కార్డ్స్, ఉపాధి హామీ చట్టంలో జాబ్‌కార్డ్స్ ఇచ్చి 200 రోజులు పని కల్పించాలని కోరారు. నిత్యావసర సరకుల ధరలు 300 రేట్లు పెరిగాయని, కానీ పెన్షన్స్ మాత్రం పెంచకుండా కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందదన్నారు.ధరల పెరుగుదల సూచికి పెన్షన్స్ అనుసంధానం చేయాలన్నారు. వివాహంతో సంబంధం లేకుండా వికలాంగులకు అంత్యోదయ అన్నయోజన కార్డులు జారీ చేయాలని కోరారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వికలాంగులు రాయితీలను పొందేందుకు యూడీఐడీ కార్డునే గుర్తింపుగా పరిగణించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో భువనగిరి మున్సిపల్ చైర్మెన్ పోతంశెట్టి వెంకటేష్, జిల్లా నాయకులు పాక వెంకటేష్‌యాదవ్, మురళి, పాండాల శ్రీహరి, యాదగిరి, నర్సయ్య పాల్గొన్నారు.



పుట్టపాకలో సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

మండలంలోని పుట్టపాక గ్రామంలో శనివారం పద్మశాలి సంఘం సర్వసభ్య సమావేశం యాదాద్రి భువనగిరి జిల్లా పద్మశాలి కుల సంఘం అధ్యక్షులు చిక్క వెంకటేశ్వర్లు అధ్యక్షతన గ్రామ మాజీ సర్పంచ్ సామల భాస్కర్,జిల్లా కార్యదర్శి గజం సత్యనారాయణ,రాష్ట్ర మహిళా పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు సామలవిజయలక్ష్మి, జిల్లా మహిళా విభాగం పద్మశాలి సంఘం అధ్యక్షులు గజం పుష్పలత ఆధ్వర్యంలో సర్వసభ సమావేశం నిర్వహించారు. పుట్టపాక గ్రామంలో చేనేత వ్యవస్థను ఒకరికొకరు కావాలని ఏడీకి ఫిర్యాదులు చేస్తూ సంక్షేమ పథకాలు రాకుండా చేస్తున్నారని కార్మికులు అభిప్రాయాలను వెల్లడించారు. పద్మశ్రీ గజం గోవర్ధన్ సూచన మేరకు పుట్టపాకలో పద్మశాలి కులసంఘాలు ఒక్కటే ఉండాలన్నారు. వచ్చే ఆదివారం హ్యాండ్లూమ్ క్లస్టర్ వద్ద తిరిగి సర్వసభ్య సమావేశం నిర్వహించి, నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకింది శ్రీధర్,కోశాధికారి శ్రీరామ్, సత్తయ్య,ఆర్గనైజింగ్ సెక్రెటరీ గుండు ప్రసాద్, సహాయ కార్యదర్శి కూరపాటి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

కాంగ్రెస్ సీనియర్‌నాయకులు నోముల మాధవరెడ్డి,మన్నె నర్సిరెడ్డి ఏర్పాటు చేసిన 2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను శనివారం మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌నాయకులు అంతటి ధనరాజ్‌గౌడ్,మల్లేపల్లి ప్రముఖరెడ్డి,వీరమల్ల వెంకటేష్‌గౌడ్,గుత్తా శేఖర్‌రెడ్డి, మన్నె నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధికూలీల సమస్యలను పరిష్కరించాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఉపాధి హామీ కూలీల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చెక్క వెంకటేష్ అన్నారు. ఉపాధి హామీ కూలీల సమావేశం పట్టణంలోని ఆ పార్టీ కార్యాలయంలో శనివారం చౌడబోయిన పరుశరాములు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వానికి ఉపాధికూలీల పట్ల నిర్లక్ష్యం తగదన్నారు.ఆరుగ్యారంటీ హామీలను అమలు చేయాలని, డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ప్రేమ, యాదమ్మ, కృష్ణమ్మ, అండాలు పాల్గొన్నారు.

బీసీ యుద్ధభేరి సభ విజయవంతం చేయండి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

వరంగల్ జిల్లా కేంద్రంలో ఆర్ట్స్ కళాశాల మైదానంలో జరుగబోయే బీసీ యుద్ధబేరిసభ తీన్మార్ మల్లన్న ఆధ్వర్యంలో జరుగుతున్న సభను విజయవంతం చేయాలని భువనగిరి బార్ అసోసియేషన్ అధ్యక్షులు బి.హరినాథ్‌గౌడ్, ఆలేరు బార్ అసోసియేషన్ అధ్యక్షులు జూకంటి రవీందర్ శనివారం పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా కోర్టు సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

13వ వార్డు సమస్యలను పరిష్కరించాలని వినతి

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని 13వ వార్డులో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆ వార్డు ప్రజలు శనివారం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ కోమటిరెడ్డి నర్సింహా రెడ్డికి వినతిపత్రం అందజేశారు. వార్డులో డ్రయినేజీ, సీసీ రోడ్ల నిర్మాణం, విద్యుత్ స్థంభాలు తదితర సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు చెవగోని వెంకటేశ్‌గౌడ్, తొర్పునూరి రవిగౌడ్, గుంటోజు ఆంజనేయచారి, పాక చిరంజీవి, తొర్పునూరి మల్లేశ్‌గౌడ్, లింగస్వామి, చెరుకు అశోక్, రాము, ఉష్కాగుల వెంకటేశ్‌గౌడ్, మార్గం స్వామి, సందగల్ల నాగరాజుగౌడ్, బొమ్మిరెడ్డి జీవన్‌రెడ్డి, నాగరాజు, శేఖర్, చెరుకు శివగౌడ్ పాల్గొన్నారు.



భవన నిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

నవతెలంగాణ-రామన్నపేట

భవన నిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు గొరిగే సోములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండలకేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో భవన నిర్మాణ కార్మిక సంఘం పట్టణ కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామన్నపేట ఏఎల్ఓ కార్యాలయ పరిధిలో ఉన్న పెండింగ్‌క్లయిమ్‌లను పూర్తి చేసి కార్మికులకు న్యాయం చేయాలని కోరారు. భవన నిర్మాణ కార్మికులకు ప్రభుత్వం అందించే పథకాల్లో భాగమైన క్లైములు ఏండ్ల తరబడి రామన్నపేటలో పెండింగ్‌లో ఉన్నాయన్నారు. నిత్యం లేబర్ కార్యాలయం చుట్టూ కార్మికులు ప్రదక్షణలు చేస్తున్నారని తెలిపారు. స్థానిక ఏఎల్ఓ నిర్లక్ష్యంగా వ్యవహరించడం మూలంగానే పెండింగ్‌లో ఉంటున్నాయన్నారు.కార్మికులతో రామన్నపేట ఏఎల్ఓ కార్యాలయం ముందు పెద్ద ధర్నా నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు కొల్లూరు నాగరాజు, సీనియర్ నాయకులు దుర్క నర్సింహ,గొరిగే మల్లేష్, వెంకట్రావు, నాగేశ్వర్‌రావు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



టేబుల్‌డైరీని ఆవిష్కరించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్

యాదాద్రి భువనగిరి జిల్లా టేబుల్ క్యాలెండర్‌ను భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి జిల్లాకేంద్రంలో శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో మూగ జీవాలకు సేవ చేస్తూ రైతులు ఆర్థిక పెరుగుదలలో పశు వైద్యుల సేవ, పాత్ర అద్భుతమన్నారు. పశువైద్యులకు ఎలాంటి సమస్యలు ఉన్నా వెంటనే తమదృష్టికి తేవాలని కోరారు. టీఎస్జీవిఏ అధ్యక్షులు సిద్ధగోనివెంకటరమణ, కార్యదర్శి భూషబోయిన నర్సింహాయాదవ్‌లను ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్యామ్, జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాసరావు, జహంగీర్, ఉపేందర్, క్రాంతిరేఖ, కార్యవర్గ సభ్యులు శేఖర్, చావన్రాజు, మల్లేష్, మహేందర్, రేణుక పాల్గొన్నారు.

విద్యారంగాన్ని విస్మరించిన కేంద్ర బడ్జెట్

- విశ్వ విద్యాలయాలను విధ్వంసం చేసే యూజీసీ మార్గదర్శకాలను వెనక్కి తీసుకోవాలి
- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎల్.మూర్తి

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి



విద్యారంగాన్ని విస్మరించిన కేంద్ర బడ్జెట్, కొఠారి కమిషన్ ప్రకారం విద్యా రంగానికి కేంద్ర బడ్జెట్‌లో 10శాతం నిధులు,రాష్ట్ర బడ్జెట్‌లో 30శాతం నిధులు కేటాయించాలని, విశ్వవిద్యాలయాల్లో సంస్కరణల పేరుతో యూజీసీ రూపొందించిన ముసాయిదా అమల్లోకి వస్తే విశ్వవిద్యాలయాలు కేంద్ర ప్రభుత్వం గుప్పిట్లోకి వెళ్తాయని, రాష్ట్రాల యొక్క హక్కులను హరించడానికే కేంద్రం ప్రభుత్వం ఈ ముసాయిదా తీసుకొచ్చిన, దీనిని వెనక్కి తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎల్.మూర్తి డిమాండ్ చేశారు శనివారం ఎస్ఎఫ్ఐ యాదాద్రి భువనగిరి జిల్లా మహాసభల రెండో రోజు ప్రతినిధుల సభ పోచంపల్లి మండలంలోని ముక్తాపూర్‌లో ఎస్ఆర్ఎం గార్డెన్‌లో నిర్వహించారు.ముందుగా మహాసభ ప్రారంభ సూచికంగా స్వాతంత్ర్యం ,ప్రజాస్వామ్యం, సోషలిజం లక్ష్యాలు కలిగిన జెండాను ఎస్ఎఫ్ఐ జెండాను జిల్లా అధ్యక్షులు చింతల శివ ఆవిష్కరించారు. అమరవీరులైన భగత్ సింగ్ సీతారాం ఏచూరి చిత్రపటానికి నివాళులర్పించి మహాసభను ప్రారంభించారు.ఈ మహాసభకు ముఖ్య అతిథిగా వచ్చిన ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ ఎల్.మూర్తి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో విద్యారంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందన్నారు.యూజీసీ గైడ్‌లైన్స్‌పై ఇప్పటికే కేరళ, తమిళనాడు వంటి రాష్ట్రాలు ఈ ముసాయిదాను వ్యతిరేకిస్తూ నిర్ణయం తీసుకున్నాయన్నారు.తెలంగాణ ప్రభుత్వం కూడా వెంటనే యూజీసీ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నట్టు ప్రకటించాలని డిమాండ్ చేశారు.యూజీసీ ప్రతిపాదించిన ముసాయిదా అమల్లోకి వస్తే వర్సిటీల్లో ధ్వంసమవుతాయన్నారు.వీసీల నియామకాల్లో రాష్ట్రాలకు ఎలాంటి అధికారం ఉండదు. ప్రస్తుత విధానం ప్రకారం, వీసీల నియామకాలకు తొలుత ప్రభుత్వం నుంచి ఒకరు, యూనివర్సిటీ నుంచి ఒకరు, యూజీసీ నుంచి మరొకరు సభ్యులుగా సెర్చ్ కమిటీలు ఏర్పాటు చేస్తారన్నారు. సెర్చ్ కమిటీ జాబితాను ప్రభుత్వానికి పంపిస్తుంది, వాటిని పరిశీలించిన తర్వాత ప్రభుత్వం గవర్నర్ ఆమోదానికి పంపిస్తుందన్నారు.గవర్నర్ ఆమోదం తర్వాత వీసీని నియమిస్తూ నోటిఫికే షన్ జారీ చేస్తారన్నారు.కానీ, తాజా ముసాయిదా ప్రకారం వీసీల నియామకాల్లో రాష్ట్ర ప్రభుత్వానికి ఎలాంటి పాత్ర ఉండదన్నారు. గవర్నర్ వీసీని ఎంపిక చేస్తారని, ఇక వీసీలుగా ఎవరిని నియమించాలనే విషయం లోకూడా యూజీసీ మార్పులు చేయాలని నిర్ణయించిందన్నారు. ఇప్పుడున్న పద్ధతి ప్రకారం వీసీ పోస్టుకు అర్హత సాధించాలంటే కనీసం 10 ఏండ్ల పాటు ప్రొఫెసర్‌గా పనిచేసిన అనుభవం ఉండాలి. కానీ, ముసాయిదాలో దీన్ని తొలగించారన్నారు. వాళ్లకు అనుకూలమైన వ్యక్తులను వీసీలాగా నియమించే కుట్ర ఉందన్నారు.దీనితో పాటు అసిస్టెంట్ ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్లు, ప్రొఫెసర్ల నియామకాల్లో మార్పులు. ప్రస్తుతం ఈ పోస్టులకు అర్హత సాధించాలంటే ఒకే సబ్జెక్టులో పీజీ, పీహెచ్డీ చేసి ఉండాలి. తాజా ముసాయిదా ప్రకారం గ్రాడ్యుయేష న్, పీజీల్లో ఏ సబ్జెక్టు చదివినా, పీహెచ్ డీ చేసిన సబ్జెక్టుతోసంబంధం లేకుండా ప్రొఫెసర్ పోస్టులకు అర్హత సాధించే అవకాశం ఉందన్నారు. ఇప్పటికే వాళ్లకు అనుకూలమైన వ్యక్తులతో ప్రొఫెసర్ పోస్టులు భర్తీ చేస్తున్నారని తెలిపారు. ఈ గైడ్‌లైన్స్ వెనక్కి తీసుకోనే వరకు ఎస్ఎఫ్ఐ పోరాటం చేస్తుందన్నారు.ఈ పోరాటంలో విద్యార్థులు,ప్రొఫెసర్ల భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మాజీ రాష్ట్ర అధ్యక్షులు కల్లూరి మల్లేశం, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి దామెర కిరణ్, జిల్లా కార్యదర్శి లావుడియా రాజు, రాష్ట్ర కమిటీ సభ్యురాలు కుక్కుట్ల శివాని, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కొండమడుగు నర్సింహ, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్ ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా కార్యదర్శి వనం రాజు, మాజీ జిల్లా అధ్యక్షులు బుర్రు అనిల్, రైతు సంఘం జిల్లా నాయకులు కోట రామచంద్రారెడ్డి, పగిల లింగారెడ్డి, గూడూరు అంజిరెడ్డి , జిల్లా నాయకులు మధు, దుబ్బాక జగన్,జిల్లా ఉపాధ్యక్షులు పల్లె శివ,నాగరాజు,నరేష్,సాయినాథ్,సహాయ కార్యదర్శి రాహుల్, జిల్లా కమిటీ సభ్యులు తీగుల శ్రీనివాస్ జగన్ రాజు ,ఉదయ్, నరేందర్ భవాని శంకర్ కార్తీక్ నేహాల్ తదితరులు పాల్గొన్నారు.

నులిపురుగుల నియంత్రణపై టాస్క్‌ఫోర్స్ మీటింగ్

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



నులిపురుగుల నియంత్రణ కార్యక్రమంపై కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ హనుమంతరావు జిల్లా టాస్క్‌ఫోర్స్ మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమములో 01 నుంచి 19 ఏండ్లలోపు పిల్లలందరికీ ఆల్బెండజల్ మాత్రలు అందజేయాలన్నారు. జాతీయ నులి పురుగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని 01 నుంచి 19 ఏళ్లవారికి ఆల్బెండైజర్ మాత్రలు వేయాలని ఈ నెల 10.02.2025 నాడు తేదీన నిర్వహిస్తున్న జిల్లా నులిపురుగుల దినోత్సవంలో పిల్లలందరికీ ఆల్బెండజోల్ మాత్ర మింగించడానికి తగిన ప్రణాళిక సిద్ధం చేసుకోవాలన్నారు.జిల్లాలో 1,50,704 మందికి పిల్లలకు ఈ మాత్రలు వేయాలన్నారు.జిల్లా వైద్యఆరోగ్య శాఖాధికారి డా. మనోహర్ మాట్లాడుతూ ఈ నెల 10న జిల్లా నులిపురుగుల దినోత్సవంలో మిగిలిన పిల్లలకి తేది: 17.02.2025 మాపప్ రౌండ్ లో వేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి డా. రామకృష్ణ, డిప్యూటీ డీఎంహెచ్‌ఓలు డా.శిల్పిని, డా. యశోద, ప్రోగ్రాం ఆఫీసర్స్ డా. సాయిశోభ, డా.రామకృష్ణ, డా. సుమన్ కళ్యాణ్, జిల్లా ఆస్పత్రుల సమన్వయకర్త డీసీ హెచ్‌ఎస్ డాక్టర్ చిన్నానాయక్, గవర్నమెంట్ జనరల్ ఆస్పత్రి సూపరింటెండెంట్ రాజారావు, డా.మాలతి, స్త్రీ వైద్యనిపుణురాలు డా. కవిత, పిల్లల వైద్యనిపుణురాలు డాక్టర్ పాండు,మత్తు వైద్యనిపుణులు జిల్లా టాస్క్‌ఫోర్స్ కమిటీ సభ్యులు, జిల్లా విద్యాధికారి, జిల్లా వెల్ఫేర్ అధికారి, జిల్లా రూరల్ డెవలప్‌మెంట్ అధికారి, మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సు ఢీకొని ఒకరికి తీవ్ర గాయాలు

నవతెలంగాణ-రామన్నపేట

ఆర్టీసీ బస్సు ఢీకొని ఒక వ్యక్తి తీవ్ర గాయాల పాలైన సంఘటన మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల సమీపంలో శనివారం చోటుచేసుకుంది.ఎస్సై మల్లయ్య తెలిపిన వివరాల ప్రకారం..రామన్నపేట పట్టణానికి చెందిన మన్నెం శంకర్ రెడ్డి రామన్నపేట చిట్యాల శివారులో ఉన్న ఐడియల్ కంపెనీలో పనిచేస్తున్నారు. రోజు మాదిరిగానే శనివారం కూడా తన సొంత స్కూటీపై డ్యూటీ కి వెళుతుండగా చిట్యాల నుండి రామన్నపేట వైపు వస్తున్న ఆర్టీసీ బస్సు ఉదయం 6.30 గంటలకు విపరీతంగా వచ్చిన పొగ మంచు కారణంగా ఎదురుగా వస్తున్న స్కూటీ కనిపించక పోవడంతో వేగంగా వచ్చిన ఆర్టీసీ బస్సు స్కూటీని ఢీకొట్టడంతో శంకర్ రెడ్డికి తీవ్ర గాయాలయ్యాయి. ఆయనను 108 అంబులెన్స్ లో స్థానిక ప్రభుత్వా సుపత్రికి తరలించారు. శంకర్ రెడ్డి అన్న సత్తిరెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఫీజురీయింబర్స్‌మెంట్ విడుదలకోసం మహా ర్యాలీ విజయవంతం



నవతెలంగాణ-భువనగిరి

తెలంగాణ రాష్ట్ర ప్రైవేట్ డిగ్రీ అండ్ పీజీ కళాశాల మేనేజ్మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆర్‌టీఎఫ్ ఫీజు బకాయిల గురించి 400 మంది మేనేజ్మెంట్ సభ్యులతో ధర్నా చౌక్‌లో ధర్నా, మహా ర్యాలీని శనివారం నిర్వహించారు.తదనంతరం డాక్టర్ బీఆర్.అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ 16 నెలలుగా ప్రభుత్వం ఫీజు రీయింబర్స్ మెంట్ చెల్లించకపోవడం వలన కళాశాలలను నడపడం భారంగా మారిందన్నారు. సిబ్బందికి జీతాలు చెల్లించలేక, భవనాలకు అద్దెలు చెల్లించలేక, తెచ్చిన అప్పులకు వడ్డీ కట్టలేక చాలా ఇబ్బందులు పడుతున్నామంటూ సార్లు మా ఆవేదనను ప్రజాప్రభుత్వంలోని నాయకులందర్ని కలిసి విన్నవించామన్నారు. చివరగా ఉపముఖ్యమంత్రి డిసెంబర్ నెలలో 20 వ తేదీ నాడు డిగ్రీ పిజి కళాశాలకు బకాయి ఫీజులను చెల్లిస్తామని మాకు పూర్తి హామీ ఇచ్చారన్నారు. కానీ ఇంతవరకు ప్రభుత్వం 5 శాతం మొత్తాన్ని కూడా చెల్లించకపోవడంతో ఆందోళన తీవతరమైందన్నారు. సిబ్బంది నుండి భవన యజమానుల నుండి అప్పు ఇచ్చిన వారి నుండి తీవ్ర ఒత్తిడి పెరిగిందన్నారు. ఫీజు బకాయిలు వెంబడే చెల్లించాలని నిరసన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఈ తెలంగాణ ప్రయివేట్ డిగ్రీ, పీజీ కళాశాల మేనేజ్మెంట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డా"సూర్యనారాయణరెడ్డి, కార్యదర్శి యాద.రామకృష్ణ,కార్యనిర్వాహక అధ్యక్షులుశ్రీధర్‌రావు,పరమేశ్వర్, కోశాధికారి శంకర్, దరిపల్లి ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

కొరటికల్ జెడ్పీహెచ్ఎస్‌లో స్వపరిపాలనా దినోత్సవం

నవతెలంగాణ-ఆత్మకూరుఎం

మండలంలోని కొరటికల్ గ్రామంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో విద్యార్థులు ఒక్కరోజు ప్రజాప్రతినిధులుగా, అధికారులుగా, పాత్రలను పోషించి, ఉపాధ్యాయులుగా విద్యార్థులకు విద్యాబోధనను చేసి శనివారం ఘనంగా స్వపరిపాలన దినోత్సవ వేడుకలు విద్యార్థులు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు డి వెంకన్న ఉపాధ్యాయులుస్వామి,రవి, వరప్రసాద్, శ్రీనివాసాచారి, అనురాధ, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు

మృతురాలి కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-ఆత్మకూరుఎం

మండలంలోని కూరెళ్ళ గ్రామానికిచెందినభాషబోయిన నర్సమ్మ మృతిచెందగా, మృతురాల కుటుంబాన్ని పరామర్శించి, కె హెచ్ ఆర్ ఫౌండేషన్ సహకారంతో ఐదువేల రూపాయల ఆర్థిక సహాయాన్ని మృతురాలు కుటుంబానికి మాజీ సర్పంచ్ భాష బోయిన ఉప్పలయ్య అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఎరుకల స్వామి నాయకులు గడ్డం అశోక్, ఉప్పల నరసింహ, కూరల రమేష్, నిమ్మ గోట గణేష్, గడ్డం సురేష్, మణికుమార్, స్వామి, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

వికలాంగుల పునరావాస పథకం గడువు పొడగింపు

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

రాష్ట్ర వికలాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ తెలంగాణ హైదరాబాద్ వారు ప్రభుత్వం అనుమతితో వికలాంగులు వారి జీవితాలను స్థిరపడేందుకుగాను ఆర్థికసాయం చేయనున్నట్లు జిల్లా శిశు సంక్షేమ శాఖ అధికారి నర్సింహారావు శనివారం తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లాకు చెందిన 17 మండలాలు, 6 మున్సిపాలిటీలకుగాను 100శాతం రాయితీతో రూ.50వేల చొప్పున మంజూరు చేశారన్నారు. ఫిబ్రవరి రెండు నుంచి 12వ తేదీ వరకు దరఖాస్తు తేదీని పొడిగించినట్లు తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లాలోని అందరూ దివ్యాంగులకు తెలియజేయునది ఏమనగా జిల్లాలోని 21 నుండి 55 ఏండ్ల వయస్సు కలిగిన 40శాతం పైన వైకల్యం కలిగిన వికలాంగులంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఆన్‌లైన్‌లో tgobmms. cgg.gov.in వెబ్ సైట్ లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

అంతర్జాతీయ కేన్సర్ దినోత్సవం

నవతెలంగాణ-భువనగిరి

జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ యాదాద్రి భువనగిరి,ఎయిమ్స్ బీబీనగర్ సంయుక్త ఆధ్వర్యంలో 4వ తేది అంతర్జాతీయ కాన్సర్ దినోత్సవం సందర్భంగా శనివారం కోర్టు ఆవరణలో కాన్సర్ వ్యాది ముందస్తుగా గుర్తింపు, నివారణ మరియు చికిత్స అంశాలపై అవగాహనా సదస్సు నిర్వహించారు. ప్రొఫెసర్ డా. కృష్ణ రమావత్, , అసోసియేట్ ప్రొఫెసర్ డా వినోదిని, డా మానిష్ లు కాన్సర్ వ్యాదిపై అవగాహన కల్పించారు. జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి వి. మాధవి లత మాట్లాడారు.ప్రతిఒక్కరూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. సంబంధిత స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకొని వ్యాధి లక్షణాలు ఏమైనా గుర్తిస్తే సత్వర వైద్య చికిత్స చేయించుకోవాలన్నారు. అశ్రద్ధ అనేక నష్టలకు దారితీస్తుందని తెలిపారు. పని చేసే చోట మహిళల ఉద్యోగులు, ఇతర సిబ్బంది వారిపై లైంగిక వేధింపుల చట్టం, శిక్షలు అంశాలపై అవగాహన కల్పించారు. కోర్టుకు వికలాంగులు, వృద్దులు ఎంతో మంది వస్తుంటారని వీరికి వెసులుబాటుగా ఉండేందుకు భువనగిరి న్యాయవాది, పూర్వ రోటరీ క్లబ్ అధ్యక్షులు పి. లింగారెడ్డి రెండు వీల్‌చైర్లను డొనేట్ చేసారని తెలిపి వారి ధాత్రుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన సీనియర్ సివిల్ జడ్జి ఉషశ్రీ, అదనపు సీనియర్ సివిల్ జడ్జి ఎస్.శ్యాంసుందర్, అదనపు జూనియర్ సివిల్ జడ్జి జి.కవిత, భువనగిరి న్యాయవాదుల సంఘం అధ్యక్షులు బి.హరినాథ్, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఎస్. జైపాల్, డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ జి. శంకర్, న్యాయవాదులు, ప్యానల్ లాయర్లు, పారా లీగల్ వాలంటీర్లు, భువనగిరి జిల్లా కోర్టు ఏఓ రాంకోటి, అదనపు జిల్లా కోర్టు ఏఓ రాఘవరావు పాల్గొన్నారు.



సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీని కలిసిన చెన్నరాజేశ్

నవతెలంగాణ-ఆలేరుటౌన్

సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైన జాన్‌వెస్లీని, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బండారు రవి కుమార్‌లను డీవైఎఫ్ఐ జిల్లా నాయకులు చెన్న రాజేశ్ శనివారం హైదరాబాదులో మర్యాద పూర్వకంగా కలిశారు.శుభాకాంక్షలు తెలియజేశారు.



ఘనంగా చలమల్ల కృష్ణారెడ్డి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ మండలపరిధిలోని దామెర గ్రామంలోని చలమల్ల కృష్ణారెడ్డి క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు చలమల్ల కృష్ణారెడ్డి జన్మదిన వేడుకలను శనివారం అభిమానులు ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ కేంద్రంలోని అమ్మా నాన్నా అనాధాశ్రమంలోని అనాధలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వా సుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీచేశారు. కృష్ణారెడ్డి అభిమానుల ఆధ్వ ర్యంలో క్యాంపు కార్యాల యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. అనంతరం క్యాంపు కార్యాలయంలో ఆయన కేక్ కట్‌చేసి, స్వీట్లు పంపిణీచేశారు. ఈ సందర్భంగా అభిమానులు కృష్ణారెడ్డిని గజమాల, శాలువాలతో సన్మానించి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కృష్ణారెడ్డి మాట్లాడుతూ అభిమానుల అండదండలతో కాంగ్రెస్‌లో ఉంటూ ముందుకు వెళ్తానన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ అధికార ప్రతినిధి దోడ శ్రీనివాస్‌రెడ్డి, చలమల్ల నర్సింహారెడ్డి, గూడూరు వెంకట్‌రెడ్డి, సురిగి నర్సింహాగౌడ్, పాలకూర నాగరాజు, సత్యనారాయణ, అరవింద్‌రెడ్డి, కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



మోత్కూరు మున్సిపల్ కమిషనర్‌గా సతీష్‌కుమార్

నవతెలంగాణ-మోత్కూర్

మోత్కూరు మున్సిపల్ నూతన కమిషనర్‌గా కే.సతీష్ కుమార్ శనివారం బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా సూర్యాపేటలో విధులు నిర్వ హించి ప్రమోషన్‌లో భాగంగా మోత్కూరు మున్సిపల్ కమిషనర్‌గా వచ్చారు.



సోమవారం ప్రజావాణి రద్దు

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

వరంగల్ ,ఖమ్మం, నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉన్న నేపథ్యంలో ఈ నెల 3 వ తేదీన నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం రద్దు చేయడంతో పాటు ఎమ్మెల్సీ ఎన్నికలు పూర్తయ్యే వరకు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరగదని కలెక్టర్ హనుమంతరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ విషయాన్ని జిల్లాలోని ప్రజలంతా గమనించి సహకరించాలని కోరారు.



3న కాంగ్రెస్ ముఖ్యకార్యకర్తల సమావేశం

నవతెలంగాణ-అడ్డగూడూరు

ఈనెల 3తేదీన మోత్కూరు మండల కేంద్రంలోని ఎల్ఎన్.గార్డెన్స్ లో ఉదయం 11 గంటలకు జరిగే కాంగ్రెస్ తుంగతుర్తి నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశానికి పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో తరలిరావాలని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వల్లంభట్ల పూర్ణచంద్రావు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, మాజీ సర్పంచ్ నారగోని అంజయ్యగౌడ్, అడ్డగూడూరు మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాచకొండ రమేష్ కోరారు. శనివారం అడ్డగూడూరు మండలకేంద్రంలో వారు విలేకర్లతో మాట్లా డారు. మోత్కూరు మండలఅధ్యక్షులు వంగాల సత్య నారా యణ అధ్యక్షతన జరిగే ఈ సమావేశానికి నియోజకవర్గంలోని ఆయా మండలాల మండల పార్టీ అధ్యక్షులు, ప్రజా ప్రతి నిధులు, మాజీ జెడ్పీటీసీలు, ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, సింగల్ విండోచైర్మెన్లు, డైరెక్టర్లు, ఆయా గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు, మహిళా విభాగం నాయకురాలు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ఎస్‌యూఐ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వల్లంభట్ల రవీంద్రావు, గూడేపు పాండు, బొమ్మగాని లక్ష్మయ్య, పట్టణ అధ్యక్షుడు పూలపల్లి సోమిరెడ్డి, ఉపాధ్యక్షుడు కడారి రమేష్, చేడే మహేందర్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బైరెడ్డి సందీప్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు చేడే అంబేద్కర్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మారిశెట్టి మల్లేష్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు కప్పల రాజేష్, మాజీ సర్పంచ్ మందరామచంద్రు, గ్రామశాఖ అధ్యక్షులు దురుసోజు రవీంద్రాచారి, కన్నెబోయిన లింగస్వామి, బాలశౌరి, రాచకొండ శ్రీను, రవి, నిమ్మల సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
ఆదివారం | ఫిబ్రవరి 02, 2025 | www.navatelangana.com

ఘనంగా శివ భక్త మార్కండేయ స్వామి జయంతి

నవతెలంగాణ-రామన్నపేట

శివ భక్త మార్కండేయ స్వామి జయంతి సందర్భంగా మండలంలోని సిరిపురం గ్రామంలోని శ్రీ శివ భక్త మార్కండేయ స్వామి దేవాలయంలో శనివారం నగర సంకీర్తన, శివాభిషేకం భక్తిశ్రద్ధలతో వైభవోతంగా నిర్వహించారు. గ్రామంలోని భక్తులు పాల్గొని ప్రత్యేకపూజలు చేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మెన్ రాపోలు విశ్వనాథం, నిర్మాణ కమిటీ చైర్మెన్ గుండు రాములు, మాజీ సర్పంచ్ అప్పం లక్ష్మీ నర్సు, మాజీ ఎంపీటీసీలు బడుగు రమేష్, పున్న వెంకటేశం, పద్మశాలి సంఘం అధ్యక్షులు జెల్ల శ్రీనివాసులు, గ్రామపెద్దలు పుర ప్రముఖులు, భజన భక్తులు పాల్గొన్నారు.



చంద్రబాబు కనుసైగల్లో కేంద్ర బడ్జెట్ ఏర్పడింది

దీరావత్ రవీంద్రనాయక్-బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు



బడుగు బలహీన వర్గాల ను విస్మరించి కార్పొరేట్ శక్తుల కోసం రాజకీయ ప్రయోజనాల నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కనుసైగల్లో నిర్మలా సీతారామన్ కేంద్ర బడ్జెట్ ఏర్పాటు చేసి ప్రకటించారు. రైతులను పూర్తిస్థాయిలో విస్మరించారు.

కేంద్ర బడ్జెట్ ...కార్పొరేట్ బడ్జెట్

కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు-శంకర్ నాయక్



కేవలం ఎన్నికల జరుగుతున్న రాష్ట్రాల కోసం కార్పొ రేట్ కార్పోరేట్ శక్తులకు అనుకూలంగా నిర్మల సీతారామన్ బడ్జెట్ ఏర్పడింది. తెలంగాణలో ప్రాజెక్టులకు రైతుల అభ్యున్నతి కోసం ఏమాత్రం చోటు లేదు. కేవలం బడా కంపెనీలను బతికించడం బడ్జెట్ రూపకల్పన జరిగింది.

అంకెల గారడి బడ్జెట్



- పేదోడికి మొండి చెయ్యి... కార్పొరేట్ కు పై చెయ్యి
- ఉద్యోగులకు కంటి తుడుపు చర్య..
- పంటలకు మద్దతు ధర కరువు.
- ప్రాజెక్టుల నిర్మాణానికి నిధుల ఊ సే లేదు..

నవ తెలంగాణ - నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

ఎన్నో అంచనాల నడుమ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వరుసగా ఎనిమిదో సారి పార్లమెంటులో బడ్జెట్ ప్రవేశపెట్టారు. ఈ బడ్జెట్ పేద బడుగు బలహీన వర్గాలకు నిరాశ మిగిల్చింది. కేవలం రాజకీయ ప్రయోజనాల కోసం అంకెల గారడి. చేసింది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో రైల్వే లైన్ కు ప్రతిపాదనలు ఉన్నప్పటికీ ఈ బడ్జెట్లో ఊ సే లేదు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులు దశాబ్దాలు పైబడి నిర్మాణానికి నోచుకోక నత్త నడకన సాగుతున్నాయి. మూసి నీటిని శుద్ధి చేసి ప్రజల ఆరోగ్యాలను కాపాడేందుకు ప్రక్షాళన చేస్తారని రైతులు ప్రజల ఎదురుచూస్తున్నారు. కేంద్రం నుంచి సహాయం అందుతుందని రాష్ట్ర ప్రభుత్వం ఎదురుచూస్తున్నప్పటికీ మొండి చెయ్యి మిగిలింది.

పేదోడికి మొండి చెయ్యి... కార్పోరేట్ కు పై చెయ్యి

ప్రతి ఇంట్లో కొనుగోలు చేసే నిత్యవసర వస్తువులు, గ్యాస్ పెట్రోలు, డిజిల్, రైతులకు అవసరమైన విత్తనాలు సబ్సిడీ అంశాలపై కేంద్ర బడ్జెట్ లో ప్రస్తావన లేదు . కేవలం కార్పొరే ట్ కంపెనీలు తయారు చేసే మొబైల్. మొబైల్ ఫోన్స్ ధరలు తగ్గుతాయి. మొబైల్ ఫోన్ బ్యాటరీ ఉత్పత్తిలో ఉపయోగించే మరో 28 రకాల వస్తువుల్ని కస్టమ్స్ సుంకాల నుంచి మినహాయింపు కలుగుతుందని పేర్కొన్నారు. ప్రజలు అత్యధికంగా సెల్ ఫోన్స్ వాడితే రీఛార్జ్ రూపంలో కార్పొరేట్ కంపెనీలకు లాభం జరుగుతుందని ఆ ర్థిక నిపుణులు. పేర్కొంటున్నారు.

ఉద్యోగులకు కంటి తుడుపు చర్య..

టాక్స్‌పేయర్లకు శుభవార్త అందించారు. రూ. 12 లక్షల వరకు ఆదాయంపై టాక్స్ చెల్లించాల్సిన పని లేదని చెప్పుకుంటూనే ఇప్పటివరకు ఉన్న రెండు లక్షల 50 వేల వరకు వార్షిక ఆదాయంను పెంచుతూ. నాలుగు లక్షల వరకు టాక్స్ చెల్లించాల్సిన అవసరం లేదని ఉద్యోగులకు కంటి తుడుపు చర్యగా ప్రకటించారు. నాలుగు లక్షల పైబడి ఉన్నవారు పర్సంటేజ్ వారిగా ఆదాయాన్ని చెల్లించాల్సిందే.

పంటలకు మద్దతు ధర కరువు.

రాష్ట్రంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యవసాయం గానికి పేరుగాంచింది. దేశంలో అత్యధికంగా వరి పండించిన రాష్ట్రంగా తెలంగాణ ఇప్పటికీ రికార్డు సృష్టించింది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 908,810 మంది రైతులు 26 లక్షల ఎకరాల లో పంట పండిస్తున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా లో వరి ,పత్తి పంట సాగు తో పాటు కంది కూరగాయలు పండ్ల తోటలు ఉన్నాయి. పంటలకు కేంద్ర సహాయంగా మద్దతు ధర గాని, పండ్ల పెంపకానికి సహకారం అందించే విధంగా బడ్జెట్లో పేర్కొనలేదు.

ప్రాజెక్టుల నిర్మాణానికి నిధుల ఊ సే లేదు..

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 280 కిలోమీటర్ల మేర ప్రవహిస్తున్న మూసి పరివాహక ప్రాంతం ప్రక్షాళనగానిజిల్లాలో నిర్మాణంలో ఎస్ ఎల్ బి సి, ఇతర సాగునీటి ప్రాజెక్టు ల కోసం బడ్జెట్లో పేర్కొనలేదు. సాగునీటి త్రాగునీటి కోసం బడ్జెట్లో ఎలాంటి ప్రస్తావన లేకపోవడం శోచనీయమని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఈ బడ్జెట్ ప్రకటనల తర్వాత కొన్ని వస్తువుల ధరలు తగ్గుతాయి.

1600 సి సి అంతకుమించి ఇంజిన్ కెపాసిటీ ఉన్న బైక్స్‌పై బేసిక్ కస్టమ్స్ డ్యూటీ ప్రస్తుతం ఉన్న 50 శాతం నుంచి 30 శాతానికి తగ్గించారు. దీంతో బైక్స్ ధరలు కూడా తగ్గనున్నాయి. ఇంకా 1600. సి సి మించని కెపాసిటీ ఉన్న మోటార్‌సైకిల్స్‌పై 50 శాతం నుంచి కస్టమ్స్ డ్యూటీని 40 శాతానికి తగ్గించారు. వీటి ధరలు కూడా తగ్గుతాయి.బడ్జెట్ తర్వాత తగ్గే వస్తువుల్లో మొబైల్ ఫోన్లు, బ్యాటరీలు, టీవీలు, ఎలక్ట్రిక్ వెహికిల్స్, వైద్య పరికరాలు, మన దేశంలో తయారైన దుస్తులు, చేనేత వస్త్రాలు, తోలు వస్తువులు వంటివి ఉన్నాయి. సముద్ర ఉత్పత్తులు, షిప్స్ తయారీకి సంబంధించిన ముడిపదార్థాల ధరలు కూడా తగ్గుతాయి.

ఇది కార్పొరేట్ల అనుకూల బడ్జెట్ - తెలంగాణ ఊసే లేని బడ్జెట్

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి



కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ 2025-26 సంవత్సరానికి ప్రవేశపెట్టిన బడ్జెట్ ఇది. బడా కార్పొరేట్లప్రయోజనాలను కాపాడే బడ్జెట్‌గా వున్నది. సామాన్య ప్రజలకు నేరుగా లబ్ధి కల్పించేందుకు ఎటువంటి ప్రసంగమూ, పథకంలేదు. వేతన జీవులను పెద్దఎత్తున సంతృప్తి పరుస్తామని చెప్పి ముష్టి వేసినట్లు ఊరట కల్పించారు. దేశ ప్రజల (కార్పొరేట్ల)బడ్జెట్ అని ప్రధాని మోడీ గొప్పలు చెప్పుకోవడం విడ్డూరంగా వున్నది. ప్రజా వ్యతిరేకంగా వున్న బడ్జెట్‌ను నిరసిస్తూ రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు తెలపాలని సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్రకమిటీ పిలుపునిస్తున్నది.రాష్ట్రంలో ఇద్దరు బీజేపీ మంత్రులు, 8మంది పార్లమెంట్ సభ్యులు వున్నప్పటికీ రాష్ట్రానికి రావాల్సిన నిధులనురాబట్టలేకపోయారు. రాష్ట్ర విభజన హామీలు గాలికొదిలేశారు. ఆదిలాబాద్లో సిసిఐ ఫ్యాక్టరీలు, రాష్ట్రంలో విమానాశ్రయాల ఏర్పాటుకు రైల్వేకోచ్ ఫ్యాక్టరీ, బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ, ఐఎఫ్ఎం, హైస్పీడ్ రైల్వే ట్రాక్ లకు నిధుల ఊసే లేదు. రాబోవుఎన్నికలను దృష్టిలో పెట్టుకొని కొన్ని రాష్ట్రాలకు మాత్రమే నిధులు కేటాయించారు. రు.50,65,345 కోట్లతో ప్రవేశపెట్టినకేంద్ర బడ్జెట్లో రు. 12,76,338 కోట్లు, అనగా 25.2 శాతం వడ్డీల చెల్లింపుకే కేటాయించారు. వ్యవసాయ రంగానికి గతం కన్నా రు.10వేల కోట్లు తగ్గించారు. ఎరువుల సబ్సిడీకి రు.11వేల కోట్లు తగ్గించారు. ప్రధాని మోడీ దేశంలో 25 కోట్ల మందిని దారిద్రరేఖకు ఎగువకు తెచ్చామని చెబుతూనే, 2029 వరకు 80 కోట్ల మందికి 5 కిలోల చొప్పున రేషన్ షాపులద్వారా ఉచిత బియ్యం పంపిణీ చేస్తామన్నారు. ఉపాధి హామి పథకానికి 2023-24లో 89,154 కోట్లు ఖర్చు చేయగా,ప్రస్తుత బడ్జెట్లో రు.86వేల కోట్లు మాత్రమే కేటాయించారు. దళిత, గిరిజనులకు బడ్జెట్, సబ్ క్రింద చేసినకేటాయింపులుఆ వర్గాల అభివృద్ధికి ఏమాత్రం ఉపయోగపడడం లేదు. ఈ వర్గాలకు కేటాయించిన నిధులను నోడల్ ఆఫీసర్ ద్వారాఆవాసాలు, రహదారులు, త్రాగునీరు, విద్య, వైద్య సౌకర్యాలు కల్పించినచో ఆ వర్గాల్లో కొంతమేరకైనా అభివృద్ధిజరుగుతుంది. దళితులకు 16శాతం కేటాయించాల్సి వుండగా, 5శాతం నిధులు మాత్రమే కేటాయించారు. గిరిజనులకు7శాతం నిధులు కేటాయింపునకు బదులు 2శాతం కేటాయించారు. విద్య, వైద్య రంగాలకు చాలా స్వల్పంగా కేటాయింపులు3శాతానికి లోపే కేటాయింపులు వున్నాయి.పారిశ్రామిక రంగం ఉత్పత్తికి బడ్జెట్ కేటాయింపులు పెంచాలి. కార్పొరేట్లకు పన్ను రాయితీలు, బ్యాంకుల అప్పులఎగవేతకు అవకాశం కల్పిస్తూ తయారు చేసిన ఈ బడ్జెట్ను పారిశ్రామిక, వ్యవసాయ అభివృద్ధికి అనుకూలంగా తీర్చిదిద్దాలి.వలసలను, ఆత్మహత్యలను నిరోధించే విధంగా బడ్జెట్ను రూపొందించాలని సిపిఐ(ఎం) డిమాండ్‌చేస్తున్నది.

కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు ఒరిగిందేమీ లేదు

- **సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండి జహంగీర్**

నవతెలంగాణ-భువనగిరి



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రానికి ఒరిగింది ఏమీ లేదు. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణపై బీజేపీ చూపిస్తున్న వివక్షను వ్యతిరేకిస్తూ జిల్లా వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలతో ప్రభుత్వాన్ని ఎండగట్టాలి. కేంద్రంలో నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ తెలంగాణ విభజన హామీలను విస్మరించి సమగ్రాభివృద్ధి కోసం తగిన నిధులు కేటాయించడంలోబీజేపీ కేంద్ర ప్రభుత్వం ఈ బడ్జెట్‌లో కూడా మొండిచేయి చూపింది.వ్యవసాయ రంగానికి గతం కన్నా పదివేల కోట్లు తగ్గించారు.ఎరువుల సబ్సిడీకి రూ.11 వేలకోట్లు తగ్గించారు. కార్మికుల కనీస వేతనం 26, రూపాయల పెంపు విషయం ఎక్కడ ప్రస్తావించలేదు. దళితులకు బడ్జెట్‌లో 16 శాతం కేటాయించాల్సి ఉండగా కేవలం 5 శాతం మాత్రమే గిరిజనులకు 7 శాతం కేటాయించాల్సి ఉండగా కేవలం రెండు శాతం మాత్రమే కేటాయించారు.తెలంగాణలో ఎంతో ప్రాధాన్యత కలిగిన మూసీ పునర్జీవానికి నిధుల కేటాయింపు ఊసే లేదు. బీజేపీ దాని మిత్ర రాష్ట్రాలను ఒక తీరుగా, ప్రతిపక్ష రాష్ట్రాలను ఒక తీరుగా చూడడం మోడీ ప్రభుత్వానికి అలవాటుగా మారింది. ఇది కేవలం సంపన్నుల బడ్జెట్ గానే ఉన్నది తప్ప సామాన్యులకు అనుకూలంగా లేదు. ప్రజావ్యతిరేక బడ్జెట్‌పై జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడ్తాం.

అంకెల గారడిలా కేంద్ర బడ్జెట్ : సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట



కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన బడ్జెట్ అంకెల గారడిలా ఉందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి అన్నారు. బడ్జెట్‌లో రైతాంగానికి ఎలాంటి భరోసా ఇవ్వలేదన్నారు. వ్యవసాయ రంగానికి రంగానికి నిధులు పెంచలేదన్నారు. రైతులు పండించిన పంటలకు మద్దతు ధర ఊసే లేదన్నారు. వ్యవసాయ అనుబంధ రంగాలకు ప్రాధాన్యత ఇవ్వలేదన్నారు. ఢిల్లీలో గత కొన్ని రోజులుగా రైతులు, రైతు నాయకులు నిరాహార దీక్ష చేస్తున్న రైతు వ్యతిరేక విధానాల పట్ల కేంద్రం తన వైఖరిని స్పష్టం చేయలేదని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రానికి బడ్జెట్ కేటాయింపులు తగిన ప్రాధాన్యత ఇవ్వలేదన్నారు. ఈ బడ్జెట్ లో కార్పొరేట్ శక్తులకు, పెట్టుబడిదారులకు పెద్దపీట వేశారని విమర్శించారు. విద్య, వైద్యం, ఉపాధి రంగాల ఊసే లేదన్నారు. సబ్సిడీలను పూర్తిగా తగ్గించి ప్రజలపై పన్నుల భారం మోపారని ఆరోపించారు. వ్యవసాయ రంగానికి 2 శాతం నిధులు మాత్రమే కేటాయించి చేతులు దులుపుకున్నారని విమర్శించారు.

గొర్రెలు, మేకలను అపహరిస్తున్న అంతర్ జిల్లాల ముఠా అరెస్టు

నవతెలంగాణ-ఆత్మకూరుఎం



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి,సైబరాబాద్ జిల్లాలలోని వివిధ గ్రామాలనుంచి గొర్రెలను, మేకలను దొంగలించె పేరు మోసిన అంతర్ జల్లాల దొంగల ముఠాను మండలంలోని కప్రాయపల్లి గ్రామం వద్ద పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తుండగా పట్టుబడ్డట్టు చౌటుప్పల్ ఏసీపీ మధుసూదన్ రెడ్డి తెలియజేశారు. శనివారం మండల కేంద్రంలోని స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఆయన అరెస్టుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. . జనవరి 22, 23 రాత్రి మండలంలోని కూరెళ్ల గ్రామంలో గొర్రెలు మేకలు అపహరణకు గురైనట్లు ఫిర్యాదు అందడంతో స్థానిక పోలీసులు మండలంలోని కప్రాయపల్లి గ్రామం వద్ద వాహనాలు తనిఖీ చేస్తున్న సమయంలో మారుతి సుజుకి బెలోనా (టీఎస్ 08 జిపి 2198) నెంబర్ గల కారును తనిఖీ చేయగా కారు వెనుక భాగంలో సీటును తొలగించబడి ఉంది.అంతేగాకుండా గొర్రెల, మేకల పేడ వేయగా వాటిని కడిగినట్లు ఉండడంతో అనుమానంతో కారులో ఉన్న వ్యక్తులను ప్రశ్నించగా వారి మాటలలో, కదలికలపై అనుమానం కలగడంతో నలుగురు నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. మరో ఇద్దరు నిందితులు పరారీలో ఉన్నారు.అరెస్టు చేసిన నలుగురు వ్యక్తులను విచారించగా వివిధ జిల్లాల్లో ఐదు దొంగతనాలు చేసినట్లు వారు అంగీకరించారు.పట్టుబడ్డ వారంతా వివిధ జిల్లాల్లో పలు ప్రాంతాల్లో మేకలను, గొర్రెలను, పశువులను అపారిస్తూ దొంగతనాలకు పాల్పడుతున్నారు.ఆపరించిన వాటిని వివిధ సంతలలో అమ్ముకుంటూ వచ్చిన డబ్బులతో జల్సాలకు పాల్పడుతున్నారు. పట్టుబడ్డ నిందితులలో ఒకరైన సంపంగి వెంకటేశం బావ బాలరాజు అక్టోబర్ 21న మేకలను అపహరిస్తూ పట్టుబడ్డాడు. దీంతో అతన్ని చర్లపల్లి జైలుకు తరలించారు.అతనికి రావుల శివతో జైలులో పరిచయం ఏర్పడింది. వేమిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, అమ్ములూరి విజయ ప్రసాద్ పలు ప్రాంతాల్లో మేకలను గొర్లను అపహరించినట్లుగా పలు పోలీస్‌స్టేషన్‌లో వారిపై కేసులు ఉన్నాయి. దొంగలించిన గొర్రెలను, మేకలను, పశువులను నల్లగొండ వద్ద ఒక వెంచర్‌లో రూముకు తరలించేవారు .అక్కడి నుంచి వివిధ సంతలకు (మార్కెట్ ల) తీసుకువెళ్లి అమ్మేవారు. వీరికి సంపంగి వెంకటేష్ అక్క సంపంగి శారద సహకరిస్తూ ఉండేది. పట్టుబడ్డ నిందితులు1 అనుమూల మండలం ఇబ్రహీం పేటకు చెందిన సంపంగి వెంకటేశం, నిందితుడు-2 హైదరాబాదులోని మియాపూర్‌లో ఆటో మెకానిక్ రావుల శివ, నిందితుడు 3 మునుగోడు మండలంలోని గూడపూర్ గ్రామం చెందిన వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, 4 ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పల్నాడు జిల్లా రియోద్దేదా గ్రామానికి చెందిన పెట్రోల్ బంక్ వర్కర్ అమ్ములూరి విజయ ప్రసాద్, నిందితుడు 5 అనుమూల మండలం ఇబ్రహీంపేట చెందిన సంపంగి వెంకటేష్ (వెంకన్న) కట్టుబడగా సంపంగి శారద కనుకుల నందిని పరారీలో ఉంది.పట్టుబడ్డ వారి నుంచి రూ.46 వేల నగదు, ఒక గొర్రె పిల్ల, మారుతి సుజుకి బలేనో, స్విఫ్ట్ వీఎక్స్ఐ రెండు కార్లు, ఒక మోటార్ సైకిల్, నాలుగు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. అంతర్ జిల్లాల ముఠాను పట్టుకున్న పోలీసులు శివచారి, రవితేజ, విజయ్, శరత్, లోకేష్‌లను ఏసీపీ అభినందిస్తూ రివార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో రామన్నపేట సీఐ ఎన్ వెంకటేశ్వర్లు, ఎస్సై ఎస్.కృష్ణయ్య, పోలీస్‌సిబ్బంది పాల్గొన్నారు.

కోఠారి కమిషన్ సిఫార్సులను పట్టింపు లేదు

ఆర్థిక వేత్త అక్కనిపల్లి మీనయ్య . నల్లగొండ క్లాక్‌టవర్



ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశ పెట్టిన కేంద్ర బడ్జెట్ మధ్య తరగతి వర్గానికి ఎంతో ఊరటను కలిగిస్తుందని, ఆదాయపు పన్ను 12 లక్షల వరకు లేదని పేర్కొనడం, లోక సభ చప్పట్లతో మారు మారుమ్రోగడం చూసాం. అయితే ఆదాయం 12 లక్షలు దాటితే, 4 లక్షల వరకే పన్ను ఉండదు. ఇప్పుడు ఈ పరిమితి 3 లక్షల వరకు ఉన్నది. వాస్తవానికి ద్రవ్యోల్బనాన్ని పరిగణలోనికి తీసుకొంటే ఈ పరిమితిని కనీసం 7 లక్షలకు పెంచడం సమంజసంగా ఉండేది.బడ్జెట్ కేటాయింపులు మిగతా రంగాలకు ఎలా ఉన్నా మానవ వనరులను పెంపొందించే విద్యా, వైద్యం కేటాయింపులు పరిశీలిస్తే ప్రభుత్వం వీటిపట్ల కపట ప్రేమ చూపుతున్నట్లు తెలుస్తుంది. మొత్తం బడ్జెట్ 50,65,345 కోట్లలో విద్యకు కేవలం 1,28,650 అంటే 2.54శాతం, ఆరోగ్యానికి 98,311 కోట్లు అంటే 1.94శాతం కేటాయించడం, అటు రాష్ట్ర ప్రభుత్వాలు, ఇటు కేంద్ర ప్రభుత్వం కోఠారి కమీషన్ సిఫార్సులను పట్టించుకున్న పాపాన పోవడం లేదు .

ప్రజావ్యతిరేక బడ్జెట్: వ్యకాస జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు



నవతెలంగాణ-సూర్యాపేట

పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజా వ్యతిరేక బడ్జెట్ అని, బడ్జెట్ కేటాయింపులలో రైతులకు, పేదలకు తీవ్ర అన్యాయం జరిగిందని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు అన్నారు. ఎన్నో సంవత్సరాలుగా వ్యవసాయ కార్మికులకు సమగ్ర శాసన చట్టం పార్లమెంట్ లో తీసుకురావాలని కోరుతున్న ఆ డిమాండ్‌ను బడ్జెట్ లో ప్రస్తావన లేదన్నారు. గ్రామీణ వ్యవసాయ కార్మికులలు ఆధారపడిన ఉపాధి హామీ పథకానికి నిధులు కేటాయింపులలో మొండి చేయి చూపారని పేర్కొన్నారు. ఉపాధి హామీలు పనిచేస్తున్న గ్రామీణ పేదలకు 100 రోజుల నుండి 200 రోజులకు ఉపాధి హామీ పనులు పెంచాలని, రోజు కూలి 600 ఇవ్వడం కోసం అదనపు నిధులు పెంచాలని డిమాండ్‌ను బడ్జెట్‌లో ప్రతిపాదనలు లేకపోవడం దురదృష్టకరమన్నారు. బడ్జెట్ లో కార్పోరేట్ శక్తులకు రాయితీలు ప్రతిపాదించారని అన్నారు. పేదలకు ఇచ్చే సబ్సిడీలకు ప్రాధాన్యత ఇవ్వలేదన్నారు. ప్రయివేటు విద్యా, ఉపాధి రంగాల్లో రాజ్యాంగబద్ధ రిజర్వేషన్లు అమలు చేయకుండా సామాజిక అసమానతలను, ఆర్థిక అసమానతలను ఏ విధంగా తగ్గించడానికి అవకాశం ఉందో దేశ ప్రజలకు వివరణ ఇవ్వాలని కోరారు.

మధ్య తరగతికి పెద్ద ఊరట: బ్యాంకింగ్ రంగ నిపుణులు :పెద్దిరెడ్డి గణేష్

నవతెలంగాణ-సూర్యాపేట



పార్లమెంటులో ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ పూర్తిగా మధ్యతరగతి, అల్ప ఆదాయ వర్గాల, పారిశ్రామిక వర్గాల, వ్యాపార వర్గాలను దృష్టిలో పెట్టుకొని బడ్జెట్‌ను రూపకల్పన చేసినట్లుగా ఉందని బ్యాంకింగ్ రంగ నిపుణులు పెద్దిరెడ్డి గణేష్ అన్నారు. ఇటీవల కాలంలో మధ్య, దిగువ తరగతి ప్రజల కొనుగోలు శక్తి బాగా దెబ్బతినడం, ఆమేరకు పారిశ్రామిక ఉత్పత్తులు తగ్గిపోయి జాతీయ స్థూల ఆదాయం ఆశించిన దానికన్నా తక్కువగా ఉండటంతో ఆర్థిక మంత్రి అత్యవసరంగా మధ్య తరగతి ప్రజల కొనుగోలు శక్తిని పెంచడానికి తీవ్రమైన కసరత్తు చేసినట్లు ఉందన్నారు. కానీ దేశ ప్రజల ఊహల్ని మించి 12 లక్షల ఆదాయం వరకు షరతులతో కూడిన పన్ను మినహాయింపు ఇవ్వటంతో దేశం యావత్తు ఆనంద వ్యక్తం చేస్తుందని పేర్కొన్నారు. ఈ చర్య ద్వారా మధ్యతరగతి ఆదాయ వర్గాల కొనుగోలు శక్తి, సేవింగ్స్ బాగా పెరుగుతాయన్నారు. ఈసారి మరో ముఖ్య విషయం సీనియర్ సిటిజన్స్ ఆదాయంపై ఆరు లక్షల వరకు పన్ను మినహాయింపు ఇవ్వడం అద్దె ఆదాయంపై టీడీఎస్ 30 వేల పరిమితి నుండి 50 వేల వరకు పెంచడం జరిగిందని తెలిపారు. వృత్తి నిపుణుల ఫీజులు కూడా 30 వేల నుండి 50 వేల వరకు టీడీఎస్ లేవన్నారు. ఏదేమైనా మారుతున్న ప్రపంచ ఆర్థిక వ్యవస్థల బాటలో భారీ సంస్కరణలకు దిగి బడ్జెట్ తన దిశ దశను మార్చుకోవటం ఆహ్వానించదగ్గ పరిణామం అన్నారు.

మధ్యతరగతి, వేతన జీవులకు ఊరట: ఆర్థిక సామాజిక విశ్లేషకులు :బడుగుల సైదులు

నవతెలంగాణ-కోదాడటౌన్



కేంద్ర బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యత, చిన్న తరహా మధ్యతరగతి పరిశ్రమల అభివృద్ధి, పెట్టుబడులు, ఎగుమతులు, వలసలను అరికట్టడంపై దృష్టి పెట్టడం జరిగిందని, పన్ను ఆదాయ ప్రాథమిక పరిమితి 3 నుండి 4 లక్షల వరకు పెంచడం, వార్షిక ఆదాయం 12 లక్షల మేరకు ఆదాయ పన్ను మినహాయింపు లభించడం, ఆదాయ పన్ను రేటు స్లాబులలో మార్పులు చేయటం, మధ్యతరగతి వేతన ఉద్యోగులకు భారీ ఊరట, ఉపశమనం కలిగించిందని ఆర్థిక సామాజిక విశ్లేషకులు బడుగుల సైదులు తెలిపారు. ఎల్సిడి, ఎల్ఈడి, బ్యాటరీలపై, 36 రకాల దీర్ఘకాలిక వ్యాధుల మందులపైన దిగుమతి సుంకాల తగ్గింపు, మధ్య తరగతి ప్రజలకు ఇళ్ల కేటాయింపు, గిగ్ వర్కర్ల ఆరోగ్య బీమా పథకం ప్రయోజనకరమైనవన్నారు. జీఎస్టీలో మార్పులు జరిగి, ధరలు తగ్గు ముఖం పట్టినప్పుడే సామాన్య మధ్యతరగతి జీవులకు వాస్తవ సంక్షేమం జరిగినట్లు. వికసిత్ భారత్ లక్ష్యసాధన వైపు ఆర్థిక వృద్ధిని పరుగులెత్తించడంలో బడ్జెట్ కేటాయింపులు అనేవి వాస్తవ ఆచరణను బట్టి ఫలితాలు ఉంటాయి.

ఉపాధి హామీకి మొండిచేయి చూపిన బడ్జెట్

- **వ్యకాస జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహా**

నవతెలంగాణ-భువనగిరి



కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రూ.50, 65,345 లక్షలకోట్ల బడ్జెట్‌లో గ్రామీణ పేదలకు రాయితీలను కట్ చేసి బడా కార్పొరేట్లకు రాయితీలను ఇచ్చింది. పేదలకు, రైతాంగానికి సబ్సిడీలను తగ్గించడానికి నిరసిస్తూ, వ్యతిరేకిస్తూ జిల్లా వ్యాప్తంగా రేపు అన్ని కేంద్రాలలో బడ్జెట్ పత్రాలను దగ్ధం చేయాలి. ప్రజల కొనుగోలు శక్తిని పెంచే గ్రామీణ ఉపాధి హామీ పనికి గత సంవత్సరం కేటాయించిన రూ.86 వేల కోట్లను మాత్రమే బడ్జెట్‌లో చూపింది.ఆహార భద్రతకు పెద్ద ఎత్తున కోత విధించిందని గత సంవత్సరం బడ్జెట్‌లో రూ. 2.75 కోట్లు కేటాయించగా ఈ బడ్జెట్‌లో రూ.2.4 కోట్లకు కుదించింది.ఇది దేశంలో ఉన్న 24 కోట్ల రేషన్ కార్డుల లబ్ధిదారులకు కోలుకోలేని దెబ్బ తగిలిందని ఆవేదన వెలిబుచ్చారు. యూరియా సబ్సిడీని గత బడ్జెట్లో 1.19 లక్షల కోట్లు కేటాయించిన ప్రభుత్వం 1.18 లక్షల కోట్లకు కుదించిందని, ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద పేదలకు ఇండ్ల నిర్మాణం చేయడానికి గత బడ్జెట్‌లో రూ.54,500 కోట్లు కేటాయించిన ప్రభుత్వం రూ.32,486 కోట్లకు కుదించింది.ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ కేటాయింపులు, సంక్షేమ విద్యార్థుల స్కాలర్‌షిప్‌లు,ఫీజురీయాంబర్స్‌మెంట్, సామాజిక పింఛన్లు, అంగన్వాడీ కేంద్రాలకు నిధుల కేటాయింపు వంటి వాటి ఊసే లేదు.లగ్రామీణ రక్షిత మంచినీటి సరఫరాకు గత బడ్జెట్‌లో రూ. 70 వేల కోట్లు కేటాయించిన ప్రభుత్వం ఈసారి రూ.67 వేల కోట్లకు కుదించింది.మరొక పక్క ప్రభుత్వ భూములు అమ్మకం ద్వారా రూ.10 లక్షల కోట్లను ఆదాయం సమకూర్చుకుంటామని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రకటించడం ఆందోళన కలిగించే అంశం.ఈ ప్రతిపాదనలను వెనక్కి తీసుకొని, సంక్షేమానికి అధిక నిధులు కేటాయించాలి.

కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక బడ్జెట్ ఆర్థిక సంస్కరణల కొనసాగింపే 2025-26 బడ్జెట్

- **సీఐటీయూ కల్లూరు మల్లేష్ జిల్లా ప్రధాన కార్యదర్శి**

నవతెలంగాణ-భువనగిరి



రూ.50,65,345 కోట్లతో 2025-26 కేంద్ర బడ్జెట్‌ను శనివారం ఆర్థికమంత్రి నిర్మాలా సీతారామన్ పార్లమెంట్‌లో ప్రవేశపెట్టింది. గత బడ్జెట్ కంటే సుమారు రూ.3 లక్షల కోట్లు ఈ బడ్జెట్లో అదనంగా కేటాయించినా జిడిపి లోటు 4.4%గా చూపడం ఆర్థిక వ్యవస్థపై ప్రతికూల ప్రభావం పడనున్నదని సిఐటియు రైతు వ్యవసాయ కార్మిక సంఘాల రాష్ట్ర కమిటీలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఈ బడ్జెట్లో ఫిస్కల్ రెవెన్యూ లోటు రూ.15,68,936 కోట్లు కాగా నికర లోటు రూ.5,23,246 కోట్లు, మొత్తం బడ్జెట్‌లో మార్కెట్ అప్పులు రూ.11,53,834 కోట్లు, ఇతర అప్పులు రూ.15,66,452 కోట్లు, మొత్తం అప్పులు రూ.27,20,286 కోట్లుగా ప్రతిపాదించడం ప్రస్తుత ఆర్థిక సంక్షోభపరిస్థితుల్లో మన ఆర్థిక వ్యవస్థపై ప్రతికూల ప్రభావం పడనున్నది.ఈ నేపథ్యంలో 2025-26 కేంద్ర బడ్జెట్‌ను తెలంగాణ రాష్ట్రంలోని కార్మిక, రైతాంగ, వ్యవసాయ కార్మికులు తీవ్రంగా వ్యతిరేకించాలని పిలుపునిస్తున్నాయి.ఈ బడ్జెట్ ప్రతిపాదనలకు వ్యతిరేకంగా ఫిబ్రవరి 1, 2, 3వ తేదీల్లో సీఐటీయూ, తెలంగాణ రైతు సంఘం, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో అన్ని జిల్లా కేంద్రాల్లో జరిగే నిరసన కార్యక్రమాల్లో కార్మికులు, రైతాంగం, వ్యవసాయ కార్మికులు వేలాదిగా పాల్గొనాలి..సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల్లో ఉపాధి కల్పన, కార్మిక భద్రతకు సంబంధించిన అంశాలు ఈ బడ్జెట్లో ప్రతిపాదించకపోవడం అన్యాయం. విభజన హామీ చట్టంలోని అంశాలను తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ 10 సం॥ల తర్వాత కూడా పరిష్కరించే చర్యలు తీసుకోకపోవడం మోసం. అసంఘటిత కార్మికుల సంక్షేమం వంటి అంశాలను ఈ బడ్జెట్‌లో ప్రస్తావించకపోవడం కార్మిక వ్యతిరేక చర్య.

రైతు పేద మధ్యతరగతి వర్గాలకు వ్యతిరేక బడ్జెట్:సీపీఐ నల్లగొండ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం

నవతెలంగాణ- నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి



కేంద్ర ప్రభుత్వము ప్రవేశపెట్టిన బడ్జెట్ రైతు సామాన్య పేద వర్గాలకు వ్యతిరేకమైన బడ్జెట్ ఈ బడ్జెట్లో తెలంగాణ విభజన అంశాలు గాని తెలంగాణ సంబంధించిన ప్రాజెక్టు గానీ ఎలాంటి కేటాయింపులు లేవు. కేవలం ఎన్నికలు ఉన్న బీహార్ రాష్ట్రం తప్ప లితెలంగాణ రాష్ట్రానికి గుండు సున్నలి గత కొన్ని రోజులుగా రైతులు పండించే పంటలకు మద్దతు ధరల కోసం దేశవ్యాప్తంగా రైతంగం పోరాటం చేస్తుంటే కనీసం ఎంఎస్‌పి (పంటలకు మద్దతు ధర) బడ్జెట్లో పేర్కొనలేదు. బడ్జెట్లో నిరుద్యోగ సమస్య పరిష్కారాన్ని పేర్కొనలేదు .



ఆర్థిక వృద్ధికి ఊతమివ్వని బడ్జెట్: టి.నర్సింహమూర్తి, టీఎస్ యూటీఎఫ్ జిల్లా నాయకులు, నకిరేకల్

నవతెలంగాణ- నకిరేకల్

ద్రవ్యోల్బణం దెబ్బకు విలవిల్లాడుతున్న మధ్యతరగతి ప్రజానీకానికి ఉపశమాన్ని కలిగించే చర్యలేమి ఈ బడ్జెట్ లో తీసుకోలేదు. ఒకవైపు ద్రవ్యోల్బణం, మరోవైపు రూపాయి మారకపు విలువ పతనం, వృద్ధిరేటు అంచనాలకు మించి క్షీణించడం, ఈ ఆర్థిక సంవత్సరంలో జిడిపి వృద్ధి 6.4 శాతానికి పరిమితమవుతుందన్న ముందస్తు అంచనాలు ఆర్థిక మందగమనాన్ని సూచిస్తున్న జిడిపి వృద్ధి కోసం మౌలిక సదుపాయాల కల్పన కొరకు కేటాయింపులు ఏమి లేవు. మధ్య తరగతి ప్రజలకు ఊరటనిచ్చి వారి వినియోగ సామర్థ్యాన్ని పెంచేందుకు చర్యలేవీ లేవు. రుణ భారాన్ని తగ్గిస్తామని, ఆర్థిక క్రమశిక్షణ తీసుకొస్తామన్న హామీలు నీటి మూటలాగే మిగిలిపోయాయి.

5

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ, సూర్యాపేట యాదాద్రిభువనగిరి

ఆదివారం | ఫిబ్రవరి 02, 2025 | www.navatelangana.com

రాష్ట్రస్థాయి కబడ్డీ క్రీడోత్సవాలను ప్రారంభించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-అడ్డగూడూరు

మండల పరిధిలోని రేపాక (డి) గ్రామంలో యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించే రాష్ట్రస్థాయి కబడ్డీ క్రీడోత్సవాలను ఎమ్మెల్యే శనివారం మందుల సామేలు ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడలు మానసికోల్లాసానికి, నైపుణ్యాన్ని వెలికితీయడానికి ఉపయోగపడ తాయన్నారు. గ్రామీణ ప్రాంతాలలో క్రీడలు అంటే బాగా ఇంట్రెస్ట్‌తో ఆడేవాళ్లని, అదే ఉత్సాహంతో క్రీడల్లో పాల్గొనాలని క్రీడాకారులకు విజ్ఞప్తి చేశారు. మానసికోల్లాసానికి క్రీడలు ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌మండల అధ్యక్షులు పోలే బోయిన లింగయ్యయాదవ్, గ్రామశాఖ అధ్యక్షులు చిప్పలపల్లి పరుశరాములు, మోత్కూర్ మార్కెట్ కమిటీ వైస్‌చైర్మెన్ లింగాల నర్సిరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ ధైద పురుషోత్తం రెడ్డి, సింగిల్ విండో చైర్మెన్ నిరంజన్‌రెడ్డి, వైస్‌చైర్మెన్ చెడే చంద్రయ్య, ఇటికాల చిరంజీవి, పాశం సత్యనారాయణ, మార్కెట్ డైరెక్టర్ చిత్తలూరు సోమన్న, విద్యాసాగర్, నిర్వహణ కమిటీ సభ్యులు శ్రీకాంత్, పరశురాములు, యాదగిరి, లక్ష్మణ్, మహేష్, శేఖర్, పాల్గొన్నారు.

మహనీయుల విగ్రహాలకు ముసుగులు..! నాయకులకు కలర్‌ఫుల్ కటౌట్‌లు ?



- ఇదేం ఎన్నికల నిబంధన ?
- నల్లగొండలో వెలసిన ఫ్లెక్సీలు

-ఎండి సాదత్ అలి-
నవతెలంగాణ ఉమ్మడి జిల్లా స్టాఫ్ రిపోర్టర్

శాసన మండలి ఎన్నికలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

- ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలి
- ఫిబ్రవరి 3 నుంచి ఫిబ్రవరి 10 వరకు నామినేషన్ల స్వీకరణ- రాష్ట ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి

నవ తెలంగాణ -నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

శాసనమండలి సభ్యుల ఎన్నికలు సజావుగా జరిగేలా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి ఆదేశించారు. శనివారం ఆయన హైదరాబాద్ నుండి టీచర్స్, గ్రాడ్యుయేట్‌ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వరంగల్-ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ స్థానానికి ఎన్నికల కమిషన్ షెడ్యూల్ విడుదల చేసిందని , ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో ఎన్నికలు జరిగే జిల్లాల వ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తనా నియమావళి కట్టుదిట్టంగా అమలు చేయాలని, 24 గంటలు , 48 గంటలు, 72 గంటలలో తీసుకోవాల్సిన చర్యల పై రిపోర్ట్ అందించాలని సిఈఓ అన్నారు. వరంగల్-ఖమ్మం- నల్గొండ, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నిక నియోజకవర్గ పరిధిలో రాజకీయ పార్టీలకు సంబంధించి మోర్డింగులు, గోడ రాతలు, జెండాలు, ప్రకటనలు తొలగించాలని, ఎన్నికల ప్రవర్తనా నియమావళి, నిబంధనలను పూర్తి స్థాయిలో అమలు చేయాలని అన్నారు.శాసనమండలి ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ ఈ నెల 3 న విడుదల చేయడం జరుగుతుందని , ఈ నెల 3 నుంచి 10 వరకు నామినేషన్ల స్వీకరణ, 11న స్క్రూటినీ, 13 లోపు ఉపసంహరణ గడువు ఉంటుందని, 27న పోలింగ్ జరుగుతుందని, మార్చి 3న ఓట్ల లెక్కింపు ఉంటుందని తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి తుది ఓటర్ల జాబితా తయారు చేయాలని, పెండింగ్ లో ఉన్న టీచర్స్, పట్టభద్రుల ఓటరు



దరఖాస్తులను పరిశీలించి ఈ నెల 7 లోపు పరిష్కరించాలని సీఈఓ అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ప్రతి జిల్లాలో ఎంసిఎంసి కమిటీలను వెంటనే ఏర్పాటు చేసి పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియా, సామాజిక మీడియాలలో వచ్చే ప్రసారాలను పరిశీలించాలన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు కట్టుదిట్టంగా జరగాలని, ఎక్కడా ఎటువంటి అలసత్వం ఉండటానికి వీలు లేదని అన్నారు. పోలింగ్ కేంద్రాలను పరిశీలించి అక్కడ అవసరమైన వసతులు కల్పించాలని, ఫిబ్రవరి 27న ఉదయం 8 నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా అవసరమైన ఏర్పాట్లు చేసి సన్నద్ధంగా ఉండాలన్నారు. ఈ పుల 3 నుంచి ఫిబ్రవరి 10 వరకు నామినేషన్ ప్రక్రియ పక్కాగా నిర్వహించాలని, ఉమ్మడి ఖమ్మం -వరంగల్ -నల్గొండ టీచర్స్ స్థానానికి సంబంధించిన నామినేషన్ నల్గొండ కలెక్టరేట్లో స్వీకరించడం జరుగుతుందని, దీనికి అనుగుణంగా అక్కడ అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ సంబంధిత జిల్లా అధికారులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ ఆదేశాల మేరకు ఉమ్మడి వరంగల్-ఖమ్మం- నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నియోజకవర్గ ఎన్నికలకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని, సోమవారం నుండి స్వీకరించనున్న నామినేషన్ల స్వీకరణకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని, అన్ని నోడల్ బృందాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. బ్యాలెట్ బాక్సులు, ఎన్నికల సిబ్బందికి శిక్షణ తదితర అంశాలపై ఆమె సూచనలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ మిత్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

సూర్యాపేట కలెక్టరేట్‌లో.. కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ మాట్లాడుతూ.. సూర్యాపేట జిల్లాలో మొత్తం 2,682 ఉపాధ్యాయ నియోజకవర్గ ఓటర్లు ఉన్నారని. ఎన్నికల ప్రవర్తన నియమావళికు సంబంధించిన నిబంధనలను కట్టుదిట్టంగా అమలు చేస్తున్నామని అన్నారు. సూర్యాపేట జిల్లాలో మొత్తం 23 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని, ఎన్నికలకు జంబోబాక్సులు, పెద్ద బాక్సులు సిద్ధంగా ఉన్నాయన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ పి రాంబాబు, ఎలక్షన్ సెల్ సూపర్డెంట్ శ్రీనివాస రాజు, ఏఓ సుదర్శన్ రెడ్డి, వేణు పాల్గొన్నారు.

భువనగిరికలెక్టరేట్‌లో... కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళికు సంబంధించిన నిబంధనలను కట్టుదిట్టంగా అమలు చేస్తున్నామని తెలిపారు. ఉపాధ్యాయులకు జిల్లాలో మొత్తం 17 మండలాలకు 17 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఎలక్షన్స్ సెల్ సూపరింటెండెంట్ శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా విద్యా శాఖ అధికారి సత్యనారాయణ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

పెయింటర్స్ వర్కర్స్‌కు టూ వీలర్ సౌకర్యం కల్పించాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వేంకటేశ్వర్లు



నవతెలంగాణ-సూర్యాపేట

ఎంతో ఎత్తైన భవనాలకు రంగులు దిద్దే కార్మికులకు కేంద్ర ప్రభుత్వం వారి సంక్షేమానికి నిధులు కేటాయించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వేంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం స్థానిక సీఐటీయూ కార్యాలయంలో జరిగిన సీఐటీయూ అనుభంద పెయింటర్ కార్మికుల నూతన కమిటి సభ్యుల అభినందన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. భవన నిర్మాణ రంగం లో పని చేస్తున్న పెయింటర్స్ కార్మికులకు ప్రమాద భీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. జిల్లాలో దాదాపు వేలాది మంది కార్మికులు రోజువారీగా రంగులు దిద్దే పనికి అన్నీ ప్రాంతాలకు వెళుతున్నారనీ పెరిగిన ధరలు వల్ల రోజువారీ కూలీ వారీ కుటుంబానికి ఏ మాత్రం కూడా సరిపోవడం లేదన్నారు.వారికి వయస్సుతో నిమిత్తం లేకుండా ఫించన్ సౌకర్యం కల్పించాలని కోరారు. ప్రమాదంలో చనిపోయిన కుటుంబాలకు చెందవలసిన ఎక్స్ గ్రేషియా సవంత్సరాలు దాటిన బాధిత కుటుంబాలకు అందడం లేదన్నారు. ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పెయింటర్ కార్మికులకు అందజేయాలని కోరారు.ఇంటి స్థలాలు ,ఇందిరమ్మ, ఇళ్లు, ప్రభుత్వ రుణ సాచికర్యం కల్పించాలని పేర్కొన్నారు. అనంతరం నూతన కమిటి నీ ఎన్నుకున్నారు. అధ్యక్షులు గా కనుకు మార్క్, ప్రధాన కార్యదర్శిగా మొండి కత్తి లింగయ్య, ఉపాధ్యక్షులు గా శివ రాత్రి వెంకన్న, కోశాది కార్యదర్శిగా శివ కృష్ణ లు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, వీరాస్వామి, లల్లి, సుధాకర్, నాగేష్ పాల్గొన్నారు.

వంట కార్మికులను విధుల్లోకి తీసుకోవాలి



- కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి పాలడుగు నాగార్జున

నవ తెలంగాణ -క్లాక్ టవర్

దళితులు అనే నెపంతో మధ్యాహ్న భోజన వంట కార్మికులను తొలగించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని ముగ్గురు దళిత మహిళలను తక్షణమే విధుల్లోకి తీసుకోవాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా కార్యదర్శి పాలడుగు నాగార్జున డిమాండ్ చేశారు. శనివారం స్థానిక నల్లగొండ పట్టణంలోని దొడ్డి కొమురయ్య భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మునుగోడు మండలం కొంపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనం వంట చేసేటటువంటి ముగ్గురు దళిత మహిళా కార్మికులను దళితులు అనే నెపంతో తొలగించడం ముమ్మాటికి కుల వివక్షే అని అన్నారు.మధ్యాహ్న భోజన కార్మిక సంఘం సంబంధిత పాఠశాలకు వెళ్లి సమగ్రమైనటువంటి పరిశీలన చేయగా అక్కడ బోధించేటువంటి ఉపాధ్యాయులకు మధ్యాహ్న సమయంలో బాయిల్డ్ ఎగ్ ఇవ్వడం లేదనే కారణంతో అక్కడ విద్యార్థులను,విద్యార్థుల తల్లిదండ్రులను ఉసిగొల్పి దళిత మహిళలకు భోజనం సక్రమంగా వండటం రావడం లేదని ఫిర్యాదు చేయించి విధుల నుండి తొలగించడం జరిగిందన్నారు.అమ్మా ఆదర్శ కమిటీ చైర్మన్, అక్కడ లబ్ది పొందాలని నేపముతో ఉన్న మరికొందరు మరియు అక్కడ ఉపాధ్యాయులు కలిసి అక్రమంగా దళిత మహిళలను విధుల నుంచి తొలగించారన్నారు.గత 18 సంవత్సరాలుగా పనిచేస్తున్న వారిని తొలగించిన వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని నమోదు చేసి సమగ్రమైన విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఆకారపు నరేష్, జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్, మధ్యాహ్న భోజన కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పోలే బాధిత దళిత మహిళలు బోయపర్తి అంజమ్మ, బోయపర్తి సుజాత బోయపాటి సుగుణమ్మ పాల్గొన్నారు.

వికలాంగులకు ఆర్థిక ప్రోత్సాహక పథకం

నవ తెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

వికలాంగుల వయోవృద్ధుల సంక్షేమ శాఖ, హైదరాబాదు కార్యాలయం ఆదేశాల మేరకు వికలాంగులకు ఆర్థిక ప్రోత్సాహక పథకం (ఎకనామిక్ రిహాబిలిటేషన్ స్కీం) కింద జిల్లాలో గల దివ్యాంగులకు జీవనోపాధి అవకాశాలను కల్పించడం జరుగుతుందని కె.నరసింహ రావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పథకం కింద బ్యాంకు లింకేజీ లేకుండా నేరుగా రూ.50వేల సబ్సిడీతో జిల్లాకు 24 యూనిట్లు మంజూరు చేయడం జరిగినది అని తెలిపారు. 100 శాతం రాయితీతో 50 వేల చొప్పున కావున అర్హులైన వికలాంగులు tgob-mms.cgg.gov.in వెబ్ సైట్ నందు దరఖాస్తు తేదీని ఈ నెల 12 వరకు పొడిగించడం జరిగింది అని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ పథకానికి కావలసిన అర్హతలు: కనీసం దివ్యాంగత్వం 40 శాతం పైన ఉండాలి, 21 నుండి 55 సంవత్సరాల వయసు ఉండాలి, ఆదాయ పరిమితి రూ.1.5 లక్షలలోపు గ్రామీణ ప్రాంతాలలో, పట్టణ ప్రాంతాలలో 2 లక్షలులోపు ఉన్నవారు అర్హులు అని తెలిపారు. అభ్యర్థులు గత 5 సంవత్సరాలలో వికలాంగుల సంక్షేమ శాఖ, మరే ఇతర శాఖ లేదా ఏదైనా ప్రభుత్వ సంస్థ నుండి సబ్సిడీ పొంది ఉండకూడదు అని పేర్కొన్నారు. జిల్లా స్థాయి సెలెక్ట్ కమిటీ ద్వారా అర్హులైన వికలాంగులను సెలెక్ట్ చేసి మంజూరు చెయ్యటం జరుగుతుంది అని తెలిపారు.

నేడు బీసీ రాజకీయ యుద్ధభేరి సభ

నవతెలంగాణ-నూతనకల్

నేడు వరంగల్‌లో ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీలో జరిగే బీసీ రాజకీయ యుద్ధభేరి సభను విజయవంతం చేయాలని బీసీ సంఘం జిల్లా నాయకులు దరిపల్లి వీరన్న, పసుల అశోక్ యాదవ్ పిలుపునిచ్చారు. శనివారం మండల పరిధిలోని మిర్యాలలో మాట్లాడుతూ బీసీలకు జనాభా ప్రాతిపదికన చట్టసభలో రాజకీయంగా అవకాశం కల్పించాలని కోరుతూ నిర్వహించే బీసీ రాజకీయ యుద్ధభేరి సభకు బీసీ విద్యార్థులు మేధావులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీసీ సంఘం జిల్లా నాయకులు, ఆనంతుల శ్రీను,వేల్పుల ఉదయ్ ,వేల్పుల రఘు,యమగాని వెంకన్న, రాచకొండ ఎల్లయ్య, చలిగంటి శ్రీశైలం, పాడేటి ప్రదీప్, సీత నరేష్, గుండెబోయిన మధు, చలిగంటి మల్లయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ జిల్లా 45 వ మహాసభలను జయప్రదం చేయండి



నవతెలంగాణ-నార్కట్‌పల్లి

ఫిబ్రవరి 17, 18తేదీల్లో నల్గొండలో జరిగే ఎస్ఎఫ్ఐ జిల్లా 45వ మహాసభలను విజయవంతం చేయాలని ఆ సంఘం నల్గొండ జిల్లా సహాయ కార్యదర్శి ముస్కు రవీందర్ అన్నారు శనివారం మండలకేంద్రంలోని ప్రభుత్వ కళాశాలలో కరపత్రాలను విడుదల చేసి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు. విద్యరంగ సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ఈ మాసభకు విద్యార్థులు, మేధావులు ,యువత భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు అరుణ్ తేజ అన్వేష్, హరీష్,అనిల్ ఉపేందర్ తరుణ్ వంశీ సందీప్ మధు తదితరులు పాల్గొన్నారు.

సోమవారం ప్రజావాణి రద్దు: కలెక్టర్

నవ తెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

వరంగల్-ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉన్న నేపథ్యంలో ఫిబ్రవరి 3న నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నిక పూర్తయ్యేవరకు నిర్వహించడం జరగదని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని ప్రజలందరు ఇట్టి విషయాన్ని గమనించి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి ఫిర్యాదులు సమర్పించే నిమిత్తం సూర్యాపేట జిల్లా కేంద్రానికి రావద్దని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు పూర్తయిన తర్వాత యధావిధిగా ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

యువత క్రీడల్లో రాణించాలి

నవతెలంగాణ- చిట్యాల

యువత క్రీడల్లో రాణించి రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని నార్కట్‌పల్లి సిఐ కె. నాగరాజు అన్నారు. చిట్యాల పట్టణ కేంద్రంలోని శనివారం గ్రీన్ గ్రో పాఠశాలలో ఉమ్మడి నల్లగొండ జిల్లా సబ్ జూనియర్ బాల బాలికల త్రో బాల్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారుల ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా చిట్యాల లైన్స్ క్లబ్ వారు తయారు చేసిన పులిహోర ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ చిట్యాల అధ్యక్షుడు జనగాం రవీందర్, ప్రధాన కార్యదర్శి రేగుల గడ్డ నరసింహ, కొల్లూరు శ్రీకాంత్, పాటి మాధవరెడ్డి, కర్ణాకర్ ,సతీష్, వేణుగోపాల్ రెడ్డి ,భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నల్గొండ పట్టణ అభివృద్ధిపై చర్చకు సిద్ధమా ?

నవతెలంగాణ -క్లాక్ టవర్

నల్లగొండ పట్టణ అభివృద్ధి అమరవీరుల స్థూపం వద్ద చర్చకు సిద్ధామా అని బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు కట్ట శ్రీనివాస్ కాంగ్రెస్‌కు సవాల్ విసిరారు. శనివారం నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి పై మున్సిపల్ మాజీ చైర్మెన్‌మందడి సైదిరెడ్డి పై చేసిన వ్యక్తిగత విమర్శలను తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. వారు వెంటనే తమ వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని క్షమాపణ చెప్పాలని, లేకుంటే రాబోయే రోజుల్లో తగిన గుణపాఠం చెప్తామని ,వారు తీవ్ర పరిణామాలు ఎదుర్కోవలసి వస్తుందని హెచ్చరించారు. రాష్ట్రంలోనె అతి చిన్న వయసులో మున్సిపల్ చైర్మన్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన సైదిరెడ్డి స్థానిక శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి సహకారంతో నల్లగొండలో నందనవనంగా తీర్చిదిద్దారని.. 1350 కోట్ల రూపాయల అభివృద్ధి పనులు సాధించారని తెలిపారు. మొన్నటిదాకా సైదిరెడ్డి వెంట కార్లో తిరిగి మున్సిపాలిటీలో అనేక కాంట్రాక్టు పనులు చేసి, నమ్మించి పార్టీకి ద్రోహం చేసి, ఇవాళ సైదిరెడ్డి గురించి అతను మాట్లాడటం హాస్యాస్పదమన్నారు. ఇవాళ ఆ వ్యక్తిని చేరదీస్తున్న కాంగ్రెస్ నాయకులకు తిరిగి అతను అదే విధంగా నమ్మకద్రోహం చేయడం ఖాయమని కాంగ్రెస్ నాయకులు గుర్తుంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు బొమ్మరబోయిన నాగార్జున, పట్టణ అధ్యక్షులు అంబటి ప్రణీత్, కార్యదర్శి కందుల సంపత్ కుమార్ , నిజాం కాలేజీ మాజీ అధ్యక్షులు జాన్ ప్రేమ్ యువజన నాయకులు అనిల్ నాయక్, పురుషోత్తం యాదవ్, కత్తుల జయ చందన్ మైనార్టీ నాయకులు ఉబేద్, రాజన్ యాదవ్, బాలాజీ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రాల్లోనే నాణ్యమైన పౌష్టికాహారం

నవతెలంగాణ- పెద్దవూర

అంగన్వాడీ కేంద్రాలలోనే నాణ్యమైన పౌష్టికాహారం అందిస్తున్నామని అనుముల ప్రాజెక్టు మహిళాశిశు సంక్షేమ చలకుర్తి సెక్టార్ సూపర్ వైజర్ గౌసియా బేగం అన్నారు. శనివారం మండలం లోని చింతపల్లి అంగన్వాడీ కేంద్రం లో టీచర్లుకు నిర్వహించిన సెక్టారు సమావేశంలో తెలిపారు. ఈసందర్భంగా టీచర్ల రిజిస్టర్లు పరిశీలించి మాట్లాడారు.అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు పూర్వ ప్రాథమిక విద్య అందిస్తున్నామని తెలిపారు. చిరుధాన్యాలను తప్పనిసరిగా మహిళలందరూ స్వీకరించి ఆరోగ్యంగా ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో టీచర్లు అంజమ్మ నారాయణమ్మ, రమణ, పద్మ, శారద, లక్ష్మి, శాంతమ్మ, ఉమ,యాదమ్మ వరలక్ష్మి, ఉమ, వాణి,బుచ్చమ్మ, నీలామంగమ్మ శారద, లక్ష్మి, గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకులు ఓర్వలేక నాపై ఆరోపణలు

- దమ్ము, ధైర్యం ఉంటే ప్రజాక్షేత్రంలో మమ్మల్ని ఎదుర్కోవాలి
- ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

కాంగ్రెస్ పార్టీ నాయకులు అభివృద్ధి కార్యక్రమాల మీద దృష్టి పెడితే, బీఆర్ఎస్ నాయకులు సోషల్ మీడియా అబద్ధపు ప్రచారాల మీద దృష్టి పెడుతున్నారని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య విమర్శించారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రజాపాలన ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి తాను ప్రతి పథకం అమలు కోసం కృషి చేస్తుంటే సోషల్ మీడియా వేదికగా

బీఆర్ఎస్ నాయకులు తప్పుడు ప్రచారాలు చేసి ప్రజలను తప్పుదోవ పట్టించే పనిలో ఉన్నారని మండిపడ్డారు.ఇలాంటి పనులు చేస్తున్నారనే ప్రజలు మిమ్మల్ని ఇంట్లో కూర్చోబెట్టారన్నారు.ఇక మీద ఈ ఇలాంటి చిల్లర మల్లర పనులు మానకపోతే మరోసారి స్థానికసంస్థల ఎన్నికలలో ప్రజలు బుద్ధి చెప్తారని విమర్శించారు.

సోషల్ మీడియాలో తప్పుడువార్తలపై సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు

ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్యపై సోషల్ మీడియాతో



పాటు పలు చానళ్లలో తప్పుడు కథనాలు తప్పుడు ప్రచారాలు చేస్తున్న వారిపై సైబర్ క్రైమ్ పోలీసులకు కాంగ్రెస్ నాయకులు ఫిర్యాదు చేశారు.తప్పుడు వార్తలు తప్పుడు ప్రచారాల వల్ల ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ప్రతిష్టకు భంగం కలిగిస్తూ నిరాధారణమైన ఆరోపణలు చేస్తున్న వారిపై వెంటనే కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని కోరారు. సోషల్ మీడియాలో తప్పుడు కథనాలు, తప్పుడు ప్రచారాలు చేస్తే చట్టం తన పని తాను చేస్తుందని హెచ్చరించారు.కాంగ్రెస్ నాయకులు అభివృద్ధి కార్యక్రమాల మీద దృష్టి పెడుతుంటే బీఆర్ఎస్ నాయకులు అబద్ధపు ప్రచారాల మీద దృష్టి పెడుతున్నారని కాంగ్రెస్ నాయకులు మండిపడ్డారు.

ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండశ్రీశైలం

నవతెలంగాణ - చండూరు

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేందుకు ప్రజలకుఇచ్చిన ప్రతి హామీని వెంటనేఅమలు చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలంఅన్నారు.శనివారం మున్సిపల్ కేంద్రంలో సిపిఎం మండల కమిటీ సమావేశం చిట్టి మల్ల లింగయ్య అధ్యక్షతన సమావేశం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్లు భూమిలేని ప్రతి పేదవానికి, ఇండ్లు లేని వారికి ఇండ్ల స్థలాలు, ఇండ్లునిర్మించి ఇవ్వాలనిఆయన అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల గ్రామకమిటీలో అన్ని రాజకీయ పార్టీల ను అనుమతించాలని,సంక్షేమ పథకాలు, పింఛన్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో గ్రామాలలో పారదర్శకంగా అర్హులైన పేదలని గుర్తించాలనిఆయన కోరారు. అర్హులైన పేదలను గుర్తించకుండా ఇందిరమ్మ ఇండ్లను కాంగ్రెస్ కార్యకర్తలకు ఎంపిక చేస్తున్నారని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల గ్రామ కమిటీలు అన్ని రాజకీయ పార్టీలను కలుపుకొని



నిరుపేదలకి ఇండ్లు వచ్చే విధంగా చొరవ తీసుకోవాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వానికి కోరారు. ఇచ్చిన హామీలో భాగంగా ప్రతి మహిళకు 2500 రూపాయలు ఇవ్వాలని, వ్యవసాయ కూలీల 12 వేల రూపాయలు, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఆ పార్టీ చండూరు మండల కార్యదర్శి జెర్రిపోతుల ధనుంజయ, సీనియర్ నాయకులు చిట్టిమల్ల లింగయ్య, గౌసియా బేగం, వెంకటేశం, నరసింహ, ఈరటి వెంకటయ్య, అంజయ్య,బల్లెం స్వామి, ఈరగట్ల నరసింహ పాల్గొన్నారు.

రైతుల బీడు భూములను సస్యశ్యామలం చేసే దిశగా కృషిచేస్తా

- ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

నవతెలంగాణ-చౌటుప్పల్



చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని లక్కారం గ్రామ రెవెన్యూ పరిధిలోని 600 మంది రైతులకు చెందిన సుమారు మూడువేల ఎకరాల బీడు భూములను సాగులోకి తీసుకువచ్చి సస్యశ్యామలం చేసే దిశగా కృషిచేస్తానని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి లక్కారం గ్రామ రైతులకు హామీ ఇచ్చారు.శనివారం హైద్రాబాద్‌లోని తన నివాస గృహంలో ఆ గ్రామ రైతులు ఎమ్మెల్యేను కలిసి పిలాయిపల్లి కాల్వ నుండి పైప్‌లైన్ ఏర్పాటుచేసి లక్కారం గ్రామ శివారులోని లొద్దికుంటను నింపాలని వినతిపత్రం అందజేశారు. స్పందించిన ఎమ్మెల్యే వెంటనే నీటి పారుదల అధికారులతో మాట్లాడి పనులు మొదలుపెట్టాలని ఆదేశించారని రైతులు తెలిపారు. పిలాయిపల్లి కాల్వ నుండి పైప్‌లైన్ ద్వారా నీటిని లిఫ్ట్ చేసి లొద్దికుంటను నింపడం వల్ల మూడు గ్రామాల రైతుల బీడు భూములు సాగులోకి వస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, మాజీ కౌన్సిలర్ కొయ్యడ సైదులుగౌడ్, నాయకులు కాసర్ల నర్సిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, దుబ్బాక శ్రీనివాస్‌రెడ్డి, శ శి ధ ర్ రె డ్డి , గ ం డ బో ం య న అయిలయ్యయాదవ్, రైతులు పాల్గొన్నారు.

వేయి గొంతులు లక్ష డప్పుల కార్యక్రమం విజయవంతం చేయాలి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

శనివారం స్థానిక బస్టాండ్ ఆవరణలో ఎమ్మార్పీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి నరసింహ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 7వ తేదీన హైదరాబాదులోని ట్యాంక్ బండ్ దగ్గర వేయి గొంతులు లక్ష డప్పుల మాదిగల మహా సాంస్కృతిక ప్రదర్శన విజయవంతం చేయుటకై ప్రతి గ్రామం నుండి ప్రతి ఒక్క వ్యక్తి సంకన డప్పు వేసుకొని తరలి వచ్చి సభను విజయవంతం చేయాలని అదేవిధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ గౌరవ రేవంత్ రెడ్డి గారు ఏడవ తేదీ లోపు అసెంబ్లీలో ఏబిసిడి వర్గీకరణ తీర్మానం చేయాలని మాదిగలు మీకు ఎప్పుడు కృతజ్ఞత భావంగా ఉంటారని వారు పేర్కొనడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి నరసింహ మాదిగ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు గోడ ఎల్లయ్య మాదిగ ఎమ్మెస్ ఎఫ్ రాష్ట్ర నాయకులు చింత లక్ష్మణ్ మాదిగ జిల్లా నాయకులు గోడ శంకర్ మాదిగ జిల్లా చిన్న మేడిశంకర్ ఇంద్రకంటి ఈశ్వర్ చిరుమర్తి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

విద్య ప్రమాణాలు పెంచాలి

నవతెలంగాణ- నాగార్జునసాగర్

విద్యార్థుల విద్యా ప్రమాణాలు పెంచేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని పెద్దవూర ఎంఈఓ తరి రాము అన్నారు. నాగార్జునసాగర్ పైలాన్ కాలనీ బస్టాండ్ సమీపంలో ఉన్న ప్రాథమిక ఉన్నత పాఠశాలను శనివారం సందర్శించి విద్యార్థుల హాజరు శాతాన్ని విద్యార్థులకు బోధిస్తున్న పాఠ్య అంశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో బోధన శిక్షణ తీసుకున్న ఉత్తమ ఉపాధ్యాయులతో విద్యను అందించడం జరుగుతుందన్నారు. విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు గగనేశ్వరి తన తండ్రి లక్ష్మయ్య జ్ఞాపకార్థం విద్యార్థులకు 5000 రూపాయలతో తయారు చేసిన బ్యాడ్జీలు బెల్టులను విద్యార్థులకు అందజేశారు .అనంతరం పాఠశాలలో అటెండర్ గా విధులు నిర్వహిస్తూ పదవీ విరమణ పొందిన అటెండర్ నీలమ్మను శాలువా పూలమాలతో సన్మానించారు .ఈ కార్యక్రమంలో మండల నోడల్ ఆఫీసర్ శేషు ,ఉపాధ్యాయులు రమణి ,యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

గద్దర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బండి సంజయ్ ని కేంద్ర మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలి

నవతెలంగాణ -మునుగోడు

ప్రజా గాయకులు, ప్రజా యుద్ధనౌక గద్దర్ ను అవమానించేలా మాట్లాడిన కేంద్ర మంత్రి బండి సంజయ్ ని మంత్రి పదవి నుంచి బర్తరప్ చేయాలని, తక్షణమే తెలంగాణ సమాజానికి క్షమాపణ చెప్పాలని డీవైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కట్ట లింగస్వామి డిమాండ్ చేశారు. స్థానిక మండల కేంద్రంలో నిర్వహించిన ఆ సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు, కేంద్ర హోం మంత్రి అమిత్ షా భారత రాజ్యాంగ నిర్మాతను నిండు పార్లమెంటులో అవమాన పరుస్తూ మాట్లాడటం మనమందరం చూసాం. ఇప్పుడు మరో కేంద్రమంత్రి బండి సంజయ్ తెలంగాణ ప్రజా గాయకుడు, బలహీనవర్గాలను ఏకం చేసి ఎన్నో పోరాటాలు నిర్వహించి ప్రజా యుద్ధనౌకగా పేరు పొందిన గద్దర్ మీద అనుచిత వ్యాఖ్యలు చేయడం సరైన పద్ధతి కాదని అన్నారు. ఇప్పటికైనా గద్దర్ మీద అసభ్యకరంగా మాట్లాడిన బండి సంజయ్ తెలంగాణ సమాజానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు కట్ట వెంకన్న, నాయకులు శివ, నరేష్, ప్రేమ్ సాగర్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సై పదోన్నతితో బదిలీ అయిన ఏఎస్ఐ డి. నర్సిరెడ్డి

నవతెలంగాణ- నార్కట్‌పల్లి

గత మూడు సంవత్సరాల నుండి నార్కట్పల్లి పోలీస్ స్టేషన్ నందు ఏఎస్ఐ గా విధులు నిర్వహిస్తూ ఎస్సైగా ప్రమోషన్ పొంది రాచకొండ కమిషనరేట్ కు బదిలీపై వెళుతున్న డి నర్సిరెడ్డి సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ని నార్కెట్పల్లి ఎస్సై . డి.క్రాంతి కుమార్ పోలీస్ స్టేషన్ సిబ్బంది ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు.

మతిస్థిమితం లేని వ్యక్తి మృతి

నవతెలంగాణ -పెద్దవూర



మతి స్థిమితంలేని వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన పెద్దవూర మండలం లో చోటు చేసుకుంది. ఎస్ఐ వీరబాబు తెలిపిన వివరాల ప్రకారం గుర్తు తెలియని ఓ వ్యక్తి గత కొన్ని నెలల నుండి పెద్దవూర మరియు నాగార్జునసాగర్ ఏరియా లో మతిస్థిమితం లేకుండా బిక్షాటన చేసుకుంటూ దాదాపు (58) సంవత్సరాలు వున్నా ఓ వ్యక్తితేదీ. జనవరి 29 న మధ్యాహ్నం సమయంలో అపస్మారక స్థితిలో పెద్దవూర వై జంక్షన్ హైవే రోడ్డు పక్కన పడి వున్నాడు. స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు అతన్ని వెంటనే 108 అంబులెన్స్ లో నాగార్జునసాగర్ లోని కమలా నెహ్రూ ఏరియా ఆస్పత్రికి తరలించామని తెలిపారు.అక్కడ అతడు చికిత్స పొందుతూ జనవరి 30 న మృతి చెందారు.అతని మృత దేహాన్ని నాగార్జునసాగర్ లోని కమల నెహ్రూ ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లోని మార్చురీ గదికితరలించామని తెలిపారు.ఎవరైనా ఇతని మృత దేహాన్ని గుర్తుపట్టినట్లయితే అట్టి విషయాన్ని పెద్దవూర ఎస్ఐ 8712670198,స్టేషన్ రైటర్ కిషన్ నాయక్ 9700125494,సీఐ బీసన్న నాగార్జునసాగర్ 8712670153 లకు తెలియజేయగలరని కోరారు.

నిరుపేదలను ఆదుకోవడమే గాంధీజీ ఫౌండేషన్ ఆశయం ఫౌండేషన్ చైర్మెన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు

నవతెలంగాణ- చండూరు

ఏ ఆసరా లేని నిరుపేదలను ఆదుకోవడమే గాంధీజీ ఫౌండేషన్ ఆశయం అని ఫౌండేషన్ చైర్మెన్, ట్రస్మా జిల్లా అధ్యక్షుడు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మెన్ డాక్టర్ కోడి శ్రీనివాస్ తెలిపారు. శనివారం పద్నాలుగవ నెల సరుకుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా స్థానిక గాంధీజీ విద్యాలయంలో నిరుపేదలకు నిత్యవసరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు సంవత్సరముల వరకు ప్రతినెల 22 మంది నిరుపేదలకు ఒక్కొక్కరికి వెయ్యి రూపాయల విలువ చేసే నిత్యావసర సరుకుల పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, ప్రిన్సిపాల్ సత్యనారాయణమూర్తి, పులిపాటి రాధిక, బోడ యాదయ్య, బుషిపాక యాదగిరి, బోడ విజయ్,గోపి పాల్గొన్నారు.

పీడీఎస్ బియ్యం వ్యాపారులు ఇద్దరు అరెస్టు

నవతెలంగాణ-మిర్యాలగూడ



పీడీఎస్ బియ్యం తరలిస్తున్న ఇద్దర్ని పట్టుకుని, వాహనాన్ని అందులో ఉన్న 50 క్వింటాళ్ళ బియ్యం స్వాధీనం చేసుకున్నామని మిర్యాలగూడ డిఎస్పీ కె.రాజశేఖర్ రాజు తెలిపారు. శనివారం స్థానిక పోలీసు సబ్ డివిజన్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మిర్యాలగూడ మండలం, కేశవనగర్-వెంకటాద్రిపాలెం దిలావర్ పూర్ క్రాస్ రోడ్ వద్ద మిర్యాలగూడ రూరల్ ఎస్ఐ తన సిబ్బందితో వాహన తనిఖీ చేస్తుండగా శుక్రవారం రాత్రి మిర్యాలగూడ మండలం జంకుతండాకు చెందిన ధనావత్ నరేందర్, వెంకటాద్రిపాలెం గ్రామపంచాయతీ కేశవనగర్ కు చెందిన కేతావత్ సురేష్ లు అంతకుముందే చిల్లర వ్యాపారుల నుండి పీడీఎస్ బియ్యం రూ.10లకు కొనుగోలు చేసి కేశవ నగర్ లోని కేతావత్ సురేష్ ఇంట్లో నిల్వ ఉంచారు. సుమారు 55 క్వింటాల బియ్యాన్ని టాటా ఇంట్రా మినీ వాహనం టిజి 05 టి 1353 లో తరలిస్తుండగా పట్టుకున్నారు. వారిపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరిచినట్టు తెలిపారు.

ఇప్పటి వరకు మిర్యాలగూడ పోలీస్ సబ్ డివిజన్ లో 90 పిడిఎస్ బియ్యం అక్రమ రవాణా చేస్తున్న కేసులు, అందులో 245 మంది అరెస్టు, 60 వాహనాలు, 519 క్వింటాళ్ల బియ్యం స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. అదేవిధంగా ఒకరిపై పిడి యాక్టు కింద కేసు నమోదు, 9 మంది రౌడీ షీట్ తెరిచామని తెలిపారు. పిడిఎస్ బియ్యం అక్రమ కొనుగోలు, రవాణా చేసిన క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. మిర్యాలగూడ-2 టౌన్ పోలీస్ స్టేషన్ , మిర్యాలగూడ రూరల్ సబ్ ఇన్‌స్పెక్టర్ పి. లోకేష్, సిబ్బంది సైదులు, ప్రభాకర్ రెడ్డి, వెంకటేష్, సైదానాయక్ , ఖాజాలను అభినందించారు.



పెండింగ్ ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని వినతి

నవతెలంగాణ- నాగార్జునసాగర్

పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని కోరుతూ నల్గొండ జిల్లా హాలియా పట్టణానికి చెందిన ప్రవైట్ డిగ్రీ కళాశాలల అసోసియేట్ ఫైనాన్స్ సెక్రటరీ జూలకంటి అప్పారెడ్డి, సిబ్బంది నాగార్జున సాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డికి శనివారం వినతి పత్రాన్ని అందజేశారు.ఆ విషయంపై ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి సానూకూలంగా స్పందిచారని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వీలైనంత త్వరగా సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారని చెప్పారు. వినతి పత్రం అందజేసిన వారిలో అధ్యాపకులు శాగం లింగారెడ్డి తదితరులు ఉన్నారు.

గోరెంకల పల్లిలో ఉచిత కంటి వైద్య శిబిరం

నవ తెలంగాణ -నకిరేకల్



మండలంలోని గోరెంకల పల్లి గ్రామంలో శనివారం నకిరేకల్ విజయ కంటి దావఖాన ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా కంటి సమస్య లు ఉన్నవారికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి అవసరం ఉన్నవారికి కంటి అద్దాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో గంటకంపు రమేష్, పర్వతం లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ -నకిరేకల్

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎస్సీ వర్గీకరణకు మద్దతు ప్రకటించిన నేపథ్యంలో ఎమ్మార్పీఎస్, మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నకిరేకంటి ఏసు పాదం, ఎమ్మార్పీఎస్ నాయకులు నకిరేకంటి అంజయ్య, నకిరేకంటి నరేందర్, గుండ్లపల్లి యాదగిరి వంటెపాక శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఎంజి యూనివర్సిటీలో బిజినెస్ మేనేజ్మెంట్, ఇంజనీరింగ్ విభాగాల నూతన డీన్ల నియామకం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయంలో రిజిస్ట్రార్ గా సేవలందిస్తున్న ఆచార్య అల్వాల రవిని బిజినెస్ మేనేజ్మెంట్ డీన్ గా, ఇంజనీరింగ్ కంప్యూటర్ సైన్స్ విభాగంలో ఆచార్య రేఖను డీన్ గా నియమిస్తున్నట్లు ఇరువురు రెండేళ్ల పాటు ఈ పదవిలో తమ సేవలు అందిస్తారని ఆచార్యా అల్తాఫ్ హుస్సేన్ ఒక ప్రకటనలో తెలిపారు.

అంగన్వాడీ కేంద్రాలను సందర్శించిన సీడీపీఓ

నవతెలంగాణ-మర్రిగూడ



మండలంలోని అంగన్వాడీటీచర్లు లేక గత కొన్ని రోజులుగా మూతపడిన ఎరగండ్లపల్లి-2,పడమటి తండా,కమ్మగూడ అంగన్వాడీ కేంద్రాలను శనివారం చింతపల్లి సీడీపీఓ సక్కుబాయి సందర్శించారు.అనంతరం లబ్ధిదారులైన చిన్నారుల తల్లిదండ్రులతో ఆమె సమావేశం ఏర్పాటు చేశారు.ఇన్‌చార్జ్ అంగన్వాడీ టీచర్లు కేంద్రాలను క్రమం తప్పకుండా రన్ చేయాలని,ప్రతి నెల లబ్ధిదారులకు పౌష్టికాహారం అందజేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ యశోద,చిన్నారుల తల్లిదండ్రులు,తదితరులు పాల్గొన్నారు.

వీధి లైట్ల ను ఏర్పాటు చేయాలని వినతి

నవతెలంగాణ -చిట్యాల



పట్టణంలో రోడ్డు వెడల్పు కార్యక్రమంలో తొలగించిన వీధి లైట్ల ను పునరుద్ధరణ చేయాలని కోరుతూ బీఅర్ఎస్అద్వర్యంలో శనివారం మున్సిపల్ కమిషనర్ వీరేందర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మెన్ కూరేళ్ళ లింగుస్వామి, పార్టీ నాయకులు పొన్నం లక్ష్మయ్య, మెండే సైదులు,ఆగు అశోక్ ,జిట్ట బొందయ్య, సాయిరెడ్డి ప్రతాప్ రెడ్డ్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ రైతాంగాన్ని మోసం చేసిన రేవంత్ రెడ్డి సర్కార్

నవతెలంగాణ- చండూర్

అధికారంలోకి రాకముందు ఆరు గ్యారెంటీలని చెప్పి, 420 హామీలు ఇచ్చి, వంద రోజుల్లో అమలు చేస్తానని చెప్పి తెలంగాణ రైతాంగాన్ని సీఎం రేవంత్ రెడ్డి మోసం చేశారని సామాజిక ఉద్యమ నాయకుడు కొమ్ము గణేష్ విమర్శించారు. శనివారం స్థానికంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ పూర్తి స్థాయి లో రుణ మాఫీ, ఖరీఫ్, రబీ సీజన్లో వేయవలిసిన రైతు భరోసా పథకం పూర్తి స్థాయి లో అమలు కాలేదన్నారు. ఈ పెట్టుబడి సహాయం అందాకా రైతులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో రైతులు ఈ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్తారని అన్నారు.

కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ- చిట్యాల

కులవృత్తి హక్కుదారుల సంక్షేమ సంఘం పట్టణ నూతన కార్యవర్గాన్ని శనివారం పట్టణ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణలో ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షులుగా దౌలతాబాద్ వాసుదేవ శర్మ, అధ్యక్షునిగా పోకల రమేష్, కార్యనిర్వాహణ అధ్యక్షులుగా సిలువేరు శేఖర్, ఉపాధ్యక్షులుగా సిలువేరు అంజయ్య, ప్రధాన కార్యదర్శిగా సిలివేరు యాదగిరి, కోశాధికారిగా జుట్ట రాజయ్య, కార్యదర్శులు గా జిట్ట స్వామి, చిన్న పాక నాగరాజు, గౌరవ సలహాదారులుగా అమ్మ రోజు వెంకటేశం, ఎద్దులపురి కృష్ణ తదితరులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు నాగిళ్ల లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు

అధ్వానంగా రాజపేట ప్రభుత్వాస్పత్రి సేవలు

నవతెలంగాణ-రాజపేట

ప్రభుత్వం వైద్యశాఖ చేస్తున్న ప్రచారానికి భిన్నంగా రాజపేట మండలకేంద్రంలోని ప్రభుత్వాస్పత్రిలో సేవలు అధ్వాన్నంగా ఉన్నాయి. శుక్రవారం రాత్రి రాజపేట మండలం రేణికుంట గ్రామానికి చెందిన ఓ వ్యక్తి తన తన భార్యకు వైద్య సేవల కోసం రాగా ఇట్టి విషయం వెలుగులోకి వచ్చింది. ఆస్పత్రిలో కేవలం ఒక వ్యక్తి ఆస్పత్రికి కాపలాగా ఉండి మిగతా వారెవరు విధుల్లో లేరు. దీంతో వైద్య సేవలు అందకపోవడంతో పాటు, కనీస వసతులు కరువయ్యాయి. నీటి వసతి లేకపోవడంతో ఆస్పత్రి అపరిశుభ్రంగా ఉందని వైద్య సేవలను కోసం వచ్చిన వ్యక్తి మీడియాకు వివరించారు. మారుమూల మండలమైన రాజపేట 23 గ్రామాల ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు ఏర్పాటు చేసిన ప్రభుత్వాస్పత్రి అక్కరకు రాకుండా పోవడం పట్ల జిల్లా కలెక్టర్ స్పందించి విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

మండడి నర్సింహా రెడ్డి ఆశయ సాధన కోసం కృషి చేయాలి

నవతెలంగాణ- చందూరు

సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, చండూరు మాజీ వైస్ ఎంపీపీ కామ్రేడ్ మండడి నరసింహారెడ్డి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి నెలికంటి సత్యం అన్నారు. శనివారం మండల పరిధిలోని పుల్లెంల గ్రామంలో జరిగిన మండడి నరసింహారెడ్డి రెండవ వర్ధంతి కార్యక్రమంలో ఆయన జిల్లా కార్యవర్గ సభ్యులు నల్పరాజు రామలింగయ్య, మండల కార్యదర్శి నలపరాజు సతీష్ కుమార్‌తో కలిసి నరసింహారెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ మండడి నరసింహారెడ్డి పార్టీకి చేసిన సేవలను గుర్తు చేశారు. నరసింహారెడ్డి నిరంతరం పేద ప్రజల అభ్యున్నతి కోసం పోరాటాల నిర్వహించిన నాయకుడని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా కష్టపడి పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మాధగోని విజయలక్ష్మి,మండల సహాయ కార్యదర్శులు బొడ్డు వెంకటేశ్వర్లు, పల్లె యాదయ్య, మండల కార్యవర్గ సభ్యులు తిప్పర్తి రాములు, సిహెచ్ ఊశయ్య, దోటి వెంకన్న, బండ మీది వెంకన్న,గుంటా రమేష్, జిల్లా శ్రీను, తదితరులు తరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ హయాంలోనే సాగర్ నియోజకవర్గం అభివృద్ధి

నవతెలంగాణ-నాగార్జునసాగర్

బీఆర్ఎస్ హయాంలోనే సాగర్ నియోజకవర్గం అభివృద్ధి చెందిందని మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. కాంగ్రెస్ పాలనలో హాలియా పట్టణం లోని మినీ స్టేడియం అభివృద్ధి పనులు అసంపూర్తిగా వదిలేయడంతో పట్టణ ప్రజలు నాగార్జునసాగర్ మాజీ శాసనసభ్యులు నోముల భగత్ కుమార్ దృష్టికి తీసుకొని రాగా శనివారం మినీ స్టేడియాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏడాదికాలంగా కాంగ్రెస్ ప్రభుత్వం నాగార్జునసాగర్ నియోజకవర్గ అభివృద్ధికి చేసిందేమీ లేదని ఆరోపించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో తాను తీసుకొచ్చిన నిధులనే ప్రారంభోత్సవం చేశారు తప్ప కాంగ్రెస్ వారు కొత్తగా నిధులు తెచ్చింది ఏమీ లేదన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం లో జరిగిన అభివృద్ధి పై ఎమ్మెల్యే తప్పుడు ప్రచారం, అసత్య ఆరోపణలు చేయడం తగదన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో హాలియా, నందికొండ మున్సిపాలిటీల అభివృద్ధి కోసం 50 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టామన్నారు. హాలియా, నందికొండ మున్సిపాలిటీలలో ప్రజల తాగునీటి సమస్య పరిష్కారం కోసం అమృత్ పథకం కింద 59 కోట్ల రూపాయలు తీసుకురావడం జరిగింది . అందులో హాలియా మున్సిపాలిటీకి 15 కోట్ల 20 లక్షల రూపాయలు నందికొండ మున్సిపాలిటీకి 44 కోట్ల లక్షల రూపాయలను కేటాయించడం జరిగింది.ఆ నిధులతో మంచినీటి ట్యాంకులు నిర్మాణంతో పాటు 100 కిలోమీటర్ల మేర వాటర్ పైప్ లైన్ వేశామన్నారు. నాగార్జునసాగర్ అభివృద్ధిపై ఎమ్మెల్యేకి చిత్తశుద్ధి లేదని, నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలనే తపన ఆరాటం కూడా లేదన్నారు.ఎమ్మెల్యేకి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న ముఖ్యమంత్రి ప్రత్యేక నిధి నుంచి నాగార్జునసాగర్ నియోజకవర్గ అభివృద్ధి కోసం అదనపు నిధులను తీసుకువచ్చి ఆగిపోయిన పనులన్నీ వెంటనే వేగంతంగా పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.

ప్రభుత్వంపై యుద్ధం మొదలయ్యింది

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

కాంగ్రెస్ ప్రభుత్వంపై తమ యుద్ధం మొదలయ్యిందని, ఎస్సీ వర్గీకరణకు రేవంత్ రెడ్డి సర్కారు కట్టుబడి ఉంటే ఈ నెల 7వ తేదీకి ముందే నిర్ణయం తీసుకోవాలని లేదంటే మాదిగల సునామీ హైద్రాబాద్‌ను తాకుతుందని ఆ సునామీలో ఎవరైనా కొట్టుకుపోక తప్పదని ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సుమంగళి ఫంక్షన్ హాల్లో ఫిబ్రవరి 7న హైద్రాబాద్‌లో నిర్వహించే లక్ష డప్పులు వేలగొంతుల సన్నాహక సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సుప్రీంకోర్టు తీర్పు వచ్చిన రోజే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శాసనసభలో తెలంగాణాలో మొదటగా ఎస్సీ వర్గీకరణ చేస్తామని ఇచ్చిన మాటను ఐదు నెలలు అయినా నిలబెట్టుకోకపోవడంతోనే లక్ష డప్పులు వేల గొంతుల కార్యక్రమానికి పిలుపునివ్వడం జరిగిందన్నారు. నోటిఫికేషన్‌కు ముందే వర్గీకరణ చేస్తామని చెప్పి మాల రాజకీయ నాయకులు తెచ్చిన వత్తిడి మేరకు ఎస్సీ వర్గీకరణ చేయకపోవడంతో ఎంతో మంది మాదిగ నిరుద్యోగులు నష్టపోయారని అన్నారు. అంతకు ముందు పట్టణంలోని కొత్తబస్టాండ్ వద్ద బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహం వద్దకు చేరుకున్న ఆయనకు మాజీ కౌన్సిలర్ వల్దాస్ సౌమ్యాజాని మంగళహారతులు పట్టి స్వాగతం పలుకగా డప్పు కొడుతూ పట్టణంలోని ప్రధాన వీధుల గుండా భారీ ర్యాలీగా సభ ప్రాంగణానికి చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా గాయకుడు ఏపూరి సోమన్న, గిద్ద రామ నరసయ్య, మాచర్ల సైదులు,సింగర్ మల్లిక, సూర్యాపేట జిల్లా ఎంఎస్పి అధ్యక్షులు యాతాకుల రాజన్న, ఎమ్మార్పీఎస్ నాయకులు చింతలపాటి చిన్న శ్రీరాములు, ఎర్ర వీరస్వామి కౌన్సిలర్ చింతలపాటి భరత్ మహాజన్, వల్దాస్ సౌమ్య జాని పాల్గొన్నారు.

బడుగు బలహీన వర్గాలకు ఒరిగేదేమీ లేదు

- సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బుర్ర శ్రీనివాస్

నవతెలంగాణ-తుంగతుర్తి

పార్లమెంట్‌లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్పొరేట్, బడా వ్యాపారస్తులకు అనుకూలంగా ఉంటుంది తప్ప పేద బడుగు బలహీన వర్గాలకు అనుకూలంగా ఉండదని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రానికి జరిగిన అన్యాయంపై పార్టీలతో సంబంధం లేకుండా అన్ని పార్టీలు విమర్శలు గుప్పిస్తున్నాయి అన్నారు. కేంద్ర బడ్జెట్ తన రాజకీయ అవసరాలకే ఉపయోగించుకున్నది తప్ప,దేశ సమ్మిళిత వృద్ధిని ఏమాత్రం పట్టించుకున్నట్లు లేదంటూ వ్యాఖ్యానించారు. తెలంగాణ నుంచి ఇద్దరు కేంద్ర మంత్రులు, 8 మంది ఎంపీలు ఉండి తెలంగాణ రాష్ట్రానికి ఏం సాధించినట్లు అని ప్రశ్నించారు. నిధుల కేటాయింపు సంగతి దేవుడెరుగు, విభజన చట్టంలో పొందుపరిచిన హామీలను కూడా కేంద్రం నెరవేర్చడం లేదంటూ వ్యాఖ్యానించారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల సంక్షేమానికి కేంద్ర బడ్జెట్ లో ప్రాధాన్యం ఇవ్వలేదని విద్య ఉపాధి అవకాశాలతోనే పేదరికాన్ని రూపుమాపవచ్చు కానీ బడ్జెట్లో ప్రాధాన్యం లేదని విమర్శించారు తెలంగాణ రాష్ట్రం ఈ బడ్జెట్‌లో తీవ్ర అన్యాయానికి గురి కావడమే కాకుండా అభివృద్ధి తిరోగమన దిశగా వెళుతుందన్నారు.

కాంగ్రెస్ ఎన్నికల హామీలను అమలు చేయాలి

నవతెలంగాణ-ఆలేరుటౌను

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి సంవత్సరం దాటినప్పటికి ఎన్నికలలో చేసిన అనేక హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం విఫలం చెందుతున్నదని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆర్.జనార్దన్ స్పష్టం చేశారు.ప్రభుత్వంపై ఒత్తిడి తేవడంలో భాగంగా ఫిబ్రవరి 20 నాడు సీపీఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో భారీఎత్తున ధర్నాకు పిలుపు నిచ్చిందని,ధర్నాకు సంబంధించిన కరపత్రాలను శనివారం ఆలేరు సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జనార్దన్ మాట్లాడుతూ ఒక్క ఉచిత బస్సు ప్రయాణం తప్ప అదికూడా సరిపోను బస్సులు లేక ప్రయాణికులు నానా అవస్థలు పడుతుంటే సంవత్సరం కాలంగా కనీసం పట్టించుకోకుండా రేవంత్ రెడ్డి ప్రభుత్వం గుడ్డప్పగించి చూడడమే కాకుండా,ఉన్న బస్సులను తగ్గించడం,రూటు మార్చడం చేస్తుందని క్రమేణా ఆర్టీసీ పై భారాన్ని తగ్గించుకోవడానికి పూనుకుంటుందని ఆరోపించారు. పైలెట్ ప్రాజెక్టుగా కొన్ని గ్రామాలను ఎంపిక చేసి మండలానికొక గ్రామంలో అరకొర పథకాలను ప్రకటించడమే తప్ప ఎన్నికలలో ఇచ్చిన మెజారిటీ హామీలను అమలు చేయలేక రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం బలహీనపడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ మామిడాల భిక్షపతి, సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ సీనియర్ నాయకుడు కర్రె పాండరి, సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి ఇక్కిరి సహదేవ్,ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షుడు కల్లెపు అడవయ్య,టంగుటూరు మాజీ సర్పంచ్ కట్టా సమరసింహారెడ్డి, ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షప్రధాన కార్యదర్శులు పద్మ సుదర్శన్, గద్దం నాగరాజు,ఏఐకేఎం , జిల్లా ఉపాధ్యక్షులు చిర బోయిన రాజయ్య, మామిడాల బాలమల్లేష్, బర్మ బాబు,పి వైఎల్ జిల్లా అధ్యక్షుడు మారుజోడు సిద్దేశ్వర్, జిల్లా నాయకుడు తమ్మిడి అంజయ్య,నాయకులు తలారి వెంకటేష్,బుడిగే లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా భక్త మార్కండేయ జయంతి

నవతెలంగాణ-కోదాడటౌన్

భక్త మార్కండేయ జయంతిని పురస్కరించుకొని కోదాడ పట్టణ పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు గోలి నాగరాజు ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ప్రధాన రహదారిపై ఉన్న కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహం వద్ద పద్మశాలి సేవా సంఘం నాయకులు, కుల బంధువులతో కలిసి భక్త మార్కండేయ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లు అర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి సంగిశెట్టి గోపాల్, నియోజకవర్గ అధ్యక్షులు కొంగర నరసింహారావు, జిల్లా ఉపాధ్యక్షులు నక్కా చంద్రం, పట్టణ అధ్యక్షులు గోలి నాగరాజు, పిండిప్రోలు శ్రీనివాస్, గిరి ప్రసాద్, గొర్రె రాజేష్, పతంగి నరేష్, ఎలగందుల నరసింహారావు, తాటి మురళి, వనం ప్రభాకర్, రత్నాకర్,శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, సైదులు, సురేష్, రాఘవయ్య, మట్టయ్య పాల్గొన్నారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

నవతెలంగాణ-తుంగతుర్తి

వెలుగుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం స్వపరిపాలన దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా విద్యార్థులు ఒక్కరోజు ఉపాధ్యాయులుగా అధికారులుగా ప్రజాప్రతినిధులుగా వ్యవహరించి తోటి మిత్రులకు పాఠాలను బోధించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉషారాణి ఉపాధ్యాయులు అబ్బయ్య, ఎలిజబెత్, షరీఫ్ ,సాహిద, నాగయ్య, కల్పన, నివేదిత, యాదయ్య, ఆవిలేను తదితరులు పాల్గొన్నారు.

కరాటేతో ఆత్మ రక్షణ

నవతెలంగాణ-తిరుమలగిరి

ఆడపిల్లలకు కరాటే శిక్షణ ఆత్మరక్షణ అని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సంజీవ్ కుమార్ అన్నారు. విద్యార్థుల్లో ఆత్మస్థైర్యాన్ని పెంచేందుకు ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా రాణి లక్ష్మీబాయి ఆత్మ రక్షణ కార్యక్రమంలో భాగంగా ఎంపిక చేసిన ప్రభుత్వ పాఠశాలల్లో మూడు నెలలపాటు ఉచితంగా కరాటే శిక్షణ ఇస్తున్నారు. ఈ మేరకు శనివారం మోడల్ స్కూల్లోని బాలికలకు కరాటే మాస్టర్స్ తో శిక్షణను ఇప్పిస్తూ మాట్లాడారు.ప్రస్తుత సమాజంలో ప్రతిరోజు దేశంలోని ఏదో ఒక ప్రాంతంలో బాలికలు, ఆడపిల్లలపై అఘాయిత్యాలు జరుగుతున్నాయని, తల్లిదండ్రులు తమ పిల్లలను చదువుల కోసం బయటకు పంపించాలంటేనే ఆందోళన చెందుతున్నారు. వారు ఆపద సమయంలో తమను తాము రక్షించుకునేందుకు కరాటే లాంటి సెల్ఫ్ డిఫెన్స్ ఎంతో అవసరమని, దీనికి ప్రభుత్వం నిపుణులైన శిక్షకులతో కరాటే శిక్షణ ఇప్పిస్తున్నారన్నారు. కావున విద్యార్థినిలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాస్టర్స్ గిలకత్తుల రాము గౌడు తో పాటు ఇతర మాస్టర్స్ మరియు విద్యార్థినిలు పాల్గొన్నారు.

'బడుగు బలహీన వర్గాల పార్టీ టీడీపీ'

నవతెలంగాణ-కోదాడ టౌన్

బడుగు బలహీన వర్గాల పార్టీ టీడీపీ అని, కార్యకర్తల సమిష్టి కృషితోనే సభ్యత్వ నమోదులో కోదాడ నియోజకవర్గం రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలిచిందని తెదేపా రాష్ట్ర మాజీ ఆర్గనైజింగ్ సెక్రటరీ ముత్తినేని సైదేశ్వరరావు అన్నారు. శనివారం వారి నివాసంలో ఏర్పాటు చేసిన నియోజకవర్గ ముఖ్య నాయకుల సమావేశంలో వారు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా పార్టీ కోసం కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్కరిని అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో మండల పార్టీ నాయకులు దొడ్డ గురవయ్య కొల్లు నరసయ్య, భయ్యా నారాయణ, పిట్టల శోభన్ బాబు, కొల్లు గురవయ్య చాపల శ్రీనివాసరావు, నాగేశ్వరరావు, ఏటుకూరి సురేష్, కొల్లు సత్యనారాయణ, థామస్, రామ్మోహన్ రావు, హనుమంతరావు, శివ, బాబా, నరేష్ పాల్గొన్నారు.

నాణ్యమైన భోజనం అందించాలి

నవతెలంగాణ-మునగాల

మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని మండల ప్రత్యేక అధికారి శిరీష అన్నారు. శనివారం మధ్యాహ్న భోజన సమయంలో మోడల్ స్కూల్ బాలికల హాస్టల్‌ను సందర్శించి మాట్లాడారు. విద్యార్థుల భోజనంలో నిర్వాహకులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. పరిశుభ్రతను పాటించాలన్నారు. పరిసరాలు పరి శుభ్రంగా వుండే విధంగా జాగ్రత్త వహించాలన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఆమె వెంట తహసీల్దార్ వలిగొండ అంజనేయులు, ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్ హాస్టల్ సిబ్బంది వున్నారు.

కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని విజయవంతం చేయండి

నవతెలంగాణ-మోత్కూర్

మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని ఎల్ఎన్. గార్డెన్స్‌లో జరిగే తుంగతుర్తి నియోజకవర్గం స్థాయి కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని విజయవంతం చేయాలని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు, మాజీ మార్కెట్ చైర్మెన్ వల్లభట్ల పూర్ణచంద్రరావు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షులు వంగాల సత్యనారాయణ అధ్యక్షతన జరిగే ఈ సమావేశ ముఖ్య ఉద్దేశం నియోజకవర్గంలోని ముఖ్య కార్యకర్తల సమావేశం తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్ కులాల ఎస్సీ, కార్పొరేషన్ చైర్మెన్ నాగరి గారి ప్రీతమ్, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు పైళ్ల సోమిరెడ్డి, ఐటీవల యాత్ కాంగ్రెస్ ఎన్నికల్లో నియోజకవర్గ, మండల స్థాయిలో ఎన్నికల్లో గెలిచిన అధ్యక్ష కమిటీలోకి వచ్చిన యూత్ కాంగ్రెస్ నాయకులకు సన్మాన కార్యక్రమం ఉంటుందన్నారు.నియోజకవర్గంలోని 9 మండలాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని కోరారు. అనంతరం ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు నియోజకవర్గంలో రాజకీయ పరిస్థితులు, స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరేయాలనే అంశాలపై చర్చించనున్నామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ నారగోని అంజయ్య, గూడెపు పాండు, మండల నాయకులు జినుకల కనకయ్య రాచకొండ రమేష్, కారుపోతుల వెంకన్న, వల్లంబట్ల రవీంద్రరావు, బైరెడ్డి సందీప్‌రెడ్డి, జంగా సురేష్, మల్లేశ్, శ్రీను, బుష్కాక నరేష్ పాల్గొన్నారు.

కేంద్ర బడ్జెట్ లో నిధులు పెంచకపోవడమంటే ఉపాధిహామీ చట్టాన్ని నీరుగార్చడమే

నవతెలంగాణ-భువనగిరి

2024-25 లో మాదిరిగానే గ్రామీణ ఉపాధి హామీ చట్టం కోసం ఈ ఆర్థిక సంవత్సరంలో కూడా రూ.86,000 కోట్ల బడ్జెట్ మాత్రమే కేటాయింపు చేశారు.ఇది చట్టాన్ని పూర్తిగా నీరుగార్చడమే.నిధులు తక్కువగా కేటాయించడమంటే ఈ పథకం పట్ల కేంద్రానికి చిత్తశుద్ధి లేదని అర్థం. పని కోరిన, ప్రతి జాబ్ కార్డుదారునికి తప్పనిసరిగా వందరోజులు పని కల్పించేలా రివైజ్డ్ బడ్జెట్ ఎస్టిమేషన్‌లో బడ్జెట్ కేటాయించాలి.

ఎంపీటీసీ స్థానాల మార్పు,చేర్పులపై ఎంపీడీవో కు వినతి

నవతెలంగాణ-మర్రిగూడ



మండలంలోని నామపురం ఎంపీటీసీ పరిధిలో ఉన్న మేటి చందాపురం,కొట్టాల గ్రామపంచాయతీలను శివన్న గూడ ఎంపీటీసీ పరిధిలో చేర్చాలని కోరుతూ శనివారం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో మున్నయ్యకు వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమములో నామాపురం మాజీ ఎంపీటీసీ ఊరు పక్క సరిత నగేష్ ,బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు చెరుకు లింగం గౌడ్,ఏరుకొండ లింగస్వామి ఏరుకొండ అబ్బయ్య,బిక్షం లపంగి,లపంగి సాయి,లపంగి శివ,తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్నాక్స్ అందజేత

నవతెలంగాణ -కొండమల్లేపల్లి




కొండమల్లేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు సాయంత్రం స్టడీ అవర్లో రాష్ట్ర విద్యాశాఖ ఆదేశాల మేరకు విద్యార్థులకు మొదటి రోజు ఒక్కో విద్యార్థికి ఒక బిస్కెట్ ప్యాకెట్, ఐదు రూపాయల పల్లి పట్టి ప్యాకెట్ను అందజేసినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్. నాగేశ్వరరావు నాయక్ శనివారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖ ఆదేశాల మేరకు ఫిబ్రవరి 1వ తేదీ నుంచి మార్చి 20వ తేదీ వరకు 38 రోజుల పాటు పదవ తరగతి విద్యార్థులకు సాయంత్రం స్టడీ అవర్లో స్నాక్స్ ను అందజేస్తున్నట్లు తెలిపారు. స్నాక్స్ అందజేసిన వారిలో పాఠశాల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

నేడే చెన్నకేశవ స్వామి రథసప్తమి బ్రహ్మోత్సవాలు

నవతెలంగాణ -చింతపల్లి

చింతపల్లి మండలంలోని గొల్లపల్లి గ్రామానికి చెందిన సమైక్య నగర్ కాలనీలోని శ్రీ చెన్నకేశవ స్వామి రథసప్తమి బ్రమ్మోత్సవాలు మూడు రోజులుగా కొనసాగుతాయని ఆలయ చైర్మన్, ఆలయ ధర్మకర్త జక్కుల సత్యనారాయణ తెలిపారు. ఆదివారం మొదటి రోజున స్వామివారికి అలంకార అభిషేకము, రెండవ రోజు సోమవారము స్వామివారికి అంకురార్పరము , మూడో రోజు స్వామివారికి కళ్యాణం రథోత్సవం జరగబడును అని వారన్నారు. చుట్టుపక్కల గ్రామాలలోని ప్రజలు ఎంతో భక్తి భావంతో కొలిచే చెన్నకేశవ స్వామి మహిమగల స్వామి అని వారన్నారు. మూడు రోజుల నుంచి అన్నదాన కార్యక్రమం ఉంటుందని ఆయన తెలిపారు. యొక్క రథోత్సవానికి చుట్టుపక్కల గ్రామాలే కాకుండా బ్రాహ్మణపల్లి,మాడుగుల, తదితర గ్రామాల నుండి ఎంతోమంది భక్తులు వస్తారని వారు తెలిపారు. ఈ యొక్క రథోత్సవానికి సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పూజారి అయ్యవారు రామాంజయ్య, ఆలయ ధర్మకర్త జక్కుల మాధవి సత్యనారాయణ తదితరులు ఉన్నారు.





ఉన్నత లక్ష్యంతో విద్యార్థులు ముందుకెళ్లాలి

సర్కిల్ ఇన్స్పెక్టర్ నవీన్ కుమార్

నవతెలంగాణ-మర్రిగూడ

ఒక ఉన్నత లక్ష్యంతో చదువుకొని విద్యార్థులు భవిష్యత్తులో తమ అనుకున్న సాధించాలని నాంపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ నవీన్ కుమార్ విద్యార్థులకు సూచించారు.శనివారం మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో పిఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. పిఆర్ఆర్ స్టడీ మెటీరియల్ విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరారు.విద్యార్థుల పట్ల పి ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ చెల్లం పాండురంగారావు చూపిస్తున్న తెగువను ఆయన అభినందించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ తారకరామన్,ఎస్సై కృష్ణారెడ్డి, పాఠశాల ప్రిన్సిపల్ శివ స్వరూప రాణి,శశికళ సీనియర్ జర్నలిస్ మహేశ్వరం సతీష్, ఆంజనేయులు, వెంకటేష్,రత్నాల వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలందరికీ ఆమోద యోగ్యంగా నల్గొండ మాస్టర్ ప్లాన్

- ముస్సిపల్ మాజీ చైర్మెన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి

నవ తెలంగాణ -క్లాక్ టవర్



నల్లగొండ పట్టణ ప్రజలందరికీ ఆమోదయోగ్యంగా ఉండేలా తయారైన మాస్టర్ ప్లాన్ కు ప్రభుత్వం జీవో ను విడుదల చేసిందని మున్సిపల్ మాజీ చైర్మెన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి అన్నారు.శనివారం నల్లగొండలోని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంపు కార్యాలయంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్,, పలువురు కౌన్సిలర్లతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ 1987లో తయారైన మాస్టర్ ప్లాన్ ను పట్టణ మౌలిక అవసరాల మేరకు 2014లో రూపొందించిన నూతన మాస్టర్ ప్లాన్ ను బిఆర్ఎస్ ప్రభుత్వం ఆమోదం ఇవ్వకుండా కాలయాపన చేసిందని విమర్శించారు. దీంతో నల్గొండ పట్టణ ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 132 మున్సిపాలిటీలు ఉంటే అందులో 12 మున్సిపాలిటీలలో నూతన మాస్టర్ ప్లాన్ ను రూపొందించాల్సిందిగా పైలెట్ ప్రాజెక్టుగా గత ప్రభుత్వం ఎంపిక చేసిందన్నారు.అయితే గత బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలో ఏ ఒక్క మున్సిపాలిటీలో కూడా మాస్టర్ ప్లాన్ కు ఆమోదం తెలపకపోవడం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రత్యేక చొరవతోనే నల్లగొండ మున్సిపాలిటీకి నూతన మాస్టర్ ప్లాన్ ఆమోదం లభించిందన్నారు. మున్సిపల్ కార్మికులకు గత నాలుగు నెలలుగా జీతాలు అందడం లేదని టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అనడం విడ్డూరంగా ఉందన్నారు. రిజిస్ట్రేషన్ కార్యాలయం నుండి రావాల్సిన స్టాంప్ డ్యూటీ 22 కోట్ల చెక్కును ట్రెజరీ కార్యాలయంలో అందజేయడం జరిగిందన్నారు. బిఆర్ఎస్ అమల్లోకి తీసుకొచ్చిన ఈ కుబేర్ విధానం వల్లనే చెక్కు పాస్ కావడానికి సమయం పట్టిందని అన్నారు. అంతేగాని విషపూరిత ప్రచారాలు చేయవద్దని హితో పలికారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఫ్లెక్సీలకు పాలాభిషేకం చేసి ధన్యవాదాలు తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు ఖయ్యూం బేగ్, ఇంతియాజ్ , సమ్మద్, జూలకంటి శ్రీనివాస్, అమీర్, బొజ్జ శంకర్,బోగరి ఆనంద్, బుర్రి యాదయ్య, పున్న గణేష్, గోగుల్ శ్రీను, గణేష్, గడిగే శ్రీనివాస్, ఇబ్రహీం, చిన్నాల జానయ్య, జేరిపోతుల భాస్కర్, ఇంతియాజ్ హుస్సేన్, వంగాల అనిల్ రెడ్డి పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.



సైకిళ్లు పంపిణీ

నవతెలంగాణ- చిట్యాల

రోటరీ క్లబ్ ఆఫ్ చిట్యాల ఆధ్వర్యంలో శనివారం 9వ తరగతి చదువుతున్న పేద విద్యార్థునులకు సైకిళ్లను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ ఆఫ్ చిట్యాల అధ్యక్షుడు గుండెబోయిన సైదులు మాట్లాడుతూ దూరప్రాంతం నుండి చదువు కోసం పట్టణ కేంద్రంలోని పాఠశాలలకు వస్తున్న పేద విద్యార్థునులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని చదువులో బాగా రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ప్రధాన కార్యదర్శి కంభంపాటి నరసింహ ,మారగోని రమేష్ ,కోశాధికారి ఎడ్ల శ్రీశైలం, సంఘం మాజీ అధ్యక్షుడు మండల జనార్దన్ రెడ్డి ,కసిరెడ్డి రాజు, గుండెబోయిన శివ, సాయి తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో వాకర్స్ అసోసియేషన్ సహకారంతో ప్రతినెల క్రమం తప్పకుండా మొదటి తారీఖున మిర్యాలగూడలోని ప్రముఖ వైద్యులచే మధుమేహం బిపి థైరాయిడ్ మొదలగు ఉచిత పరీక్షలతో పాటు విలువైన వైద్య సలహాలను అందిస్తున్నామని దీనిని పట్టణ ప్రజలు వినియోగించుకోవాలని సామాజికవేత్త.డాక్టర్ మునీర్ అహ్మద్ షరీఫ్ కోరారు.శనివారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణ నందు కళాశాల వాకర్స్ అసోసియేషన్ సహకారం తో జనయేత్రి ఫౌండేషన్ ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. సీనియర్ వైద్యులు డాక్టర్ జాడీ రాజుమాట్లాడుతూ జీవన ప్రమాణాలను మెరుగైన ఆహారపు అలవాట్ల ద్వారా మెరుగు పరుచుకోవాలని, మనం గడిపే యాంత్రిక జీవనంలో శారీరక శ్రమతో పాటు ఆహారపు అలవాట్లలో మార్పులు చేసుకోవడం ద్వారా జీవన ప్రమాణాలు పెంచుకోవచ్చని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డా. బాలాజీ, అను డా. తులసీరామ్ డా. నాగు నాయక్ , వికాస్, ఆర్. అనంత నాగ్, డా. ప్రియాంక, టి సైదిరెడ్డి, వెంకన్న పాల్గొన్నారు.

సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు స్థల పరిశీలన

నవతెలంగాణ - నాంపల్లి

ఇందిర మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం మహిళా సంఘాల ద్వారా సోలార్ ప్లాంట్లను ఏర్పాటు చేయడానికి నాంపల్లి మండలంలోని మహమ్మదాపురం గ్రామపంచాయతీ పరిధిలో అనుకూలంగా ఉన్న దేవాలయ భూమిని రెవిన్యూ శాఖ అధికారులతో కలిసి శనివారం నల్లగొండ జిల్లా గ్రామీణ అభివృద్ధి అడిషనల్ ప్రాజెక్టు డైరెక్టర్ శారద పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఎం పాండురంగారావు సోలార్ డిస్ట్రిక్ట్ మేనేజర్, నాంపల్లి తహసిల్దార్ దేవా సింగ్, స్త్రీనిధి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు ఇందిర, ఏపిఎం వినోద్ కుమార్, సీసీ సత్యనారాయణ, ప్రవీణ్, గ్రామ సమాఖ్య అధ్యక్షులు, ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ అధికారి, తదితరులు పాల్గొన్నారు .



పొగ మంచుతో జరభద్రం..!

- రహదారులకు కమ్మేస్తున్న మంచు
- జాగ్రత్తగా, నిదానంగా వెళ్ళాలని ఎస్ ఐ సూచనలు

నవతెలంగాణ -పెద్దవూర

రహదారులను పొగ మంచు కమ్మేస్తున్నది. శనివారం ఉదయం నాగార్జున సాగర్, హైదరాబాద్ జాతీయ రహదారి పైన, పెద్దవూర మండలం లో తెల్ల వారుజామున నుంచే పొగ మంచు కమ్మేయడం వలన వాహనదారులు ఇబ్బంది ఎదుర్కొన్నారు. ప్రయాణం కష్టంగా మారింది. మంచు తెరను చీల్చుకొని వాహనదారులు రోడ్డుపైన ప్రయాణం చేయడం ప్రమాదంతో కూడిందని వాహనదారులు అంటున్నారు. వర్షాన్ని తలపించే విధంగా మంచు ఏర్పడింది. 10 గంటల వరకు కూడా మంచు కమ్ముకొని ఉంది. ప్రధాన రహదారుల గుండా మంచు కమ్మేయడంతో ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయి.ముఖ్యంగా గ్రామీణ రహదారులు ప్రమాదకరంగా మారాయి..వాహనదారులు,ప్రయాణికులు చూచిపోవలసిన అవసరం ఎంతైనా ఉంది మండల కేంద్రం లో ప్రధాన రహదారి గుండా పోయే వారికి తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. గ్రామాలలో పొగ మంచు ఇండ్లను సైతం కమ్మి వేసినది. ప్రమాదాలు జరుగకుండా వాహనదారులు పొగ మంచు విషయంలో కాస్త జాగ్రత్త తీసుకొని రోడ్డుపై ప్రయాణం చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని, లైట్లు హారన్ వేసుకుంటూ నెమ్మదిగా ప్రయాణం చేయాలని స్థానిక ఎస్ ఐ వీరబాబు సూచించారు.



గట్టుప్పల్ లోకల్ 3 ఎంపీటీసీ స్థానాలు చేయాలని వినతి

నవతెలంగాణ- చండూరు

గట్టుప్పల్ లోకల్ మూడు ఎంపీటీసీ స్థానాలుగా చేయాలని కోరుతూ బీజేపీ మండల అధ్యక్షుడు రావుల ఎల్లప్ప ఆధ్వర్యంలో ఇన్చార్జ్ ఎంపీడీవో జూలకంటి మాధవరెడ్డి శనివారం వినతిపత్రం అందజేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో జిల్లా, నియోజవర్గ , మండలం నాయకులు శక్తీ కేంద్ర ఇంచార్జిలు సహా ఇంచార్జి లు బూత్ అధ్యక్షులు కార్యకర్తలు అందరు పాల్గొన్నారు.